SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

లంకాదహననాటకము

బళ్ళారి, 1924

Record no. 371

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Laṅkādahananāṭakamu

Baḷḷāri, 1924

Record no. 371

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919.

లంకాదహననాటకము : నాలుగంకముల తెలుఁగు నాటకము / ఇది కోలాచలం శ్రీనివాసరావుచే రచియింపఁబడినది.- 1. కూర్పు.- బళ్ళారి : కె. శత్రుఘ్నరావు, 1924.

88 p. ;20 cm.

Record no. 371

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919.

Laṅkādahananāṭakamu : nālugaṅkamula telum̐gu nāṭakamu / idi Kōlācalaṃ Śrīnivāsarāvucē raciyimpam̐baḍinadi.- 1. kūrpu.- Baḷḷāri : Ke. Śatrughnarāvu, 1924.

88 p. ;20 cm.

Record no. 371

[illegible]

శ్రీ

లంకాదహననాటకము.

నాలుగంకముల

తెలుఁగు నాటకము.

ఇది

బళ్ళారిలో. వకీలుగానుండిన

కీ. శే. కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడినది.

కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు.

బళ్ళారి.

1924

వెల రు. 1—0—0.

పీఠిక.

ఇపుడు గొన్ని సంవత్సరముల క్రిందటఁ జెన్నపురినుండి గోవిందస్వామినాయకర్ నాటకసంఘమువారు వచ్చి లంకాదహన నాటకము నత్యద్భుతంబుగఁ బ్రదర్శించిరి. అందున నాంజనేయ పాత్రను ధరించినవాఁడు భక్తిరస మచ్చెరువుగ గనపఱిచెను. దానింగని సుమనోరమసభవారు తమకును నానాటకముఁ గావలెనని యేకోరిరి. రుగ్మతవలనను, గార్యబాహుళ్యమువలనను దీరికలేక యొకలేఖరితో వ్రాయించితిని. గోపీనాథ రామాయణ మిప్పనికి నపుడునాకు సాహాయ్యపడెను. పద్యముల్లవసతిలేని కారణంబున నారామాయణములోని పద్యములే సభవారుపయోగించుకొనిరఁట.

ఇపుడీ నాటకమును ముద్రింపింపనెంచి చూడఁగ వ్రాఁతయంతయును దప్పులముద్దగ నుండెను. పద్యములెల్లను నూతనముగ వ్రాయవలసివచ్చెను. నూతనముగ నాటకము వ్రాయుటకంటెను సంస్కరించుపని నాకు హెచ్చుకష్టమిచ్చెను.

ఈ నాటక కథాసందర్భమా బాలవృద్ధులకుఁ దెలియును గావున హెచ్చువ్రాయుట యనవశ్యకము.

ఇటని విన్నవించు సుజనవిధేయుఁడు,

కోలాచలం - శ్రీనివాసరావు.

8 - 3 - 1919.

నాటకములోవచ్చుపురుషపాత్రములు

శ్రీరాములు	శరభుఁడు
లక్ష్మణుఁడు	గంధమాదనుఁడు
వాలి	మైందుఁడు
సుగ్రీవుఁడు	ద్వివిదుఁడు
ఆంజనేయుఁడు	సుషేణుఁడు
అంగదుఁడు	రావణుఁడు
జాంబవంతుఁడు	విభీషణుఁడు
నీలుఁడు	అకంపనుఁడు
గజుఁడు	మారీచుఁడు
గవాక్షుఁడు	ఇంద్రజిత్తు
గవయుఁడు	అక్షయుఁడు
	రాక్షసులు

స్త్రీపాత్రలు

సీత	త్రిజట
తార	ధాన్యమాలి
సూర్పణఖ	దుర్ముఖి
లంకిణి	రాక్షసస్త్రీలు

శ్రీ

కథాసంగ్రహము.

ప్రథమాంకము - ప్రథమరంగము.

శూర్పణఖ రావణునిజేరి శ్రీరామలక్ష్మణులనుండి జరిగిన పరిభవము తెలుపుట. రావణుని నిందించుట. సీత సౌందర్యాతిశయములను వర్ణించి ఆబిడ నవహరింప పురికొలుపుట.

2-వ రంగము. రావణ మారీచుల సంవాదము. మారీచుడు రావణునికి బుద్ధిచెప్పుట రావణుఁడు మారీచుని ఖండింతునని కోపగిల్లుట. అందుకు మారీచుడు మాయామృగమగుటకు సమ్మతించుట.

3-వ రంగము. శ్రీరాములు సీత యుపవనమున విహరించుచుందురు. సీత మాయామృగమును చూచి ఆ మృగము తనకుబట్టియివ్వమని పతినివేడుకొనును. శ్రీరాములు అందుకుసమ్మతించి లక్ష్మణుని కావలిగాయుంచి [illegible] మృగమును పట్టబోవును. మారీచుడు రామబాణ హతుడగునపుడు "హా సీతా హా లక్ష్మణా" అని యరచుట. సీత యాశబ్దమువిని లక్ష్మణుని తనపతికై [illegible]యమ్ము పొమ్మని నిందించును. లక్ష్మణుఁడు వెడలిపోవును. [illegible] వేషమున రావణుఁడు సీతయొద్ద ప్రవేశించి సీత నెత్తికొని [illegible]

4-వ రంగము. శ్రీరామలక్ష్మణులు ఆశ్రమమునకు వచ్చి సీతనుగానక విలపించి [illegible]టకు బోవుదురు.

ద్వితీయాంకము - ప్రథమరంగము

సీతకై శ్రీరాములు విలపించుచుండ సుగ్రీవాంజనేయులు దూరమునుండి వారిని చూచుట. ఆంజనేయులు సుగ్రీవుని దూరమున నిలిపి శ్రీరామలక్ష్మణులను సందర్శనముచేసికొనుట. ఆంజనేయులకు శ్రీరాములకు జరిగిన సంభాషణ.

2-వ రంగము. శ్రీరామలక్ష్మణుల సరసకు ఆంజనేయుడు సుగ్రీవుని బిలుచుకొని పోవుట శ్రీరాములకు సుగ్రీవునికి జరిగిన సంభాషణ. వారిరువురికి సఖ్యమునుగూర్చిన ప్రమాణము.

3-వ రంగము. వాలిసుగ్రీవులకు జరిగిన మొదటియుద్ధము. సుగ్రీవుడు క్రిందబడి లేచి రాముల చేరి రాములను నిందించును.

4-వ రంగము. సుగ్రీవుడు మరల యుద్ధములో ప్రవేశించి ద్వంద్వయుద్ధము చేయుట. వాలి రామబాణ హతుడై క్రిందబడి రాములనునిందించి మర్ల అవసాన కాలమున శ్రీరాములను స్తుతించును. శ్రీరాములు వాలికి మోక్షమిచ్చుట. తార అంగదులువచ్చి విలపించుచుండుట. వాలి, తార అంగదులను రక్షించుమని సుగ్రీవుని వేడికొని రాములను దలచుచు ప్రాణంబు వదలును.

తృతీయాంకము - ప్రథమరంగము

శ్రీరాములు సీత సౌందర్యాతిశయములు ఆంజనేయులకు తెలుపుచు అంగుళీయ్యకము యిచ్చును.

2-వ రంగము. (సముద్రతీరము) జాంబవంతుడు వానరుల సామర్థ్యము నిరూపించుచు ఆంజనేయుల జన్మవృత్తాంతంబు దెలిపి ఆంజనేయుడొకడు సముద్రము దాటగలడని నిర్ధరించుట. ఆంజనేయులు సముద్రము లంఘించును.

3-వ రంగము. ఆంజనేయులకు లంఖిణికి జరిగిన సంవాదము.

ఆంజనేయులు అశోకవనము చేరుట. చెట్టుకొమ్మమీద కూర్చొనును. సీత దుస్వప్నము. త్రిజటను తనస్వప్నవార్త సీతకు తెలిపి సీతకుశుభమగునని తెలుపును. రావణుని ప్రవేశము. సీతారావణుల సంవాదము. రావణుడు కోపగించుకొని వెళ్లిపోవుట. ఆంజనేయులు సీతనుదర్శించి ఆమెను, తనసాహసమునుండి ఆపదలచే శ్రీరాముల సుభవార్తదెలిపి అంగుళీయ్యకమునిచ్చును. ఆంజనేయులు సీత యనుమతిపొంది ఫలములకై వన నాశనము చేయుచుండును. రాక్షసులను చంపును. రాక్షసులు రావణుని యొద్దకు పోవుదురు.

4-వ రంగము. అక్షయకుమారునికి ఆంజనేయులకును జరిగినయుద్ధము. అక్షయకుమారుడు వోడుట.

5-వ రంగము. ఇంద్రజిత్తు ఆంజనేయులతో యుద్ధమాడి ఆంజనేయులను బ్రహ్మపాశబద్ధునిచేసి రావణునియొద్దకు తీసుకొనిపోవుట.

చతుర్థాంకము - ప్రథమరంగము

రావణుని ఆస్థానము. రావణ ఆంజనేయులకు జరిగిన సంవాదము. రావణుడు ఆంజనేయుని చంపబూన విభీషణుడు అడ్డపడి హితముపదేశింప ఆంజనేయుల తోకకు బట్టలుచుట్టి అగ్నితగిలించి వదలుమని రావణుడు తన భటులకు యాజ్ఞాపించును.

2-వ రంగము. ఆంజనేయుడు శీతారామ స్మరణచేయుచు లంకను కాల్చును.

3-వ రంగము. ఆంజనేయులు మరల సముద్రములంఘించి వానరులనుచేరి యిచ్చటి సమాచారము తెలుపుచు రాములనుచేరి సీతయిచ్చిన అంగుళీయ్యకమును శ్రీరాములకు అర్పించుట. రాములు అంగుళీయ్యకమునుచూచి వుంగరమునువర్ణించుచు లంకపై దండెత్తను ప్రయత్నించుట.

నాంది.

సూత్రధారుఁడు

ఉ॥ శ్రీవరదివ్యపాదసరసీరుహయుగ్మము హృత్పదంబునన్
వావిరిగాను నిల్పి యెడఁబాయక పూజలు సేయుచుండు, నే
దేవుఁడు ధీవరుండురు సుధీవరుఁడు త్తతి భక్తియుక్తి, నా
పావని, సేవకాళిఁ గృపఁబాలనఁ జేయుత మెల్లకాలమున్.

అనుబంధము 1

సీ. ధాత్రీజిత కవిసార్వభౌముఁడై నాటక
కవి చక్రవర్తియై ఖ్యాతి నెవఁడు
ప్రాపంచ నాటక ప్రభవోర్జితాదులఁ
బ్రకటించి బోధించు ప్రాజ్ఞుఁ డెవఁడు
చరితాంశ నాటక సారపూరితముతో
రూపకంబులొనర్చె రూఢి నెవఁడు
స్వల్పకాలమునందనల్ప నాటక కావ్య
రచనల కోటిచె రహి నెవండు,

గీ. అభినయ జ్ఞాన సంపూర్ణతాధికారి
యై వెలంగెడు రసిక శిఖావతంసు
డెవఁడు బళ్ళారిపురములో నెలమిగాంచు
ధాసిఁగని నట్టి కే. శ్రీనివాసుఁడతఁడె.

శ్రీ

లంకాదహనము.

ప్రథమాంకము — ప్రథమరంగము

(రావణుఁడు — అకంపనుఁడు — శూర్పణఖ.)

అకంప:— ఉ॥ రాక్షసనాశనంబుఁ దనరన్ గని ప్రాణముతోడ వచ్చితే?
ఈ క్షితినుండఁగాఁ జనదు హీననిశాచర నిన్నుఁ జూడఁ బ్ర
త్యక్షశనైశ్చరుండవు; నిశాటులమానవుఁడోర్చు నేయనిన్?
దక్షులు దండకాటవిని దానవులెల్లరు దోర్బలంబునన్.

రావణ:— (అకంపనునిఁ జూచి) ఆకంపనా! నీవు ఖరదూషణ త్రిశిరుల .... చూచి
యొకమానవునకు భీతిలి .... బఱుగిడి వచ్చితివియా? ఇట్టి పిఱికి
యలవాటు నీకెపుడు ప్రాప్తిల్లెను? ఖరాసురుని జయించునంతటి మానవుఁడీ
మహిలోఁ గలడా? మూఁడు జగములును బంతివలెఁ బట్టి గిరగిరఁ దిరుగం జేయు
సాహసపరాక్రమ ధీరుని నొకవనికి మాలిన మానవపశువు చంపెననిన, నెవ
రునమ్ముదురు? నీబుద్ధి చెడి యున్మాదవస్థలో నున్నవాఁడవని వేనఱ్ఱు దను?
ఇఁకనట్టి మాటలాడకు. వెడలిపొమ్ము.

(శూర్పణఖ ప్రవేశము.)

చం॥ త్రిదశులఁ బట్టి వెట్టిసనిఁ దీర్పఁగ నుంచిననీదు దర్పమున్
మదిఁ దలపోసి గర్వమున మానముఁ గోల్పడి యక్కటా; భువిన్
బ్రదుకఁగ నేల నేనిఁకను? భ్రాతృవరా ధరభారమాయె నే?
వదలెదఁ బ్రాణమే నపుడు వాసిగ నందఱు సంతసింపుడీ.

శూర్పణఖ:— (ముక్కు మూసుకొని రావణుని యెదుట నిలచి) అన్నా రావణా! లోక
విద్రావణా! నీయనంగుఁ జెల్లెల జీవితకాలము నేటికి ముగిసెను. విన్నుఁ జూ

చి పిదపఁ జావవలెనని కష్టపడి యెటులనో యిచ్చటికివచ్చితి. అవమానాగ్నిలోఁబడి కాలుచున్నదానను.

రావణ:—చెల్లెలా! శూర్పణఖా! భయపడకుము. ధైర్యముఁదెచ్చుకొని నీ యవమాన వార్తఁ దెలుపుము. నీ కెవరినుండి యీ పరిభవము దటస్థించెను? దాఁపక సకలముఁ దెలుపుము.

శూర్పణఖ:—అన్నా రావణా! నీవు త్రిజగంబులు పాలించువాఁడవై, చారులవలన నా యవమానవార్తఁ దెలిసియుందువని నమ్మియుంటిని. నీవుమత్తిల్లి యొరులేక యథేచ్ఛముగ మన్మథభోగములంబడి యున్నావు. కావుననే లోకవార్తలు నీవు తెలియవు. నీవెల్లపుడు గ్రామ్యభోగములందే కాలంబుఁ గడుపుటచే నిన్ను జనులు వల్లకాటిలోని నిప్పువలెఁ జూతురు. స్త్రీపరతంత్రుఁడవైయుండినరాజు, సముద్రమునఁబడు మునిఁగిన పర్వతమువలె ప్రకాశింపఁడు. అన్నా! నీయాజ్ఞ ననుసరించి ఖరాదులంగూడి యరణ్యసంచారంబుఁ గావించునపుడు, రామలక్ష్మణులనెడి నిరువురు రాజకుమారులు నన్నుఁబట్టి ముక్కుఁజెవులుగోసి విరూపిణినిఁగావించిరి. ఖరదూషణత్రిశిరులఁజంపిరి. మిగతరాక్షసుల రూపుమాపిరి. వారిబారికి నోర్వక నేనీ సరసకుఁ బఱుఁగిడివచ్చితి.

రావణ:—హా. హా. రాముఁడనువాఁడు రాక్షసులనుఁజంపెనా? చిత్రము. చెల్లెలా! ఆ రాముఁడెవఁడు? వానిశౌర్యమెట్టిది? వానిరూపమెట్లుండును? వానిపరాక్రమమేపాటిది? దుర్గమమైన దండకారణ్యము వాఁడేలజొచ్చెను? వాఁడే యాయుధమునుఁబట్టి రాక్షసులనుజంపెను? వివరముగాఁ దెలుపుము. ఏదియు నానుండి దాఁపకుము.

శూర్ప:—అన్నా! ఆక్రూరుఁడు రాముఁడు దశరథునికుమారుఁడు. నారుచీరలును, కృష్ణాంజినమును గట్టుకొని యుండును. వానిరూపము మన్మథునిరూపము. కోదండమేవానిధనుస్సు. ఆ ధనుస్సునుండి బాణములు వడగండ్లవలె, వెడలుచుండును. అట్టిబాణములచేఁ బదునాలుగువేల రాక్షసులనుఁ జంపుటయేగాక ఖరదూషణులవధించెను. ఋషులకభయమొసంగెను. దండకారణ్యంబు నిష్కంటకంబొ

నర్చెను. స్త్రీయనుకారణంబున నన్ను వధించుటమానెను. విరూపిణినిఁజేసి యవమానించివిడిచెను. అట్టిగుణములు గలవాఁడే వానితమ్ముఁడు లక్ష్మణుఁడు.

అ ను బం ధ ము 2.

రావణ:—చెల్లెలా! నీవుభయపడకుము. నేను కార్యాలోచనసలిపి వారిని, రూపుమాప యత్నించెద. నీవు నెమ్మదిగనుండుము.

శూర్ప:—అన్నా! నీవు స్త్రీలోలుఁడవు. కావుననే యెంతటికార్యమైనను నేమఱిలి సరకుసేయవు. మఱియొక ముఖ్యమగు సమాచారము నీకుఁదెలుప మఱచితిని. ఆరామునకు ధర్మపత్నియొకతె కలదు. వెడందకన్నులుఁగలది. పున్నమచంద్రునివలెనుండు మోముఁగలది. సొగసైన నెఱికురులుఁగలిగి సొబగైననాసికయు బెడఁగైన చూపులును గరికరములఁబోలు తొడలునుగలిగి చక్కఁదనముచేఁ బొగడ్తకెక్కి దండకారణ్య దేవతయో, రెండవలక్ష్మియో యనఁదగి ప్రకాశించుచున్నది. ఆ లలన మంచియపరంజి చాయగలది. ఆ నాతి పేరు సీత. దానినిఁబోలు దేవతాస్త్రీనిగాని గంధర్విణినిగాని యక్షిణినిఁగాని కిన్నరినిఁగాని నేనుగనియెఱుఁగను. ఆసీత యెవ్వనికినాతియగునో వాఁడు దేవేంద్రునిఁగూడ నతిశయించి బ్రదుకును. ఆ సొగసుఁగత్తెను దెచ్చి నీకు భార్యగానుంపఁ బ్రయత్నించితిని. నా ప్రయత్నము కొనసాగదయ్యె. ఆనాతి నీకుసతిగాదేని, నీగతి దుర్గతియని నేఁదలఁచెద. కావున, అన్నా! నీవా రామలక్ష్మణులను జయించి వైరశుద్ధిఁగాంచి సీతతోఁగూడి యసమాన భోగములనుభవింపుము.

రావణు:—చెల్లెలా! శూర్పణఖా? నీవూఱడిల్లుము. ఆసీత నీవువర్ణించునంతటి చక్కదనముగల స్త్రీయగునేని, దానిని, నేనేవిధమునైనను బట్టితెచ్చి నాభార్యఁగా నుంచుకొనియెద. నీకేశంకయువలదు పోయిరమ్ము.

శూర్ప:—అన్నా! ఆకార్యంబునకు నీవిపుడే వెళ్లుదువని నే నమ్మెద. నేఁబోయివచ్చెద.

(శూర్పణఖ నిష్క్రమము.)

రావ:-సీ॥ అదియేమికతమొ, యామదవతినామంబు
మదనమంత్రంబయి మదినిఁగలఁచు

తరుణినామమువిన్న మరుఁడుధువడినన్ను
లేచునుఁబనిఁబూని లేపుమాపు
వనితపేరునువిన్న వనజాతసాయకుఁ
డేఁచునుద్వృత్తిని నేపుఁజూపి
సీతనామమువిన్న శాతశరంబుల
శంబరుఁడేఁచనిశంబునన్ను
గీ॥ వేదవతియనుతరుణి యావెలదికాదె?
అబ్ధిమందసముననున్న యతివకాదె?
జనకుమందిరముననున్న చానకాదె?
చిక్కిదక్కకపోయిన సీతకాదె?

రావణ:—(ఆత్మగతము) ఆహా ఆసీత పేరువినినతోడనే, మరుఁడను క్రూరుఁడు నా మానసముఁజించి చెండాడుచున్నవాఁడు. జనకుఁడు నెఱపిన స్వయంవరదినమునన్నే, యామానినిని బలవంతమున నెత్తికొని రావలెనని యెన్నివిధములఁ బ్రయత్నించినను విశ్వామిత్రుఁడను సన్యాసియొక్క మాయలవల్ల, నాప్రయత్నములెల్ల భంగములయ్యె. ఇపుడేమాయెను? రాముఁడతి పరాక్రమశాలి దైవసహాయుఁడని యనేకులవలన నేవినినాను. వానితమ్ముఁడు నట్టిపరాక్రమశాలియే. వీరినిఁగెలిచి సీతనుదెచ్చుట కష్టసాధ్యముగనున్నది. కావున నెద్దియోయొక మాయఁబన్ని సీతను లంకఁజేర్చవలెను. (ఆలోచించి) ఈ యాలోచన చక్కఁగనున్నది. నామామ మారీచుఁడు మాయానిపుణుఁడు కావున వానింజేరి కార్యాలోచనము సలిపి కర్తవ్యంబొనర్చెద. ఇపుడే నామామయుండు నరణ్యముంజేరెద.

సాహసవృత్తము:—సురేశు నడ్డపడినఁగాని సుదతినినే విడుతునే?
హరాజులడ్డపడినఁగాని యలివనిదే వదలనే

సరోరుహాక్షిపతినిఁబాపి సతినివేసఁగూడదనే
స్మరార్తిఁబాయపతినిఁగూడి సరసమతిక్షమనెదనే.

{ఇది 19 వ ఛందంబున 2, 45, 494గవ నూతనవృత్తము
జ, భస, న, స, నగ, గణములు, 11 వ యతి.}

అనుబంధము 3.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

అరణ్యము.

(మారీచుఁడు - రావణుఁడు.)

(మారీచుఁడు తపంబొనర్పుచుఁ గూర్చునియుండును. రావణుఁడు)

రావణుఁడు:—మామా! తపంబుఁజాలింపుము. నీకు వందనంబు లర్పించెద.

మారీచుడు:—రాక్షసేశ్వరా! లంకయందెల్ల నందఱికిని క్షేమమేగదా? నీవేల యొంటరిగా నిచ్చటికి వచ్చితివి?

రావణ:—మామా! నేనుమిక్కిలి యార్తుఁడనైతిని. నీవేనాకుఁబెద్దదిక్కు. నాతమ్ములు ఖరదూషణ త్రిశరులును దండకారణ్యముననున్న నాబలగమంతయును నొకమ్రుక్కడిమానవునిచే వెక్కసంబుగ ఖండింపఁబడిరి? నాచెల్లెలు శూర్పణఖ, విరూపిణియాయెను. జనస్థానమున నిపుడువసించు రాముఁడను క్రూరుడు గంభీరుఁడై యిట్టిపనియొనర్చెను. తండ్రికోపించి తఱుమఁగొట్టఁగా భార్యనుదోడ్కొని యడవికివచ్చిన క్షత్రియపాంశనుఁడా రాముఁడు. తన యాయువు క్షీణించుటచేఁ గాఁబోలు నాసైన్యమును హతముచేసెను. ఆ రాముఁడు దుష్ప్రవర్తకుఁడఁట. క్రూరుఁడఁట. కఠినహృదయుఁడఁట. మూర్ఖుఁడఁట. లుబ్ధుఁడఁట. పైఁగా స్త్రీలోలుఁడఁట. అధర్మవర్తనుఁడఁట. నాచెల్లెలిని ముక్కుఁజెవులుఁగోసి విరూపిణినిగాఁజేసిన క్రూరకర్ముఁడు వాఁడు. గావున వానిదేవేరియగు సీతను, జనస్థానమునుండి పరాక్రమించి పరిహరింపఁ బ్రయత్నించుచున్నవాఁడను. ఈ విషయమున, నీసాహాయ్యం.

గవశ్యాపేక్షణీయంబు. నీవు మహాబలుఁడవు. మాయాసంపన్నుఁడవు. కావున నీవిషయమున నాకుఁ దోడ్పడుమనది నీకవశ్యకర్తవ్యంబని తెలియుము.

మ॥ వలదన్నా చెడుబుద్ధిం నీవరయుమా వంశోన్నతిన్ ఖ్యాతినిన్
గలదే, ఘాతికులంబునం, దిటుకళంకం? బెన్న దేన్వొంటివే?
చెలులన్గోరిన వేనవేల్దారకరే శృంగారరక్షోంగనల్
కలదే సౌఖ్యము కానలన్న వియు శుష్కాంగీరతిన్ రావణా.

మారీచు:— రావణా! ఎంతటి చెడుబుద్ధి నీమానసమంటి కలంచెను; ఆపదవచ్చినప్పుడు కీడుమేలు లెంచక, యిచ్ఛకములాడువాఁడను నేనుగాను. రాముఁడు మహాపరాక్రమశాలి. సకలగుణ సంపూర్ణుఁడు. మహేంద్రునితో సాటియైనవాఁడు. వానిఁ జెనకినచో లోకమున రాక్షసకులమే నాశనమగును. సీత నీ ప్రాణముఁ దుదిముట్టించుటకై, పుట్టినమృత్యుదేవతయగును. ఇట్టితలంపు నీకుఁగలిగెనేని లంకనీతోను సమస్తరాక్షసులతోను, దుదిముట్టుననుటకు సందియంబులేదు. ఎవఁడో దుశ్శీలుఁడు దుష్టవిచారుఁడు రామునివిషయమున నపనిందలుగల్పించి నీచెవిఁ దూర్చినాఁడు. రాముఁడు పితృవాక్యపరిపాలనాసక్తుఁడై రాజ్యంబువదలి యరణ్యముఁ జేరినవాఁడు. రాముఁడు ధర్మదేవతగాఁ దలంపుము. సీత తనపాతివ్రత్యపు బలముననే యరణ్యమున రక్షితయై యున్నది. ఆసతిని, బలాత్కరించి హరింపఁగోరుటతగదు. సూర్యునిప్రభ, నెవ్వరేని దొడింబడ హరింపఁగలరా? రాక్షసాధిపా? ప్రయోజనములేని యీప్రయత్నమునుండి ఫలమించుకైనను లేదుగదా? నాయనా? రావణా! రాముఁడప్రమేయుఁడు కావున వానిఁ జెనకఁ జూడకు. రాక్షసకులము ముంపకు. నా యుత్తమ వాక్యములు వినుము.

సీ॥ చలమేలవలదన్న కులముపాడగునన్న
కలుషవర్తనమెన్ని కలఁపకన్న
బడబానలముఁ బట్టి బ్రతుకనౌనే యన్న
పరకాంతయనువహ్నిఁ బడకుమన్న

కలకాలమిలుఁగాల్చు కలుషవర్తనమన్న
కులశీలయశములు త్రెంపుమన్న
సీత త్రిలోకవిఖ్యాత జగన్మాత
యనినీవు నీతినెనరయుమన్న.

గీ॥ రాముఁడన శాత్రవానీక భీముఁడన్న
రాత్రిచరులకు యముఁడు సౌమిత్రియన్న
మేదినీజాతనీ పాలిమృత్యువన్న
వలదువలదన్న యీబుద్ధివదలుమన్న.

రావణు:— మామా! నీమాటలు, నాకురుచింపవు. సమస్తజగములు నాపేరు వినినంత మాత్రమున, గడగడవడకుచుండ నొకమనుష్యునకా నేను భీతిల్లునది? విన నసహ్యంపు మాటలు నీవు బలుకకు. త్రిమూర్తులొక్కటై, నాపైఁబడినను, వారినినే సరకుసేయను. నీవు నాయాజ్ఞమీఱుట ధర్మంబుగాదు. కావున నాకార్యంబునకు సాహాయ్యపడుము.

మారీచు:— నాయనా! రావణా! నీమాట మీఱవలెనని నాకుఁగుతూహలంబులేదు. ఆ రామునినుండి నేఁబడినపరిభవములు నోటనుడువ, నవమానకరములుగ నున్నవి. మున్ను నేను గజాయుతసత్వుఁడై ఋషిమాంసమును భక్షింపవలెనని విశ్వామిత్రుని పైఁబడ నామునిని, సత్యశాలియగు రామునిఁ బిలిచికొని వచ్చి తనయజ్ఞంబు రక్షింపఁ గావలియుంచెను. వాఁడొక పిల్లవాఁడని సరకుసేయక, నేఁబైఁబడ, నొకబాణముచే శతయోజనముల కావల, సముద్రమునంబడవైచెను. అట్టి సత్వశాలిని, చెనకుట కర్తవ్యముకాదని హితము బోధించితిని. వానితో విరోధముఁ బెంచితివేని లంకాపురి నశించుట చూడఁగలము. నినుఁగూడిన దోషమున రాక్షసకులమెల్ల నశించును. రాక్షసాధిపా! పరదారగమనముకంటెను, గొప్పపాపము మఱొకటికలుగునా? సహస్ర స్త్రీలు, నినుఁబెండ్లాడినవారున్నారు. వారియందనురక్తుఁడవై యుండుము. ఆ రామునిచే దెబ్బలుదిని యోగాభ్యాసముచేయుచుఁ దపోనిష్ఠుఁడవై యిచటనున్నాఁడను. వానిపేరవినిన నాకు సదాకాలము భయ

మగుచుండును. పాశహస్తుఁడగు యముఁడువలె నా రాముఁడు నాకు నెల్ల యెడఁ గనఁబడుచుండును. ఒక రాముఁడేల? వేనవేలరాములు, నాకట్టెదుటఁ దోఁచుచుందురు. ఈ యడవి యంతయు, నాయెడ, రామమయముగ నున్నది. కలలోఁగూడ రాముని గలవరించుచుండును. రాముని పేరొకటియే కాదు. "ర" కారవర్ణమే నాచెవిఁబడినంతనె, నామానసమెల్లఁ గాల్చుచుండును. నన్ను బ్రాణములోనుండఁ జూడఁగోరెదవేని నీప్రానికమానుము. నీవు నేను బంధువుగాన హితముఁ బలికితిని.

ఉ॥ రాముఁడతుల్యవిక్రమపరాక్రముఁడుగ్రవిరోధివర్గ సు
త్రాముఁడు; మున్నువానిశరధారల వాడితనమ్మురీతి, రా
రా రాములఁబడ్డనామదికి రాయిడిఅంపముకోఁతయెల్లెడన్
మామహితంబువించునికమానుము, రామునిజోలి, రావణా.

అనుబంధము ౪.

రావణు:—మారీచా! నాచిత్తమునకుఁ రుసఁగని యీయనుచితార్థములను జెప్పెదగునా? నీహితములు, చౌటినేలయందు నాటిన విత్తనములవలె నిష్ఫలములు సుమా. ఆద్రోహి రాముఁడు నేసినకృత్యమునకు సీతాపహరణమే ప్రతీకారము. సీతను, నపహరింపఁ గంకణముఁ గట్టుకొంటిని. ఈ నిశ్చయమునుండి సురాసురులేరును నన్ను మరల్పఁజాలరు. నీ సహాయ్యముఁ గోరితినిగాని, నే నిశ్చయించిన విషయమునఁ గల్గు గుణదోషములఁగాని యుపాయాపాయములను నుగ్గడింప, నినువేఁడలేదు. నీవు రాజధర్మమును దెలియక కేవలము గనజ్ఞానమునంబడి, రాజునగు నన్నుఁజూచి పరుషములాడఁగోరెదవు. ఇఁక నీవు మారాడకుము. ఈ మహాకార్యమునందు నాకు సాహాయ్య మవశ్యకముగ నేయవలయు. ఈ కార్యము నీవుసేయవేని నీచే బలాత్కారముననైనను జేయింతును. తుదకునినుఁ జంపుదును. నాతో విరోధించితివా మరణమిప్పుడే నిశ్చయము సుమా!

మారీచు:—(ఆలోచించి తలయూఁచి) రావణా! నేనేమిఁ జేయవలయును. బలహీనుఁడను నేనుగావున నేనేమిసేయఁగలను?

రావణు:—మారీచా! నీవొక చిత్ర మృగరూపము నధరించి సీతయెదుట సంచరింపుము. సతి బంగారుమయమైన నీ శరీరమును జూచి యబ్బురపడి యాజింకను దెచ్చియిమ్మని, రాముని నడుగఁగలదు. రాముఁడు నినుబట్టుటకై వచ్చును. నీవు వానిని దూరముగఁ గొనిపోయి "హా సీతా. హా లక్ష్మణా" యని యఱవుము. ఆ యార్తారావమువిని నేను సన్యాసివేషంబున సీతం జేరి బలవంతముగఁ బట్టి లంకకుఁ దెత్తును.

మారీ:—రావణా! ఈ పాపకార్యంబు నీకు వెఱచి నేఁ జేయుచున్నాను. ఆ సీత నీకు మృత్యుద్వారమని తెలియుము. బుద్ధిపూర్వకముగ నీ వాపత్తును దెచ్చుకొనుచున్నావు. కొరివితోఁ దలగోఁకుకొనుచున్నావు. నే నెన్ని హితములు జెప్పినను రోగికి మందు పోసఁగనిరీతి నాహితములు పెడచెవిని బెట్టుచున్నావు. నాయత్నము మీఱినది. నీయాజ్ఞ ననుసరించుటచే మరణము సందేహము. నీ యాజ్ఞోల్లంఘనముఁ జేసినచో, మరణము నిజము. కావున నీయాజ్ఞ ననుసరించెద.

రావణ:—మామా! అదిగదా కార్యాలోచన పరునిపని. లెమ్ము. త్వరలో బోవుదము.

గేయము:—ధరమునఁదరుణిని హరియింతున్
దురమున రాముని నడగింతున్
మరునియిడుములఁ గడతెంతున్
నిరతము రతులను సుఖయింతున్.

(నిష్క్రమము.)

తృతీయరంగము.

(రామ - లక్ష్మణ-సీత-మాయామృగము - సన్యాసివేషముననున్న మాయారావణుఁడు)

సీత:—నాథా! యీ వనవైభవమును జూచితివియా ఎంతవిభవంబున వెలయుచున్నది?

అనుబంధము ౫.

రాముఁడు:—ప్రేయసీ! లక్ష్మియున్నవానికిఁ బురమననేమి? అరణ్యమననేమి?

నీ వెంటనుండుటయే యచటనే నాకు సకలసౌభాగ్యంబులున్నవని తలంచెద. నాతీ! యీ రంభలను, లతలు జుట్టుకొని కులుకు వైభవము జూచితివియా?

క॥ కనవే రంభలఁ బెనఁగొన్ని
ఘనమగు నానందసుఖముఁ గాంచు లతలనన్
చెలి ప్రియునిం బెనఁగొనుచున్
గనెడు సుఖంబెంతయనుచు గణుతింపనగున్.

సీత:—ప్రాణప్రియా! ఈ దిక్కునఁ జూడుము ఆ సహకారవృక్షములపైఁ గోవెలలు గుంపులుగూడి, తమప్రియులకు నానందంబు సంఘటిల్లఁ జేయుచున్నవి.

క॥ సహకారతరువు లెక్కుచు
సహనాతీతంబులైన శబ్దంబులచే
సహకారులఁ బిలుచుచు, సుఖ
సహవాసంబులను జేయు శారికలిచటన్.

రాముడు:—ప్రేయసీ! పశుపక్ష్యాది జాతులందు నైతము తమప్రియులం జూచి ముదమందని జాతియెందైనం గలదా?

సీత:-చ॥ కనకమృగంబుఁ గాంచుమదె, కన్నులవిందుగ, మెల్లమెల్లఁగన్
జనువున వచ్చుచుండు నదె చయ్యనఁ బోయెను జెట్టుచాటుగా
గనుమదె నిక్కి చూచు మముఁ గాంచుచుఁ డాఁగెను వచ్చె దాఁటుచున్
మనమలరారు దానిఁ గన; మానధనా, పడిఁబోయి పట్టుమా.

నాథా! దూరమునఁ జూడుము. ఏద్దియో యొక విచిత్రమృగము నాకగపడుచున్నది. కొమ్ములకొన లింద్రనీలమణిమయములై యున్నవి. మొగమునందు రేఖారేఖలు కొన్ని తెల్లఁగను, గొన్ని నల్లఁగనున్నవి. ముఖపుటము కెందామర వన్నెఁ గలిగియున్నది. నల్లకలువ రంగు గులుకుచుండును. చెవులు కలువలవలె రూపుదీరి యింద్రనీలములవలె నిగనిగలాడుచుండును. వాసికడుపు, మొల్లలవలెను చందురునిచాయవలెను గరాలరీతిగ దెల్లఁగనుండును. పార్శ్వమొకటి

యుప్పపూవు వన్నెఁ గలిగియున్నది. గిట్టలు వైడూర్యమణులు పోలినవి. పిక్కలు సన్నగనున్నవి. సంధిబంధములు దృఢముగనున్నవి. తోఁక యింద్రధనుస్సు వలెఁ బలురంగులచే రంగారుచున్నది. నామనంబునకింపై కన్నులకుసొంపై నానావర్ణములచే నొప్పై సంచరించుచున్నది. ప్రాణనాథా! ఈ యడవిని నినుఁ దప్ప నా యాటపాటలకును, నేను ప్రొద్దుపుచ్చుకొనుటకును, మఱియొద్దియును లేదు. దీనింబట్టియిమ్ము. నినుఁదలచికొనుచు హర్షంబున ప్రొద్దుగడుపుచుండెద.

లక్ష్మ:--క॥ మాయామృగంబు బంగరు
చాయలుఁగన బ్రహ్మసృష్టి శక్తికిమించెన్
మాయల మారీచుండీ
మాయంబూమియలఁబూనె మనువంచింపన్.

అన్నా! నావదినె సీతయెదుటఁ గనబడు మృగము మాయామృగము గాని నిజమగు మృగము కాదు. మారీచుఁడీ మాయను బన్నినాఁడని నాకుఁదోఁచెడు. పరమేష్ఠి నైసర్గిక సృష్టికిమిఱినదీ మాయామృగసృష్టి.

సీత:—(రామునింజూచి) ఆర్యపుత్రా! ఈ మృగము మిక్కిలి సుందరముగనున్నది. నామనస్సు దీనియందుఁ దగిలినది. ఈ మృగము ప్రాణముతో నీకుఁ బట్టుబడునేని నా సంతసంబునకు మేరలేదు. నీపట్టునకుఁ జిక్కదేని, చచ్చిన దీనిచర్మము నాకు నింపుఁగూర్చును. నాకు సంతసము గూర్ప నీకుఁ గుతూహలముండెనేని నాకు దానిం బట్టియిమ్ము.

అనుబంధము 6.

రాము:—(లక్ష్మణునిఁ జూచి) లక్ష్మణా! నీవదెనకుఁ, నీమృగముపై నెంతయాశ కలిగినదో చూడుము. దానింబట్టియిచ్చుట కర్తవ్యంబుని లక్షణము. నీవనినరీతి, నది మారీచుని మాయయే యగునేని, దానినియవశ్యము చంపవలసినదియేగదా? అగస్త్యునిచేత వాతాపి హతుఁడైనరీతి వీఁడు నాచేత హతుఁడగును. నీవిచ్చట శరసన్నద్ధుఁడవై జాగ్రత్తతో సీతను రక్షించుచుండుము. లక్ష్మణా! యీ మృగమును

నేను బట్టెదను. లేదా చంపెదను. నీవ్వమాత్రము యేమరక, సీతను రక్షించు చుండుము. నేను పోయివచ్చెద.

(రాముఁడు మాయామృగమును పట్టుకొని పోవును.)

లక్ష్మణ:—నా అన్న రాముఁడు నావదినె యాప్సితంబు దీర్చుటకై నే వలదనినను మృగము వెన్నంటి పరుఁగిడెను. అహా: ఆ మాయామృగము, నాయన్న నెంతగ నలయించునో? నాయన్న యెంత శ్రమపడునో తెలియకయున్నది?

(దూరమునుండి "హా లక్ష్మణా! హా సీతా" అనెడు వార్తారావము వినఁబడును.)

సీత:—లక్ష్మణా! ఇదియేమి? ఈ యార్తారావంబు నాభర్త రామునిదిగ నగపడెడు చూచిరమ్ము వేగమ్మె పొమ్ము.

లక్ష్మణ:—మాతా! ధీరుఁడగు రామునినోట నార్తారావంబెప్పుడైనను వచ్చునా? ఆధ్వని మాయావియైన మారీచునిదిగాని, మఱినెద్దియుఁగాదు. నీవు ధైర్యంబున నుండుము.

సీత:—లక్ష్మణా! నామనముఁగాని నాప్రాణములుఁగాని కుదుటనుండవు. సింహమునకుఁజిక్కిన యాఁబోతువలె రాక్షసులకుఁజిక్కిన నీయన్నకు, సాహాయ్యము గపోవక నిలిచితివేల? నీవు నీయన్నకు మిత్రునివలె నగపడుచున్నావుకాని నిజముగ శత్రుఁడవేను. లక్ష్మణా! నీవుద్రోహివి. నన్నాశించి రామనాశనముఁ గోరుచున్నావు. రామునికిఁగష్టమువచ్చుటే నీకుఁబ్రియమని నాకుఁదోఁచుచున్నది. నాపాతివ్రత్యమే ననుఁగాచును. నీవిందుండి ప్రయోజనములేదు.

అనుబంధము 7.

లక్ష్మణ:—మాతా వైదేహీ! నాయన్న రాముని పన్నగులుగాని, యసురులుగాని, గంధర్వులుగాని, దేవతలుగాని, రాక్షసులుగాని, జయింపనలవిగాదు. ఓంటరిగనడవిని నీవుండ, నిన్నువిడిచిపోవ, నాకుఁ జెంపఁగలుగదు. నీ సంతాప క్లేశ వదలుము. మహాత్ముఁడగు రాముని యాజ్ఞ మీఱఁజాలను.

సీత:-(కోపమున కన్నులఁబాఱ లక్ష్మణునిఁజూచి) ఓరీ దుర్మార్గా: చేయరానిపనిఁజేయ మొదలువెట్టితివియా? కులపాంసనా! నీవు మిక్కిలి దుష్టుఁడవు. నీవెద్దియో ద్రోహబుద్ధిచే నీ యన్నను వెంబడించినావు. నమదొంచనేతెనను నీవ్రానిక రా

న్నటికిని ఫలింపదు. ఇదుగో నీయెదుటనే ప్రాణంబులు విడుతును.

లక్ష్మణ: సీ॥ చెలువమ్మైచిలుకమ్మై చెవులఁజేటొనరించు
పలుకులాడఁగనేమిఫలమె, వదినె?
అన్నకన్నను దైవమెన్న లేదని యెంచి
వింతగ రామునే వింతు వదినె?
తల్లికంటెను హెచ్చు తనయన్న సతియని
మదిలోన భావించి మనుదువదినె?
పరదైవమిలను సోదరుని దారయటంచు
భావమందునఁగొల్తు భక్తినదినె?

గీ॥ నన్ను నీవిటుదూషింపఁ జన్నె వదినె,
కాలవిపరీతమైతోఁచెఁ గాదె వదినె,
వినెడ నీయాజ్ఞనిప్పుడే చనెదవదినె,
రోషముడుగుము నేను నిర్దోషివదినె.

మాతా! నీవు నాకు దేవతవు. నాయెడ నిట్టియనుచిత భావమెల్లదు. నీమాటలఁచిద్చునా వీనుల గాల్చుచున్నది. ఈ నామానస నైర్మల్యమునకు నీవనచర దేవతలందఱు సాక్ష్యముగ నిలుతురుగాక. రాముఁడున్న చోటికి నేఁబోయెద. ఈ వనదేవతలు నిన్ను గాపాడుదురుగాత. దిక్పతులు నిన్ను రక్షింతురుగాత. సూర్యచంద్రాదులు నినుబోషింతురుగాత.

(అనుచు నిష్క్రమించుచు)

సీ॥ జనకజా నినుగన్న జననిసాక్షిగనిల్చు
నాచిత్తశుద్ధికి నమ్మవమ్మ
సర్వజనాధార జలధిసాక్షిగనిల్చు
నాచిత్తశుద్ధికి నమ్మవమ్మ

హవ్యవాహనుడగు నగ్నిసాక్షిగనిల్చు
నాచిత్తశుద్ధికి నమ్మవమ్మ
అతిహితముగ మరుత్తతితాను సాక్షిగనిల్చు
నాచిత్తశుద్ధికి నమ్మవమ్మ
దిసలెల్లగప్పునాకసమె సాక్షిగనిల్చు
నాచిత్తశుద్ధికి నమ్మవమ్మ

గీ॥ హరులు, కరులును, నిర్జరవరులు, నరులు
ఖచరులు, ఖేచర భూచర వరులు తరులు
సిద్ధసాధ్యులు నాచిత్తశుద్ధిఁదెలసి
సాక్షులుగనిల్తురమ్మ నిజమ్ముగాను.

సీత:—(స్వగతము)

ఉ। బంగరులేడియేఁగనవచ్చెనో! రాముని నేలబంపితో!
యంగముఖ్యల్లనంగ విభునార్తరవంబిటు లేలవచ్చెనో!
మంగళమూర్తినారయన మానితవాక్యములాడియేలపో
వంగనితోమఱంది ని? నవారితదుఃఖముహత్తెచిత్తమున్.

ఆహా నాప్రాణనాథునికి నెట్టియాపద మూడెనో? ఆ రాముని సుగుణాభిరాముని దక్కఁడక్కినవానిని వ్రేలుతోనయినఁ జూపఁగలనా? నా ప్రాణనాథుని బ్రదికింప సమస్తదేవులకును వందనంబిడి వేఁడికొనియెద.

అ ను బం ధ ము 8.

(సన్యాసవేషంబునున్న రావణుఁడు ప్రవేశించుట.)

రావ:-మ॥ ఎవ్వరిదానవీవుజలజేక్షణా? కారణమేమియొంటిగా
నివ్వనభూమినుండుటకు? నీ సుమకోమలగాత్రమేలకో

నొవ్వఁగఁజేయ? త్రిభువన కోటికినెల్లను నాజ్ఞలిచ్చుచున్
నిశ్చలలింగనుండవగు నీరజనేత్రను నేఁకష్టముల్

సన్యా:—ఓ చిన్నారిచిలుకా! నీవు, కమలములవంటి మొగమును గన్నులను గర చరణములునుఁగల దానవు. నీవెవ్వతెవు? శుభాననా! నీవు భూదేవివా? శ్రీదేవివా? లక్ష్మివా? అప్సరసవా? కీర్తిదేవతవా? మదనుఁడువదలిన రతీదేవివా? ఈ యడవికిరానేల? ఇది కామరూపులగు రాక్షసులు వాసము చేయు స్థానము. నీవెటుల నిచ్చటికివచ్చితివి? నీపేరేమి?

సీత:-సీ॥ మునిజనపూజితా! జనకునికూతుర
సీతనామమున నేఁజెలఁగుదాన
దశరథసుతునకు దారనై వెలయుదు
పితృవాక్యమతిశయ మతినిబూని
నాభర్తరాముండు నామఱిందియు నేను
వనవాసమునుసల్పవారమయ్య
స్వర్ణాభవర్ణ సంపూర్ణమై యొకజింక
కనుపడెందుగా నాకుఁ గానఁబడియె

గీ॥ దానిఁబట్టను నాభర్తపూనిచనియె
భ్రాతృరక్షణమునకు సౌమిత్రిపోయె
వారువచ్చెడుతఱియయ్యె వచ్చిభక్తి
నతిథిపూజలుసల్పెదునయ్య మీకు.

(సన్యాసికిఁ బీటతెచ్చివైచి పాద్యమొసఁగి) బ్రాహ్మణోత్తమా! పక్వాన్నము సిద్ధముగనున్నది. భుజింపుఁడు. నేను, రాక్షస నాశకుఁడగు రామునిభార్యను. కానకను నాపతివెంటవచ్చి యీ యరణ్యంబుజేరినాను. నాపతి యొకసువర్ణమృగ వెన్నంటి దానింబట్టితెచ్చుటకై పోయినవాఁడు. అన్నసాహాయ్యమునకై నామఱిది లక్ష్మణుఁడు పోయినాడు. శ్రమదీర్చుకొనుఁడు. బ్రా

బ్రాహ్మణోత్తమా! మీరేల నొంటిగా నీదండకారణ్యంబున సంచరించుచున్నారు? తమరెవరు? తమగోత్రాభిధానముల విననుత్సహించుచున్న దానను.

రావణ:—జనకసుతా! దేవాసురులును పన్నగులు మొదలగు వారెవ్వనికి వెఱచి యుందురో యట్టిరాక్షస గణప్రభుండగు రావణుఁడను నేనేను. సుందరాంగీ! బంగారువంటిమేను చాయగలిగి పట్టుపుట్టముఁగట్టకయు నాభరణములచే నలంకరింపఁబడకయు, రూపవతిగనున్న నిన్నుఁజూచినది మొదలు నాభార్యలయందు నాకేమాత్ర మింపుఁగలుగకయున్నది. పెక్కువేల స్త్రీలను దిక్కుదిక్కులనుండి పట్టితెచ్చినాను. వారందఱిలో నీవు నాకుఁబట్టపు దేవిగనుండుము. నాపట్టణము సముద్రమునడుమ నొక పర్వతముకొన నేర్పఱుపఁబడినది. దానికి లంకయని పేరు. సీతా! నీవాలంకయందు ననుఁగూడి యుద్యానవనవిహారముల నానందించుచుండుము. నాభార్యలై సమస్తాభరణభూషితలై యుండిన నైదువేలు దాసీలు నీకెప్పుడును బరిచర్యసేయుచుందురు. రమ్ము(చేరంజనును:)

సీత:-చం॥ నెలకొని వేదవేత్తకుజనించి యశంబిలనించినట్టిసీ?
కులమునశింపదేవరక కుత్సితులుండొక యించుకల్గినన్?
బలుకఁగనేలనీవిటులఁ బాపపువాక్యమువిందు రాక్షసా?
వలదిఁకబొమ్ముసీతలముఁ బాయఁగదోషము నిన్నుఁజూచినన్.

(కోపగించి) ఓరి మూర్ఖా? సన్యాసివని నీకుఁ బాద్యమిచ్చి పల్కరించితినిగాని యింతటి కపటమతినీవని తెలియ నైతిని. మహాపర్వతమువలె స్థిరుడై మహేంద్రునివలె భోగవంతుఁడగు రాముఁడు నాస్వామిగాఁ యొప్పుచున్నవాఁడు ఇట్టి నన్ను వెనకకు. నేనురామునకు ననువ్రతనైన దానను. నిన్నుగండ్లనైనఁ జూతునా? తప్పు మాటలాడకు. జితేంద్రియుఁడును మహాకీర్తిమంతుఁడును మహాత్ముఁడునగు రామునకు సహచారిణి నేను. నీ మోముఁజూడఁగలనా? నీవు నక్కవు. రాముఁడు సింహము. దీనిఁ జక్కఁగఁ దెలియుము. మందభాగ్యా? నీవునన్ను జనకితిఁజేని నిట్టనిల్చిన నశింతువు. ఆఁకలిఁ గొనిన సింగము నోటినుండి యామిషముఁ దీయ యత్నించుచున్నావు. సర్పము నోటినుండి

కోఱలు పెఱుకఁ గోరుచున్నావు. సూదితోఁ గన్నుఁ బొడిచికొనుచున్నావు. నాలుకతోఁ గత్తిని నాకుచున్నావు. నీ నాశనము నీకుఁ దెలియదు. కుత్తుకకు ఱాయిఁగట్టుకొని సముద్రము దాఁటఁగోరుచున్నావు. సూర్యచంద్రులఁ జేతఁ బట్టనుంకించుచున్నావు. మండుచున్న నిప్పును గుడ్డలో గట్టికొనుట సాధ్యమా? ననుఁ బొంద నీకుసాధ్యమా? ఉక్కు మొనలు గల శూలమును గేలనడవ సులభమా? సింహమునకును నక్కకును నెంత భేదమో, చెలమకును ,సముద్రమునకు నెంతవాసియో, మేలైన మద్యమునకును గడగనీళ్లకును, నెంత యంతరమో, బంగారమునకు సీసమునకు నెంతభేదమో, చందనపు ముద్దకును, బురదకును, నెంత యంతరమో, ఏనుఁగునకును పిల్లికిని నెంత వాసియో కాకమునకు, గరుత్మంతునకు నెంత దూరమో, గద్దకును హంసకు నెంతభేదమో, నీకును రామునకు నంత భేదము. ఓయ్యాపు గింజయని యాఁగ వజ్రమును మ్రింగిన జీర్ణమగునా? మరణమే సిద్ధమగును. ఓరి రావణా? యిదినిశ్చయముగ నమ్ముము.

సీ॥ రాముఁడు సింహంబు రావణా నీవొక
బడలిననక్కవు కడిమిదేమి?
ఆఁకలిగొనిన పంచాస్యము నోటిలోఁ
జిక్కునామిష మెటు దక్కు నీకు?
ఫూత్కారమొనరించు భుజగేంద్రుదంష్ట్రలు
పెఱుకసాధ్యమె నీకుఁ బిఱికిపంద?
శిరముపైఁ గొండను ధరియించి సంద్రము
నీఁదఁ జూచెదు బిచ్చివీవు కాదె?

గీ॥ చిచ్చునోడిఁగట్టికొనురీతి విచ్చుఁగత్తి
నోట నిడుకొను గతి నీకుఁ జేటువచ్చు

నమ్ము మా రావణా యదివమ్ముగాదు
నేను దైవస్వమంటకు హీనదమజ.

రావణ:— ఓ వరవర్ణినీ! నేను సామాన్యుఁడనుగాను. మహాపరాక్రమశాలిని మృత్యువును జూచి పాముప్రజలవలె నన్నుఁజూచి దేవగంధర్వోరగ పిశాచములు పాఱుచుందురు. సూర్యచంద్రాదులు నాయింటఁ బనులు సేయుచుందురు. నా పట్టణముఁజేరి నాతో వసింతువేని మానవులు నెంత మాత్రము స్మరింపకుందువు. ఇట్టినన్ను నీవైప్రార్థింపవలసియుండ నేనే మన్మథశరపీడితుఁడనై నిన్ను వేఁడుకొనుచున్నాడను. కేవలమొక మనుష్య మాత్రుఁడా రాముఁడు యుద్ధమున నాయొక్క వ్రేలికి సాటిరాడు. నీ భాగ్యమున నేను నీకుఁ బ్రాప్తించితిని

సీత.— దుష్టాత్మా! నేను మహా పతివ్రతను. సర్వభూతములును మ్రొక్కునట్టి దైవము నా పతి. ఇట్టిపాపమునకు నొడిగట్టకు.

రావణ:— (కోపమున) సీతా! నీవు పిచ్చిదానవు. ఇదిగో నా రెంపు చేతులతో నీ భూమినంతయు నెత్తుదును సముద్రమంతయుఁ ద్రావుదును. మృత్యువు నెదిరింతును. సూర్యునడ్డగింతును. నీకుందగిన పెనిమిటిని నేనేను? సుందరాంగీ! ముల్లోకములందును మిక్కిలి ప్రసిద్ధిఁగాంచిన పెనిమిటి కావలెనని కోరుదువేని నన్నుఁ జేపట్టుము. [అనుచు సీత వెంట్రుకలను దొడనుపట్టి యెత్తుకొనిపోవును.]

సీత:— [హా రామాయని యఱచుచు మూర్ఛఁబోవును.]

తురీయ రంగము.

రామ - లక్ష్మణ.

(రాముఁడు వచ్చును)

రాముఁడు:- (స్వగతము) ఇదియేమి? ఇన్ని దుశ్శకునములకు గారణమేమియుండును? నా వెనుక భయంకరధ్వనితో నక్కలఱచ నేల? సీతరాక్షసులచే మ్రింగఁబడక క్షేమముగ నుండునుగదా? ఆ మాయా మారీచుఁడు నా చేహతుఁడగునపుడు నాకంఠధ్వని ననుసరించి "హా సీతా హా లక్ష్మణా" అని యఱచెనే? విని యఱచి యుండును ?

(లక్ష్మణుని ప్రవేశము)

అనుబంధము 9.

[రాముఁడు లక్ష్మణునిఁ జూచి]

లక్ష్మణా! సీతను విడిచివచ్చితివేల ? ఆ సీత యిప్పుడెక్కడనున్నది. నీవు కాఁపున్న వాఁడవు, హానియేమియు నుండదని నమ్మివిడిచి వచ్చితిని. నీవు సీతను వదలి యిచ్చటికి వచ్చుటచే నా మనమెల్లభీతినందెను. నా యెడమ కన్నును నెడమ భుజమును నదురుచున్నవి. కారణమేమో ?

లక్ష్మణ:— అన్నా! నేనై సీతను నచ్చట విడిచి యిచటికి వచ్చిన వాఁడనుకాను. నా వదినె నన్ను గూరములైన మాటలాడి పొమ్మని తొందర పెట్టఁగ నీ యొద్దకు వచ్చితిని గాని వేఱుగాదు. "హా సీతా హా లక్ష్మణా" యను పలుకులు సీతవిని నేనెంత పలికినను నీ యందలి నెయ్యముచేత నీకేమో విపత్తుకలిగెనని భీతిలి రోదనముచేయుచు బొమ్ము పొమ్మని నన్ను ఖలపంత పెట్టెను. రామునిఁ జంపవలెనని యత్నించినాడనని నన్ను నిందించెను. మఱియుఁగొన్ని యనరానిమాటలాడెను. కావున వెడలి నిన్నుఁ దుర్కొనవచ్చితిని.

రాముడు:-సీ. వేదండషండోరు విపినస్థలంబిద్ది
సరససరోరుహ చరణ సీత
కంఠీరవోపేత కఠినకాననమిద్ది
మదగజోపమయాన సుదతిసీత
క్రూరశార్దూలసంచారకాననమిద్ది
భీతకురంగాక్షినాతి సీత
విహగేంద్రవిలసిత గహనోగ్రవనమిద్ది
కాలాహివేణియా కాంతసీత,

గీ. అట్టివనితను వనతల మందువదలి
వచ్చితివెనీవులక్ష్మణా యిచ్చగించి

ఏమియుమలమూఁడెనో యింతికిప్పుడు
యేమియనందగునీమతి యెటులఁబోయె?

లక్ష్మణా! సీతను వదలుట మిక్కిలి యకృత్యము. స్త్రీలు వివేకము లేనివారు. అందునఁ జింత చేఁ గూడి పరుషములాడిన మాత్రమున నీవు నొచ్చికొన వగునా? ఎంతమాత్రము యుక్తముగాదు. కానిమ్ము పోవుదము.

(ఆశ్రమము జేరి.)

లక్ష్మణా! భయశీలురాలగు సీతయిచ్చట ఆశ్రమమున లేదుగదా? వెదుకకుండుటచేతనే దాచియుండునా? వనమునకైనను పోయియుండునా? పోయి వెదకుదము రమ్ము.

(నిష్క్రమము)

ద్వితీయాంకము - ప్రథమరంగము.

అరణ్యము - రామలక్ష్మణులు.

అనుబంధము 10.

రాముఁడు:- (స్వగతము) సీతా! ప్రేయసీ నీవెందు డాఁగినావు. ఈ నవ్వులాటలింకఁ జాలును. నేను మిక్కిలి దుఃఖితుఁడనై యున్నవాఁడను. నా యొద్దకు రమ్ము సౌమ్యురాలా! ఇదిగో జూడుము. నీచే బెంపబడిన జింకపిల్ల లిప్పుడు జంతుమాలి కన్నులనీళ్లు గార్చుచున్నవి. నిన్ను వదలి బ్రదుకఁజాలనుగదా? కపటాచారునిఁ గిత్తి విడుచునట్లు నన్ను విడిచి నీవెందేగితివి? నినుఁగానక నేను బురదలోఁ బడిన యేనుఁగువలె దుఃఖంబున మునుఁగుచున్న వాఁడను.

లక్ష్మణ:- అన్నా! నీవు శూరుఁడవు. దుఃఖింపకుము. నేను సీతాదేవిని వెదుకఁ బ్రయత్నించెదను. పొదరిండ్లలో డాఁగినదియో గుహలలో నడచియున్నదియో నేఁ జూచెద. నా వదినె వనములో సంచరించుచుండును. పుష్పించిన తామరకొలంకుల విహరించుచుండును. లేదా, మనల, భయపెట్టఁగోరియో, మన సామర్థ్యము నెఱుంగఁదలఁచియో యిఁకెందైన డాఁగియుండును.

రాముఁడు:- ప్రియురాలా! నీవు పుష్పములయందు మిక్కిలి ప్రీతిగలదానవు కావునఁ జూలుఁగోయుచు విహరించెదవా? ఇటురమ్ము రంభోరూ! నీ తొడలరఁటి బోదియలసాటిగా నుండును గాన వానిపై వైరమున నందేల నిలిచితివి? నన్నెగతాళి సేయుటవలన నీకేమి ప్రయోజనము? ప్రియా! పరిహాసము విశేషించి యాశ్రమవాసులకు ననుచితము. నీవులేని యీపర్ణశాల పాడు పడియున్నది [లక్ష్మణుఁ జూచి] లక్ష్మణా! రాక్షసులు సీతనుఁ బట్టిభక్షించియుందురా? కాకేని మృగముల కదుపులు కన్నీళ్లుగార్చుచు స్తంభించిన దానివలె నిలిచెనేల? అయ్యో సీతా! యెక్కడికిఁ బోయితివి? లోకులు నన్నేక వీర్యహీనుఁడనియు, దయాశూన్యుఁడనియుఁ బలుకుదురుగదా? ఆహా! సీతలేనిది నేనయోధ్య నెటు చేరుదును? లక్ష్మణా? సీతాపహరణమును నా ప్రాణాపహరణమును సవిస్తరముగ నాతల్లి కౌసల్యకుఁ దెలుపుము. ఆమె నన్నాదరింపదు. నాయంతటి పాపి భూలోకమున నెవ్వఁడును లేడు దుఃఖము వెంట దుఃఖము సముద్రములో నలలంబలె నాగుండెకుఁదవి భేదించుచున్నది. లక్ష్మణా? రాజ్యము పోయినందులకు నే జింతింపను. బంధువులఁ బాసినందులకు నేను దుఃఖింపను. తల్లిని వదలివచ్చినందుకు, నే వ్యసనపడను. సీతావియోగంబు నన్ను దుఃఖరాసిని ముంచెను.

చం॥ జనకజలేనితానము స్మశానములేవనుమాన మేమియుఁగా
వనజదళాక్షి లేనివనవాసము, నావ్యసనాధివాసమే
ఘననిభవేణి, లేని చెలికారము నాకిఁక నంధకారమే
మననిఁకమానినిన్వదలి, మానవిహీనునిభంగి, లక్ష్మణా.

లక్ష్మణ:- రామా! శోకము విడువుము. ధైర్యము బూనుము. సీతను వెదకుటకై యుత్సాహముఁ గైకొనుము. ఉత్సాహము గలవారు దుష్కృతములైన కార్యములు నెఱవేర్తురుగదా? మున్ను దేవాసురులు చేరి సముద్రమథనఁబొనర్చి యమృతముసంపాదింపరా? పురుషసింహా! నీవు దుఃఖితుఁడవైతివేని ప్రపంచంబంతయుఁ దేజోబుఁబడి పీడింపఁ బడదా? కృత్యాకృత్య వివేకము చెడకుండ నీయట్టి ధీరులెట్టి యిలందేని దుఃఖింపరుగదా? నీవు బృహస్పతి సమాన

బుద్ధిగలవాఁడవు. వ్యసనమోఘములు నిన్నావరించినందున, నీ పెద్దియుఁ [illegible] శోకమును పొందుచున్నవాఁడవు. సర్వలోకములను రూపుమాపఁజాలిన నీ పరాక్రమములను నీవే తెలిసికొనుము. నీవు తలఁచిన సమస్త ప్రపంచంబు, నాశన మగుఁగదా? సీతాపహారకుఁడగు పాపాత్ముండెవ్వఁడో వానిఁ దెలియుట కర్తవ్యంబు. అన్నా! మనము జటాయువున కగ్ని సంస్కారంబు సేసినపిదప కబంధుఁడను యక్షుఁడు శాపతప్త రాక్షసుఁడైబడి నీచే మోక్షమంది. సుగ్రీవుఁడను వానరశ్రేష్ఠుని సరసకు మార్గముఁ జూపి యంతర్హితుఁడయ్యెను గదా? ఆ వానరశ్రేష్ఠుని మనమును చూడవలయును. దుఃఖించిన ప్రయోజనంబు లేదు. ధైర్యము పూనుము. రమ్ము (అనుచు ప్రక్కకు వెళ్లుదురు.)

(ఆంజనేయ సుగ్రీవులు ప్రవేశించి)

అనుబంధము 11.

ఆంజనేయ :- (సుగ్రీవునిఁ జూచి) సుగ్రీవా! దూరంబున నెవరో యిరువురు యతివేషములఁ ధరించి [illegible] చున్నవారు, చూచితివియా?

సుగ్రీవ:- ఆంజనేయా! మా ద్వేషియగు వాలి మాయునికి పట్టుఁదెలియుటకై మారువేషములు ధరింపఁజేసి వీరినిఁ బంపియుండునా? నాకేమో దిగులగుచున్నది.

ఆంజనే:- సుగ్రీవా! వాలి నిమిత్తము నీకిటు తత్తరపాటు పడవలదు. ఇది ఋష్యమూకము. వాలినుండి మనకేమాత్రము భయము లేదు. వీరి మోమునందు క్రూరభావ మించుకైనను లేదు. నీ బుద్ధియు జ్ఞానము మాసిపోయినది.

సుగ్రీవ:- ఆంజనేయా! నిజము నిజము. ఆజాను బాహులును, విశాలమగు నేత్రములును గలిగి విల్లునమ్ములును ఖడ్గములును దాల్చి, దేవకుమారులవలె, వీరు వెలుఁగుచున్నవారు. వానరోత్తమా! నా హితమును గోరి నీవు వారల యొద్దకుఁ బోయి వారి వ్యాపారములను పరిశీలించి, భాషణచే దెలియుము, నీవు సర్వజ్ఞుఁడవు కావున వారి మాటలచే నన్నియు గ్రహింతువు. నేను దూరంబున నుండెద. పోయిరమ్ము. (రామలక్ష్మణులు తిరుగుచు నచటికి వత్తురు.)

ఆంజనేయు:- మంచిది. (రామలు సంపర్శనంబు చేసి)

శ్లో. ఆజయ మహనీయులుఁగా
మీరగపడుచున్నవారు మీవార్తయు నేఁ
గోరితి నిపుడు మీకు నమ
స్కారముల నర్పింతు వాయుసంభవుఁడను నేఁ.

(నమస్కరించుచును.)

మహానుభావులారా! మీరు రాజర్షులవలెను దేవతలవలెను వెలయుచున్నారు ఇట్టిమీరు తీక్ష్ణ వ్రతములను బూని తపస్వివేషధారులై దుర్గమమైన యీ ప్రదేశమున కేల్లు వచ్చితిరి? పురుషసింహులగు మీ రెవ్వరు? మీరు దేవసమాన పరాక్రములుగ, నగపడుచున్నవారు. భూమికి వచ్చిన చంద్ర సూర్యులవలె ప్రకాశిల్లుచున్నవారు. సమస్త రాజలక్షణ లక్షితులైనవారు. యీ జనకమండలము నేల ధరించితిరి? మీ సేవకుని గాఁ గణించి మీ వార్త చెల్పుఁడని వినయముతో వేఁడుచున్నవాఁడను. ధర్మాత్ముఁడగు సుగ్రీవుఁడను వానరరాజు తన యన్నయగు వాలిచే వంచితుఁడై మీ వార్త దెలియ నన్ను బంపఁగా నిచ్చటికి వచ్చితిని. నేను హనుమంతుఁడను పేరుగల వానరుఁడను.

రాముఁడు:- (లక్ష్మణుని చూచి) ఈ మహాత్ముఁడైన వానరుఁడు కపిరాజు సుగ్రీవుని సచివుఁడట. ఆ సుగ్రీవుని నేనేఁ జూడవలెనని యుంటిని. వెదుకఁబోయిన తీగ కాలఁ దవిలి నటుల నతఁడే నాయొద్దకుఁ దనసచివుని బంపినాఁడు. ఇతనితో నీవు మధురవచనముల మాటలాడుము.

ఆంజ.- సీ॥ మహనీయులార నామము లెవ్వి మీకును
గాననంబును జేరుకతమ దేమి?

లక్ష్మ:- రామలక్ష్మణ నామరంజితులము మేము
మాయయోధ్యను వీడి మని తిమడవి
మే మిటులుండఁగ నే మాయ నెవ్వఁడో
కొనిపోయె నావదినెను మహీజ

నా సాధ్వినరయుచు నటవులుదిరుగుచు
జేష్టపడియుంటకిఁ జేరినాము

ఆంజ.- గీ॥ వీడువీడుకతమేమి విక్రమాఢ్య
లక్ష్మణ.- తండ్రిప్రతిజ్ఞయు సలుపఁగఁదలఁచినాము
ఆంజ.- సంతసంబయ్యెమన్మతి శాంతమయ్యె
లక్ష్మణ.- వేగఁబిలిపింపు సుగ్రీవు విమలశీల.

లక్ష్మణ:—(ఆంజనేయులను జూచి) మహాత్ముని సుగ్రీవుని సుగుణములు మాకుఁ దెలిసి యున్నవి. ఆతని దర్శింప మాకును నపేక్షయున్నది. కావున ననుకూల మైనచో, నతనిని యిచటికిఁ బిలుచుకొనిరమ్ము.

(ఆంజనేయులు నిష్క్రమించును.)

రాముడు:—లక్ష్మణా! కబంధుడు మనకు హితముపదేశించినరీతిగ సుగ్రీవుఁడు మాకు హితుఁడయ్యెనేని, స్వకార్యములు, నిరంకుశముగ సాధింపఁగలము. మన సరసకు వచ్చిన వానరుఁడు సకల శాస్త్ర సంపన్నుఁడని వాని ముఖభావం బుఁ జూపుచున్నది. సిద్ధింపఁదగిన కార్యసమములకు మున్నె శుభసూచనము లగపడునని పెద్దలుచెప్పుట నిజమయ్యెను.

(ఆంజనేయ సుగ్రీవుల ప్రవేశము.)

ఉ॥ భావుకదాయకంబులగు పాదములంబడి మ్రొక్కువాఁడ, సు
గ్రీవుఁడ సూర్యనందనుఁడఁ గీశవరేణ్యుని వాలితమ్ముఁడన్
సేవకకామితార్థములఁ జేకుఱఁజేయు మహాత్ముఁడీవుగా
భావమునందుఁ దోఁచి వెతఁబాపుదువీవని నమ్మివచ్చితిన్.

సుగ్రీ:—(సుగ్రీవుఁడు రామలక్ష్మణులకు నమస్కరించును.)

ఆంజనే:—(రాములఁజూచి) మహానుభావా! ఇతఁడేనా బలికిన కపిరాజు సుగ్రీవుఁడు. తాము ధర్మమును చక్కఁగ గడచినవారు. పరాక్రమవంతులు. సమస్తప్రాణులందును, వాత్సల్యముఁ గలవారు. తమతండ్రిరాజ్యంబున సత్య

మింపుమైనను తొలఁగఁబోవడు. సత్యప్రతిజ్ఞులౌ తమరు కావున తాము నెత్య బంధులై సుగ్రీవుని సఖ్యమునకు బద్ధులైతిరేని నతఁడును తనవ్యసనవార్తలు తమకుఁ దెలిపి, తమసాహాయ్యంబంది ప్రతిసాహాయ్యంబొనర్ప సిద్ధుఁడుగ నున్నవాఁడు.

రాము:—వానరోత్తమా! నేనెన్నటికిని నాడినమాటకుఁ బ్రతిసేయువాఁడనుగాను. సిద్ధప్రతిజ్ఞుఁడను. ఇదిగో నేను నాప్రాణంబుండువఱకును సుగ్రీవుని మిత్రుఁడుగ నుండెదను. వీనికిఁ గలిగిన కష్టమును నివారింప యథాశక్తి న్యాయముగ సహాయపడియెదను. నావిషయము నీవు విరోధింపకుము. నీవ్యసనోదంతం బుఁ దెలుపుము.

సుగ్రీ:—రామా! నాయన్నయగువాలి, నన్నువంచించి, నాభార్య నపహరించి, నన్ను దేశమునుండి వెడలఁగొట్టినాడు. నేనెంతగ వేడినను, నందు నన్ను గఠినదండనల శిక్షించుచుండును. ఈ మతంగ పర్వతముఁ జేరిన కారణమున వాఁడచ్చటికి వచ్చుటకు శాపభీతుఁడై యున్నవాఁడు కావున నాయన్నను శిక్షించునటుల నాకభయమొసఁగుము. నాయన్నవాలి బలసంపన్నుఁడు. సత్వశాలి. సప్త సముద్రము లొక్కదినంబున సంచరించు బలముగలవాఁడు. వానినెదిరింప సామాన్యులకు నసాధ్యంబు.

రాము:—సుగ్రీవా! నీవు భయపడకుము. నేనువానిఁ జంపఁజాలుదు. నాతండ్రి యాజ్ఞానువర్తుఁడనై నీ దండకారణ్యంబుఁ జేరి యుంటిని. నేనులేని సమయమున నెవ్వఁడో నా ప్రేయసిని సీతను నెత్తికొని పోయినాఁడు. ఎందుఁదాఁచినాఁడో తెలియదు. వాని రూపుమాపు కార్యమునందు నీవు నీబలముఁ గూడి, నాకు సాహాయ్యుఁడవైతివేని, నీ భ్రాతృసంహారమున, నీకు నేను సాహాయ్యుఁడనయ్యెద.

ఉ. వెఱవకుమయ్య, వాలి; యతివీర్యుఁడటంచును, నేనువాని పెం
పఱఁగను సల్పువాఁడను సురాసురులడ్డము వచ్చిరేని; నీ
యెఱుమరమాని యుండుమిఁక, నాకులపాటును జెందనేల! యా
కలితలమర్కటుంగడిసి కర్కశియుద్ధము నాచరింపుమా.

సుగ్రీ:—మహానుభావా! నాకార్యసాఫల్యమయ్యెనేని మీకు నేను దాసానుదాసుఁడనై వర్తించెద. ఇందుకు సందియంబు లేదు.

రామ:—సుగ్రీవా! అటులైనచో, రేపటిదినంబుననే నీవు నీయన్నతోఁ గలహంబొనర్పుము. నేను దూరమునందుండి నీయన్నను నా బాణంబునఁ దెగటార్చెద.

సుగ్రీవుఁడు:—మహానుభావా! అటుచేసెద. నినునమ్మెద.

(నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

(వాలి సుగ్రీవులు రామ లక్ష్మణులు.)

(రామలక్ష్మణులు దాఁగియుండుట.)

వాలి:—ఓరీ ద్రోహీ! నిన్నెప్పుడెప్పుడు పట్టి వధింతునాయని యెదురుచూచుచుంటిని. నేఁ జేరరాని మతంగపర్వతమును నీవు శరణ్యముగఁ జేసికొంటివి గావున, నిన్నిదినములు బ్రదికినావు. మృత్యువు నోటికి తీవి దొరికినట్లు, నీవే, మృత్యువు వెదకుకొనివచ్చి నాచేతఁజిక్కితివి. ఇఁక నీవు బ్రదుకుట దుర్లభము. త్రిమూర్తులు వచ్చి నన్నెదుర్కొనినను నిన్ను నే వదలను.

సుగ్రీవ:—ఓరీ కామాతురా! పరదారనుబట్టి వంచించినరీతి నన్నుఁబట్టుట నీకు సులభము గాదు. మాటల పౌరుషముచే, నను బెదిరించెడవకు. ఇయ్యెడ జయాజయము లెవరిసొమ్ములుగావు. ఎల్లకాలము నీకే జయముగునని గర్వింపకు. పున్నమ వెంట నమావాస్య వచ్చునుగదా? ఇపుడు నినుఁజంపి నీ దారపుత్రాదులకు వెసనంబుగల్పించెద. ఇఁక హెచ్చుమాటలాడకు. నీ యుద్ధమున నీవుగెల్తువో నేగెల్తునో చూతము?

అనుబంధము 12.

వాలి:—ఓరీ! నీకిపుడే యింతటిగర్వము వచ్చెనా? నీ గర్వమార్చెద. యుద్ధమున నిల్వుము. (అనుచు మల్లయుద్ధంబు సలుపుదురు. సుగ్రీవుఁడు దెబ్బలుతిని క్రిందఁబడిలేచును.)

వాలి:- ఓరీ! హీనబలా! చూచితివియా నాసామర్థ్యంబు? మరలవిందు నిలచితివేని, యమరాజ్యంబుఁ జేర్చెద. శీఘ్రముగఁ గాళ్లకు బుద్ధిచెప్పుము

ఓరీ! కాలుజారి క్రిందఁబడిన మాత్రాన, నీవింతగఁ బ్రల్లదములు పల్కనగునా? ఈ క్షణాని నినుఁజంపి, గర్వించిన నీకండలిభూమికి బలియిచ్చెద. (అనుచు మరల యుద్ధమునకు నిల్తురు) వాలిసుగ్రీవుని రక్తప్రవాహములు పారునటుల దన్నఁగా, సుగ్రీవుఁడా దెబ్బలకుఁదాళఁజాలక పరుగిడును)

వాలి:- ఓరీ! మదాంధా! పిఱికీ! ఆఁడుదానింబలె పరుగిడెదవేల? రమ్ము పర్వతములలె స్థిరంబుగ నిలిచి యుద్ధమొనర్పుము. (స్వగతము.) వీఁడు దుర్మదాంధుఁడై, కనులుగానక, నన్నెదిరించి పోరఁజాలక పరుగిడెను. నేనిందుండి ప్రయోజనంబేమి పట్టణంబుఁజేరి నాస్త్రీలంగూడి సుఖములనోలలాడెద.

(నిష్క్రమణము.)

సుగ్రీ:—(రామునిఁజూచి.) రామా నీసత్యసంధిత్వము నాకుండెలిసెను. పరాక్రమముఁజూపి వాలినియుద్ధమునకుఁ బిలువుమని నాకుఁజెప్పి నన్నువాలిచేఁ గొట్టించితివియా? నీవేమి చింతించి యిటుజేసితివి? రామా! నిన్ను నేనడుగుకొనిన సమయమందే, నేను వాలినిఁజంపనని యథార్థము బలికియుండరాదా? అటులైననే నిచ్చటినుండి పోవనుగదా?

సీ॥ రవివంశజుఁడవగు రామునివచనమ్ము
సత్యమంచని వాలిసరసఁజనితి
ఆర్య మకులజుని యభయమ్మునిజమని
వాలినిఁబిలచితి నాలమునకు
సగరుసంతతివాఁడు సత్యసంధుండని
సలిపితి వాలితో సంగరమ్ము
దాసులదైవము దశరథాత్మజుఁడని
వాలితోఁబోరుచు సోలిపడితి

గీ॥ భూరివిశ్వాస ఘాతుకబుద్ధినీకు
నెవరు నేర్పిరో రామనేనెటుఁగనైతి!

నోటఁజక్కెరహృదిఁగాలకూటవిషము
గలుగు నీకుండె బాధలుగలిగె నాకు.

రాము:- సుగ్రీవా! శరీరాయాసమున నీవిటుపలుకుచున్నావు. నేను బాణములు వేయని కారణము నీకుఁదెలియదు కాఁబోలు. సుగ్రీవా! అలంకారమునను వేషమునను నొడ్డుపొడుపునను, నడకయందును నీవును వాలియు నొకరిఁబలె నొకరున్నారు. కావున బాణము వేయక మానితిని. కంఠధ్వనిచేఁగాని, కాంతిచేతఁగాని చూపులందుఁగాని, మీయిరువురికిని భేదమెంతయు, నాకగపడలేదు. వానరోత్తమా! నాయజ్ఞానమున, నీకేదేని విపత్తు సంభవించునేని నాకది యపకీర్తియగదా? మీయిరువురి రూపములు గుర్తెఱుఁగక బాణప్రయోగమొనర్చి నిన్ను జంపియుంటినేని, మహాపాతకమునకు నేను గుఱియగుచుంటినిగదా? నీవు మరలఁబోయి యుద్ధముసేయుము. సందేహమువలదు. వాలినొక్క బాణంబుననే వధించి భూమిపైఁబడి పొర్లునట్లు గావించెద. వాలితో నీవు ద్వంద్వయుద్ధము సేయునపుడు, నిన్ను నేను గుర్తెఱుంగులాగున, నీవేదేని నడియాలమును, ధరింపుము. (లక్ష్మణునిఁజూచి) లక్ష్మణా! యీ గజపుష్పియను తీగను దెచ్చి మహాత్ముండగు సుగ్రీవుని కంఠమునందు వేయుము. [లక్ష్మణుండటులొనరించును] సుగ్రీవా! నీవెటులయినను యుద్ధమున నీ హారమును, భద్రపఱచికొని యుండుము. భయపడకుము. నేనీసారి నొక్కబాణంబున వాలినిఁజంపెద.

సుగ్రీవుఁడు:—[రాములకు వందనంబిడి కిష్కింధకుఁబోవును.]

[నిష్క్రమము.]

తృతీయరంగము.

(రామ లక్ష్మణ వాలి సుగ్రీవులు.)

అనుబంధము 18.

వాలి:—[సుగ్రీవునిఁజూచి] ఓరీ! సిగ్గుమాలిన పిఱికిపందా! నిన్నటిదినంబుననె, పోరునఁ దీరుఁదప్పి, నిలువలేక, నారింబడి పాఱి మరల నీ దినంబున నేలవచ్చితివి?

నిన్నీపనికిఁ బురిగొల్పినవారెవరు? నిన్నుఁజంపిన, వారికిఁగలుగు ప్రయోజనంబేమి? బుద్ధిహీనా? మృత్యువు నెదిరింప నసాధ్యమగుటచేతి నన్నెదిరింప నీకుసాధ్యమా? మందప్రజ్ఞా! ఇచటినుండి వెడలిపొమ్ము చావకు.

సుగ్రీవ:—ఓరీ దుర్గర్వీ! నిన్నటి దినంబున నీదెబ్బ నాశరీరమున నాయస్థలమునఁ దగిలినందున బెఱుఁగిడితినిగాని నీకు బెదరిగాదు. ఈదినమే, నీ యాయుఃపరిమాణమునకుఁ దుదిదినమని తెలియుము. నీ భార్యాపుత్రాదులను వచ్చినమిత్రులను, గనిన తలిదండ్రులను నమ్మిన దైవమును దలఁచికొనుము. నీచావొకగడియలో నున్నది.

వాలి:—ఓరీ! నా బలంబెఱుంగని వానిబలె మాటలాడుచున్నావే? మున్ను దుందుభిని జంపిన నా పరాక్రమము నీవు గుర్తెఱుఁగవా? సప్తసముద్రము లొక్క దినంబున సంచరించుట నీ వెఱుఁగవా? త్రిమూర్తులను సరకుఁగొనని రావణుని జంకనిడుకొని సప్త సముద్రములలో, ముంచినవార్త నీవువినవా? ఇట్టివానితోనా నీవు యుద్ధమున నెదుర్కొని నిలుచుట?

సుగ్రీవుడు:—వాలీ! నిన్నుబొగడు బట్రాజులు లేనందున నిన్ను నీవే పొగడుకొనుచున్నావు. ఈసారి నిన్నుంబట్టి భూమింబడవైచి కాంతి కొఱచి రొముల తప్పించెద. ఉత్సవానంతరమున నేలంద్రోయఁబడు నింద్రధ్వజముమాడ్కి నిన్నుఁగ్రిందఁగెడపెదను.

[అనుచు వాలి సుగ్రీవులు యుద్ధమొనర్చు సమయమున సాలవృక్షము చాటున డాఁగియున్న శ్రీరాములు బాణంబున వాలిం గెడపును.]

[శ్రీరాములు ముందరికి వచ్చును. వాలి శ్రీరాములఁజూచి]

సీ॥ ఇనకులాగ్రణి నీవు వనచరాగ్రణినన్ను
జంపుటయిది నీకుఁ బెంపటయ్యా?
ఎదిరించిపోరక గుదురుగా నిలువక
మాయగించుట రాజమతమటయ్యా!
తప్పుసేయనివాని దండింపఁదగదని
పలుకదే యుధర్మము తెల్పుమయ్యా!

ఉత్తమకులజుండై యార్యధర్మమువీడఁ
గలకాలమది కళంకముగదయ్యా!

గీ॥ తొలఁగదీపాపమును నిన్నుఁదలఁపుమయ్య
కలుగువెసనంబు నీకునుఁగాంచుమయ్య
దారపుత్రవియోగంబు ధరను నీకుఁ
[illegible]గుచుండునుమని యంతకాలమయ్య.

వాలి:— మహాత్మా! నీవు మహారాజ కుమారుఁడవు. మిక్కిలి ప్రసిద్ధి కెక్కినవాఁడవు. శాస్త్రప్రియుఁడవు. సత్కులంబున బుట్టితివి. బలసంపత్తిగలవాఁడవు. పెక్కువ్రతముల నాచరించినవాఁడవు. నన్ను నీవు జంపితివేల? మఱొక్కరితో యుద్ధముసేయుచుండ, నాటొమ్మున బాణంబును వేసి కొట్టితివేఁ? ఇది క్షత్రియధర్మమా? యోధుల యాచారమా? వేఱుమొగమై యున్నవానిని ఇట్టి చేష్టవలన నీకేమి ఫలితయము గలిగెను? నీ [illegible]కంతయు నేవిని నాఁడను కారుణ్యసీమ రాముఁడని ప్రసిద్ధియే? పెద్దల యాచారమును తెలిసినవాఁడవే? నీవిటులాచరింపవచ్చునా? నా దార తార నీ సమాచారముఁ జారులచేవిని పోరుకు పోవలదని నాకు నెంతబోధించినను నీవింతటి ద్రోహయుద్ధము చేయవని తలఁచి నా సోదరునితో యుద్ధమొనర్ప వచ్చితిని. నీకే యుపకారంబును జేసినవాఁడనుగాను. ఇప్పుడు నీ నర్మంబుఁ దెలిసెను. లోకులవంచించుటకై, ధర్మచిహ్నము ధరించిన పాపాచారుఁడవు నీవు. గడ్డికప్పిన నూయివలెనుండి, ధర్మాత్మునివేషంబుఁదాల్చి, నివురుఁగప్పిన నిప్పువలెనున్న పాపాత్ముఁడవు నీవని గుఱ్ఱెఱుంగక పోయితిని. ఆ కలములు వినిటీవయా తెజరుపుచు, నటవియందు సంచరించుచునుండు వానరమాత్రుని, నీతో మాఱ్కొని యుద్ధముసేయనివానిని, నీకుఁ బెడమొగమై మఱియొకరితో యుద్ధమొనర్చువానిని, నేపాపమెఱుఁగని నన్నేలవధించితివి? నేను మృగమును. నీవో మనుష్యుఁడవు. అందున మానరాజవు. ఇట్టి నీవింతటి యధర్మమాచరింపనగునా? ఇట్టి నిందితమగు కార్యము చేసినందులకు, నీవేమి సమాధానముఁ జెప్పగలవు? నేను కోఁతిని. సత్పురుషులకు నాచర్మము పనికిరాదు. నా యెంముకలు నిషిద్ధములు. నా రోమములు గ్రాహ్యములుగావు. నా మాంసము భక్ష్యముగాదు. పంచనఖములలో

నొక్కఁడనైన నన్ను వ్యర్థముగాఁ జంపితివి. నీవు నాతోడ యుద్ధమొనర్చి యుంటివేని నిన్నెప్పుడో యమపట్టణంబుఁ జేర్చుచుంటిని. నీ వప్పుడు కపటుఁడవై నన్ను జంపితివి. నీవార్త నాకుఁ దెలుసును. రావణుఁడు నీభార్య నపహరించినందున వానిఁజంపుటకై నీవీ యహీనబలుల వానరుల సహాయంబుఁగోరి యుంటివని యొనర్చితివి. నా సాహాయ్యంబు గోరియుంటివేని నేనిప్పుడే రావణుని జంపి సీతను దెచ్చియిచ్చుచుంటిని. ఇప్పుడేమనికొని యేమి ప్రయోజనము! నా కాలము ముగియుచు వచ్చినది.

రాముఁడు:— వాలీ! ధర్మార్థకామములును, లౌకికాచారములును, దెలియక యజ్ఞానము వలన నీ విషయమున నేతప్పును లేని నన్నేటు నిందించెదవు? వానర చాపల్యమున వ్యర్థముగా నేల మాటలాడెదవు? ఈ భూమండలమంతయు రాజులది. దుష్టనిగ్రహము, రాజధర్మము. ధర్మహాని నొనర్చువానిని శిక్షించుట రాజుల ధర్మము. నీవు కామాంధుడవై ధర్మమును విడినవాఁడవు కావున నింద్యుఁడవు. శిక్షార్హుఁడవు. కామవ్యాపారమే, నీకు ముఖ్యము. తమ్ముఁడు కొడుకుసమానుఁడు. అట్టి తమ్ముని భార్యను నీ భార్యగఁ జేసికొంటివి. నీవు చపలుఁడవు. సనాతనమైన ధర్మమును దిగవిడిచి, నీ తమ్ముఁడగు సుగ్రీవుని భార్యతో రమించుచున్నావు. ఆ పాపమే నిన్నువధించెను. సుగ్రీవుఁడు నాకు సఖుఁడైనందున సఖుని కార్యమున సాహాయ్యపడితిని. ఇదినాకు ధర్మమేను. నాచేఁజంపబడుటచే నీవు పాపరహితుఁడవైతివి. కానఁ బరితపింపవలదు?

వాలి:— మహాత్మా! నాకిది అవసానకాలము. నీవు పురుషోత్తముఁడవని నాకుం దెలియును. నీవు చెప్పునది వాస్తవము. ధర్మసూక్ష్మము మిక్కిలి గొప్పవిషయము. అల్పునకు సుగ్రాహ్యము. నన్ను క్షమింపుము. నేననేక పాపములొనర్చితిని. నన్ను క్షమించి కావుము. నా దార పుత్రాదులను రక్షింపుము. నా గారాబు కొమరుని నంగదుని లాలింపుము. రామా! వాని నాకొక పుత్రుఁడు సుగ్రీవునియందుఁగల సఖ్యము [illegible] వానిరక్షణ, నీభారము.

రాముఁడు:— వాలీ! నీకిది యవసానకా[illegible] మోహముగీసి తత్త్వజ్ఞాన[illegible] ప్రాణంబులువదలుము. నీ [illegible] నీకొంతమాత్రము సంతాపము వలదు.

(తార ప్రవేశము.)

సీ॥ కామించితేనాథ కఠినభూశయనంబు
మోహించితేమృత్యు మోహనాంగి!
తారనీకూరిమి దారనువదలితే
మఱచితేనీసుతు మమతనాథా!
అంగదా! నీతండ్రి యనురాగమునువీడి
యవనికేఁదప్పెరా యకట నేఁడు!
అగ్రజునిఁ జంపి సుగ్రీవనీదగు
చలము సాధించితే కలుష నృపక?
మఱుఁగున డాఁగుచు మర్కటంబునుజంప
దాశరథిరాజ ధర్మమేర?

గీ॥ పతివియోగంబు సతికిదుర్భరము రామ
నీవెటులెఱుంగుదువుదాని నిజమురామ
కాంతకన్నీరు వ్యర్థము కాదురామ
బ్రదికినీదారయందు నీ ఫలమురామ.

తార:—(కన్నీరు నించుచు) నాథా! ప్రాణప్రియా! నీవిటు మృత్యుపాశ బద్ధుఁడవైతివే? వీరాగ్రణీ! వానరచూడామణీ! యుద్ధమున నీ పరాక్రమము నతిభయంకరమే. నీవేల నిచట నేలపై బరుండితివి? మేలైన శయ్యపైఁ బరుండుము. భూనాథా! నాకంటెను నీకు నీ భూదేవియే ప్రేమాస్పదరాలయ్యెనా? నాథా! నిన్నుఁగూడి నేసలుపు వ్యవహారములన్నియును గుదిముట్టించితివియే? ...ఖ మహాసముద్రమున మునిఁగిపోయితిని. నీ మరణముఁ గనులారఁజూచియు నాగుండె దుఃఖాతిశయమున వ్రక్కలై వేయివ్రయ్యలుగా బగులకున్నదే? నాథా! నీ తమ్ముని భార్య నపహరించిన దోషము నిన్నింత కష్టపెట్టెను. నీ వెవ్వరికిని వశుఁడవుకావు. ఇటునిన్ను వివశుంజేసి సుగ్రీవుని వశమునం జిక్కినట్లు గావించి

నది మృత్యువుగాని వేఱొకటిగాదు. (అంగదుని బట్టికొని) ఈ నీ కుమారుఁడు సుకుమారుఁడు. సుఖములకుఁ దగువాఁడుకాని కష్టపడువాఁడుకాఁడు. ఇఁక నీజ్ఞాతియెంత కష్టపెట్టునో? (అంగదునిఁజూచి) కుమారా! నీతండ్రి నిపుడే కన్నులారఁజూడుము. ఇఁక నీవతనినిఁ జూడనలవిగాదు. (వాలింజూచి) నాథా! నీ కొడుకును గౌఁగలించుకొని శిరము మూర్కొని యూఱడింపుము. (సుగ్రీవునిఁ జూచి) సుగ్రీవా! నీపగవాఁడు హతుఁడయ్యెను. నీ కోర్కులఁ దీర్చికొమ్ము. రుమను బొందుము. రాజ్యము ననుభవింపుము. మనోహరరూపా! యిపుడు నన్నును నంగదునివిడిచి పోయెదవా?

(రాముని జూచి.)

చం॥ దురితవిచారమేలసతి; దుఃఖముమానుము, వీరమాత వీ
వరయుమబుద్ధి శాశ్వతమెయాయువు ధారణి, దేహధారికిన్
పరమపదంబుఁగాంచుగతి ప్రాప్తిలెనాథు సకంచునూటకన్
స్థిరమతినందియుండుమిల దీనునిసూనుని మోముఁజూచుచున్.

...:—తారా! నీవుజ్ఞానివి. ప్రాణి తనకర్మవాసనఁబట్టి తానుచేయు మంచిచెడ్డలకుఁగలుగు సుఖదుఃఖముల ననుభవించుననెడువార్త నీకుఁదెలియదా? తన కర్మముచే, నీ నాథుఁడు హతుఁడయ్యెనుగాని సుగ్రీవునిచేతఁగాదు. దేహము నీటిబుగ్గవంటిదికదా? నీ విలాపముఁజూచి నీ కొమారుఁడంగదుడు దుఃఖించుచున్నవాఁడు. తారా! నీవు పండితురాలవు. పృథివ్యాది భూతముల సంయోగ వియోగములు సతములుకావని నీవెఱుఁగుదువు. వాలి యిపుడు కాలధర్మమునొందెను. ఈ వాలి తత్త్వార్థముల నెఱిఁగినవాఁడు. ధర్మపరాయణుఁడు. పుణ్యాత్ముండుత్తమలోకమును బొందినాడు. ఇతనింగూర్చి దుఃఖించుట యుచితముగాదు. నీ కొమారుని విషయమున దైవసమానుఁడగు రాముని వేఁడికొనుము. నీ నాథునకుఁగాఁదగిన యపరక్రియ నంగదునిచేఁ జేయింపుము.

తార:—కపిసత్తమా! ఈ నాథుని వియోగమున నాకెట్టియుఁ దోఁపదు. అంగదునిఁ గాపాడుభారము పినతండ్రియగు యీ సుగ్రీవునిదికాని నాదిగాదు. తండ్రి వెనుక పినతండ్రియే తండ్రి; వాలి పరుండియున్న యీ శయనమే నాకును శయనము. ఇంతకన్న మఱేదియు లేదు.

వాలి:—కన్నులుతెఱచి (ఎదుటనున్న సుగ్రీవునిం జూచి) సుగ్రీవా! నిన్ను వెడలఁ గొట్టి నీభార్య నపహరించి పాపముఁ జేసితిని. ఆ విషయమున నా దోషమెంచవలదు. దైవవశమున నాబుద్ధికిఁ గలిగిన మోహమునన్ను లాగి యిట్టి యకృత్యమును నాచేఁ జేయించినదని తెలియుము. దైవవిధానంబు తప్పదుగదా? ఇఁకనీవు వానరరాజ్యము పరిపాలింపుము. ఈ యంగదుఁడు గారాముగాఁ బెంపఁబడిన వాఁడుగాన కష్టపడజాలఁడు, వీఁడు నాకుఁ బ్రాణముకన్న నెక్కుడు. వీనిని నీకన్నకొడుకుగఁ జూచికొనుము. దైవసమానుఁడగు రాముని కార్యము నెఱవేర్పుము. నా తండ్రియగు దేవేంద్రుండొసంగిన దివ్యకాంచనమాలఁ గైకొనుము. (అంగదునిఁ జూచి) కుమారా! అంగదా! నేనుపోయెదను. ఇఁకనీ రక్షకుఁడు నీ పినతండ్రి దేశకాలముల నెఱింగి ప్రియాప్రియములు గుర్తెఱింగి నడచికొనుము.

తార:—(రాముని జూచి) రామా! నీ వప్రమేయుఁడవు. జితేంద్రియుఁడవు. ధర్మాత్ముఁడవు. దుష్టసంహారార్థము మానవశరీరంబెత్తితివి. నీవే బాణమున నాపతినిఁ జంపితివో యదే బాణమున నన్నుఁ జంపుము. కరుణాత్ముఁడవుగమ్ము. స్త్రీవధ దోషమని తలంతువేమో యదినాకు సంబంధింపదు. వాలియాత్మనయే నేను. వాలినిఁ జంపిన పాపము నను జంపిన పుణ్యము దొలఁగును.

సీ॥ తగునె నీవటు డాఁగి తరుచరునిఁ జంపఁ
బాడియే? యిది నీకుఁ బాపమయ్యె!
అగునె యాయార్యమ వంశాబ్ధిసోముఁడై
కోఁతినిఁ జంపుట? కొలనుగాదె?
పాడియే యిది నీకుఁ? బాపకృత్యముగాదె?
పార్థివధర్మమే! పరమె! కాంచ?

అగునె? ధర్మాధర్మమరయవేర? గురుశిక్ష
మఱచితే? యిది నీకు మాన్యవిధియె?
గీ॥ సతివియోగంబు పతికిని పతివియోగ
మతివలకునుండు సమముగా ననెదు మర్మ
మెఱుఁగఁజాలవె? వన్నిటు చెఱుపనగునె?
భవ్యమేయిట్టి పని రామభద్ర నీకు.

రాముడు:—వీరపత్నీ! ఇట్టి విరుద్ధబుద్ధి నీకుఁదగునా? సుఖదుఃఖయోగములు ప్రకృతిజన్యములు. నీకొక కొమారుఁడు గలఁడు. వానిపై జాలియైనఁ బూని దుఃఖింపకు. నీ సుతునకు యువరాజ్యంబు సుగ్రీవుండిచ్చును. నిన్నన్ని విధముల రక్షించును. నీ పతికిఁ గాదగిన కార్యములు కానిమ్ము దుఃఖమున ప్రయోజనమ్ములేదు. (సుగ్రీవునిఁ జూచి) సుగ్రీవా! ఆలస్యంబేల. నీయన్నకుఁ జేయఁదగిన యౌర్ధ్వదేహిక క్రియలన్నియు నెరవేర్పుము. నేనీఋతు వ్రతముఁ బూని పట్టణముఁజొరరాదు కావున నీవీయుశుచిదినములు దాఁటి పట్టాభిషిక్తుఁడవుగమ్ము. ఈ వర్షఋతువు గడచినవెంటనే నీ సేనను సీతాన్వేషణమునకుఁ బంపుము. నేనీయడవిని నివసించియుండెద.

సుగ్రీవు:—స్వామీ! తమ సేవానుసేవకుఁడను. తమ దాసుఁడను. తమవాక్యము వేదవాక్యముగ నమ్మి వర్తించెద.

రాముడు:—మంచిది, యటునేయుము.

(నిష్క్రమణము.)

తురీయరంగము.

సుగ్రీవాంజనేయ - రామలక్ష్మణులు.

సుగ్రీవుడు:—(రామలక్ష్మణులకు నమస్కరించి) మహానుభావా! వర్షాకాలము వెడలెను. సీతాదేవిని వెదకుటకు నా యాప్తుఁడగు వినతునిసేననిచ్చి తూర్పుదిక్కునకుఁ బంపినాను. సుషేణుఁడు మొదలగు వానరులఁ బశ్చిమమునకు

పంపినాను. శతబలిమొదలగు కపివరుల నుత్తరదిశకుఁ బంపినాను. సు
షేణబలుని నాంజనేయుని, రావణుఁడున్న దక్షిణదిక్కునకుఁ బంప నాజ్ఞ
యిచ్చినాను. వీనింగూడి యంగద, నీల, సుషేణబల జాంబవంతాదులను బం
పయత్నించినాను. తమయానతి మఱియేద్దియో తెలుపవలెను.

రాముఁడు:—కపిశ్రేష్ఠా! ఈ యానవాలును గైకొనుము. సీత నిన్నుగుఱించి సంశయ
మొఁగాని, భయముఁగాని నొందకయుండునటుల నీయుంగరమా దేవి
కినిమ్ము. వీరాధివీరా! నీ యుత్సాహము, బలము, పరాక్రమము సమానముని
నేఁదెలియుదును. నీ వలని కార్యసిద్ధియగునని నామనంబు దెలుపుచున్నది.
ఆలస్యంబునకుఁ గాలంబులేదు. కార్యసిద్ధి నొనర్చికొని త్వరలోఁ రమ్ము.
ఒకవేళ దైవయోగంబున నాదుష్టాసురునిఁ గంటివేని వానింగూడి నా మాట
లుగాఁ దెలుపవలసిన మాటలు గొన్ని వినుము.

సీ॥ బ్రహ్మకులంబునఁబుట్టి బ్రహ్మజ్ఞుఁడై
పరదారహరణేచ్ఛ పాపమనుమ
రామునిశరవహ్ని రాఁజకమున్నె, యా
భామనువిడి భువిఁబ్రదుకుమనుమ
కామహాస్త్రకృపాణ ధూమకేతువులంక
కాలాగ్నిఁబలెనంటి కాల్చుననుమ
వాగ్వరవరబల దిగ్విజయంబులు
కల్లకావిపుడవి చెల్లవనుమ
గీ॥ వాలమునఁనిన్నుఁజుట్టుచు వార్ధులెల్ల
సంచరించినవాలినిఁ జంపెననుమ
యింకయుసమయానుకూలమౌ మాటలెల్ల
పలుకుమా, దైత్యమౌలను భయమువదలి.

ఆంజనే:—మహానుభావా! నా తల్లి సీత, లోకమాత, శారీరావయవ సౌందర్యాది

లక్షణంబులు, నాకుందెలియవే? నేనాతల్లిని గుర్తించుటెటులు? కావున నాకే
విధానటులుండునది సాకించుక తెలుపుము.

రామ.-సీ॥ రాజబింబము బింబరాజమునగు నౌర
మోముపసలరివి ముదితమోవి
మదమగజము, మృగమదమునునదలించు,
మెలఁతకన్గవఠీవి మేనితావి
గంధనాగమునాగ గంధమునుంగేరు,
నారియానముతీరునాతియారు
ఘనచక్రములఁచక్రఘనతలఁ బోఁదోలు,
సతిజఘనంపుఁబెంపు స్తనముసొంపు
గీ॥ బార్యచంపక సుమనాస, చంద్రహాస
కంబుకంధర, కాలాహికంధచికుర,
సరసలావణ్య తారుణ్యసారసాంగి
మృదులపదకంజరంజిత; మెలఁత; సీత.

ఆంజనే:—మహానుభావా! వందనంబు లర్పించెద. అనుగ్రహింపుము. పోయివచ్చెద.

సుగ్రీ:— అనుబంధము 14.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

ఆంజనేయుడు సముద్రము దాటును.

(నిష్క్రమణము)

తృతీయరంగము.

(కోటవాకిలి - లంకిణి - ఆంజనేయులు.)

ఆంజనేయులు:—ఏమి యీకోటవైభవము. శతయోజన సముద్రంబు దాఁటిన నా

శు నీకోట దాఁటుట దుస్సాధ్యమైనదియే? యీకోటబ్రవేశించుటకు సదుపాయం బొక్కటియే. ఈకవాటంబును బ్రద్దలగు నటుల నా ముష్టిచేఁగొట్టి వివృతద్వారంబు నబ్రవేశించెద. (అనుచుకవాటము నుగన్నును. అప్పుడులంకిణియను స్త్రీ ఘోరాకారమున నెదుటఁబడి)

లంకి:—ఓరీ- మర్కటాధమా- అద్భుతంబుగ నెచ్చటినుండి యిచ్చటికివచ్చితివి? అవా ర్యభుజబల శాలియగు రావణుఁడేలెడు మహానగరమిది. నీబొందెలోఁ బ్రాణం బులుండఁగనే నాకునీవార్తఁ దెలుపుము. నన్నుల్లంఘించి యెటుపోఁగలవు?

అంజనే:—ఓసీరాక్షసీ! క్రూరవచనంబులనన్నుఁ దెలిపించెదవా? అగాధనీరధిని లంఘించిన వానికినిన్నుల్లంఘించుట యెంతపని? నాత్రోవకు నడ్డముగ నిలిచెద వా? నాపాదములనిన్నుఁ ద్రొక్కెద. ప్రారంభమునసీవెవతెవైనది దెలుపుము.

లంకి:—ఓరీ- వానరాధమా; సమస్తానిమిష కంటకుండగు దశాస్యుని యాజ్ఞఁదల మాని కంఖుగధరించి యీపురము గాచుదానను. ననుఁగానకుండ నెవ్వరికిని బోరంగ రాని నీపీపురంబును నెటుకొరసాహసించితివి? నిన్నిపుడే సంహరించెద.

అంజనే:—ఓసీనరాక్షసీ! ఈనగరంబునంగల విచిత్రవస్త్రములు, నవీనవనోపవనప్ర కాండములు, నైతైసగోపురములును, విశాలములగు గృహకూటములును మ ణిహర్మ్యసౌధములును, వాపీకూపములును, దరులును, రాజగృహంబులు ను, గనులవిందుగఁ జూడవచ్చినవాఁడను.

లంకి:—ఓరీ! యుద్ధమున ననుఁగెలువక నీపీపురము జొరసలవిగాదు.

అంజనే:—రాక్షసీ! అడచివడకుము. నేనీనగరంబుఁ జూడనిచ్ఛయించినవాఁడను. ఇదే మార్గమున నే మరలివత్తును. (అనుచు ముందరికిఁగాలిడును)

లంకిణీ:—ఓరీ! అల్పకపీ! నే వలదనినను ముందరికిఁగాలిడెదవా? యిదిగోనిన్నుఁబట్టి చీల్చెద.

లంకిణి:-ఓII అడుగిడకు నిలువునిలువుము

అంజ:— చెడుగానీపడచి పడకు చెడుగగునీకుఁజ

లంకి:— నుడులుడుగుమపడిపోష్మూ

అంజ:— జడమతి నీకడిమి నడఁతుజడియకనిపుడే.

శ్రీ

లంకాదహనము.

తృతీయాంకము - ప్రథమరంగము.

జాంబవంత- అంగద- అంజనేయులు- గజుఁడు- గవాక్షుఁడు- గవయుఁడు- శరభుఁడు- గంధమాదనుఁడు- మైందుఁడు- ద్వివిదుఁడు- సుషేణుఁడు- మొదలగు కపిసైన్యములు.

అంగద:—కపివరులారా! ఈవిస్తార సముద్రము మీకందఱుఁ గంటిరియా? ఇదిశత యోజనముల పరిపిగలదు. ఇంతటిసముద్రమును లంఘించు మహాతేజుఁడెవ్వఁ డో నాకుఁదెలియకయున్నది. ఏ మహావీరుని మహిమచే మనము మరల, మనభార్యపుత్రాదులనుఁ జూడగలమో నేనెఱుఁగక యున్నాను. [అందఱును మౌనము వహించియూరకయుందురు.] కపివరులారా! మీకందఱును బలవం తులలో నెల్లమేలు బంతులరు. దృఢపరాక్రమశాలురు మీరిటుమౌనము వ హించుటకుఁ గారణంబేమి? సుగ్రీవాజ్ఞకు భంగముగ నెలదినములు గడువు మీఱితిమి దానికినే భీతిల్లి ప్రాయోప వేశంబునకుఁ బ్రారంభించితిని. ఆ సాహసము నుండి నన్నుమీరు మరలించితిరి. అయ్యో; నాఁడే స్వయం ప్రభామాయా బలమున మడిసియుండిన యెంత క్షేమముగ నుండెను. కష్టపడియూ మహాతపస్విని మహిమచే, బిలమునుండి వెలివ డితిమి. సంపాతి యనుగ్రహమున సీతాదేవి యునికిపట్టుఁ దెలిసితిమి. అయ్యో: ఈ సముద్రము దాఁటలేక మనము వందురుచున్నాము. ముందు గతినాకెద్దియుఁదోఁపక యున్నది.

గజ:— యువరాజా! అంగదా నేనువది యోజనముల దూరము దాఁటఁగలను. అంతకు మీఁతిననావశము గాదు. కావున నే మౌనము వహించితిని.

గవాక్ష:— మహాప్రభూ! నేనిరువది యోజనములు లంఘింపఁగలను. అంతకంటె దవ్వునావలనఁగాదు.

గవయుడు:— వానరపతీ! నేను ముప్పది యోజనము లెగురఁగలను.

శరభుడు:— వానరతిలకా! నేను నలుబది యోజనములు కష్టపడి దాఁటగలను.

గంధమాదన:— కపిసత్తమా! నే నేఁబది యోజనములు లంఘించుటకు సందియము లేదు.

మైందుడు:— వనచరాగ్రణీ! నేను అరువది యోజనములు లంఘింప నుత్సాహింతును.

ద్వివిదుడు:— అంగదప్రభూ! నే డెబ్బది యోజనములు దాఁటఁగలను.

సుషేణు:— వానరపతీ! నే నెనుబది యోజనములు దాఁట సాహసింతును.

జాంబవంతు:— వానరులారా! పూర్వము నాకును లంఘించుట యందు పరాక్రమముండి నది. ఇప్పుడో వయసు పూర్ణముగా ముదిరి ముసలివాఁడనైతిని. అయినను రామకార్య సాధనకై తొంబది యోజనములు లంఘింపఁగలనని నామన ముత్సహించుచున్నది. ఈ నా ప్రయత్నము చాలదు.

అంగదుడు:— వానరయోధులారా! ఇఁక నా శక్తి నేఁ జెప్పెదను వినుఁడు. నే నూఱు యోజనములను దాఁటిపోఁగలను గాని మరలి వచ్చుటకు నా శక్తి యుండునో లేదో నిశ్చయముగఁ జెప్పఁజాలను.

జాంబవం:— అంగదా! లంఘనమందు నీ శక్తి యసదృశము. నూఱు యోజనములే కాదు వేయి యోజనము లైనను లంఘింప నీవు సమర్థుఁడవు. మా యెల్లరకు నీవు స్వామివి. భృత్యులకు స్వామి యాజ్ఞాపించుటయు, భృత్యులు నడచు కొనుటయు స్వామిభృత్యన్యాయముగ నున్నది. భృత్యులు స్వామిచేఁ బనిగొనుట యుక్తముగాదు. పరంతపా! నిన్ను రక్షింప మేమందఱము కంకణబద్ధులమై యుండవలెను. నీవు రత్నవస్తువు. వృక్షంబునకు వేరు వలె నీవు మూలభూతుఁడవు.

అంగదుడు:— జాంబవంతా! కార్యసాధనకు మీరును వెడలక నేనును బోవక విడిచి నచో మరల మన మందఱము ప్రాయోపవేశమును జేయవలసిన వారమే కదా? దీనిం దప్పింప వేఱొక యుపాయంబు నీవరయవలయును గాని నా కెద్దియుఁ దోఁపక యున్నది.

జాంబ:— (ఆంజనేయులఁ జూచి) వానరలోకహితా? సర్వశాస్త్రవిశారదా! ఏకాంతస్థలమున మౌనము నూని కూర్చుంటి వేల?

ఆంజనే:— సుహృద్వరా! నా బలము నేఁ దెలియక, వ్యర్థభాషలకు దిగక మౌనము వహించుట మేలని యున్నవాఁడను.

జాంబ. ఉ॥ వేగమునందు నీ జనకు వేగము మెచ్చవు శక్తినందు మో
యాగుహు మెచ్చకుందువు దినాధిపు మెచ్చవు తేజమందు వా
గ్భోగిని వాక్యసంపదలఁ బోనడఁగింతువు, నీకశక్యమే
సాగరలంఘనమ్ము? కనఁజాలవు నీబలమింపు మారుతీ.

పరంతపా! నీవు తేజమునను బలమునను వాలిసుగ్రీవ రామలక్ష్మణులకు సమానుఁడవు. జనపరాక్రమంబుల సుపర్ణునిఁబోలెదవు. నీకుంగల బలమును బుద్ధియును, తేజమును, ధైర్యమును, మఱియే భూతములయందు కాన రాదు. మునిశాపవశంబున నిన్ను నీ వెఱుఁగకయున్నావు. పుంజికయను నప్సరస్త్రీ, శాపవశంబునఁ గుంజరుఁడను వానరునకుఁ గూఁతురై యంజన యను నామంబున నీమాత గాంచెను. అంజన సర్వాంగసుందరియై మానవ స్త్రీ రూపము ధరించి యుండినపుడు వాయువామెం గూడ నంజనాదేవి వానరతిలక నిన్ను గనెను. నీవు పుట్టినతోడనే యుదయించు సూర్యునిఁ జూచి పండని తలంచి దానిం బట్ట గగనంబున కెగిరితివి. ఇంద్రుఁడు నీపైన వజ్రాయుధము ప్రయోగించెను. ఆ దినీ యొడవ హనువు తెగులుటచే నదివిఱిగెను కావుననే నీకు హనుమంతుఁడని నామంబు గలిగెను. ఇంద్రుఁడు నీయెడఁ గొనర్చిన శిక్షకు నీతండ్రి వాయువు కోపించి ప్రపంచంబున వీవకయుండెను. అపుడు సమస్త దైవములు నీతల్లి నీకు వరంబులొసంగిరి. నీకు స్వేచ్ఛామరణంబుఁ గల్గునట్లింద్రుఁడు వరంబిచ్చెను. తేజంబున నీవు వాయుసమానుఁడవే గాక లంఘించుట యందును వానిఁబోలెదవు. ఈ కాలమందు మాలో నెల్ల శక్తిగలవాఁడవు నీవేను వానరసింహా! నీ పరాక్రమముఁ గన్నులారఁ జూడఁగోరి వానరులెల్లరుఁ గాచియున్నారు. ఈ సాహసకార్యంబునకు విజృంభింపుము.

ఆంజనే:— జాంబవంతా! నీవు త్రిలోకవార్తలు దెలిసిన జ్ఞానివి, మునుల శాపంబున నా బలము నేఁ దెలియక యుంటిని. వాయుపుత్రకుమారుఁడను నేను గావున

యీనూఱు యోజనములేగాదు. పదివేలయోజనములయినం దాంట గలను. ఇపుడేయకార్యంబునకు హుంకరించెద. శ్రీరామానుగ్రహంబున నిపుణినొనర్చెద. సెలవిందు.

జాంబ:—వీరాగ్రణీ! కేసరిపుత్రా! వాయుకుమారా! హనుమంతా! సమస్తవానరులనుః ఖమువొగొట్టితివి. మహాఋషుల అనుగ్రహమున సముద్రమును దాంటుము. నీ మంగళముగోరుచుం గపులందఱు నిచటనే నిలిచియుందుము.

ఆంజ.—

అనుబంధము 15.

(నిష్క్రమము)

ఆంజనే:—రాక్షసీ! నీవు స్త్రీవి కావున నినుఁజంపఁజాలక యూరకయుంటిని. ఇపుడు నీవై పైఁబడి నన్ను చెనకితివి. ఇదిగో పిడుగుపడులాగున నీ శరీరముపై నా పిడికిటఁ బొడిచెద.

అనుబంధము 16.

రాక్షసి:—(హా.యనిక్రిందఁబడిలేచి) కపివర్యా! ననుఁజంపకుము. కృపచేరక్షింపుము. నీచే నిర్జితనైతిని. మున్ను వనజాసనుండొకానొక సమయంబున నన్నుఁ గరుణించి యేనాఁడొక వానరుఁడువచ్చి నిన్నునిర్జించునో యానాఁడే యీ లంకానగరమునకుఁ జేటువచ్చునని పలికెను. ఆపలుకను నేటికి సత్యంబయ్యె నీదు దర్పమున ఘోరరాక్షసులందఱుఁ గూలఁగలరు.సమరమున పంక్తికంఠుఁడు చావఁగలఁడు.నీవుజనకజను, వెదుకవచ్చిన రామునిదూతవని నేనిపుడు తెలిసికొంటిని. నీకువందనంబులిడెద. లంకనీకుఁ బ్రవేశింపుము.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

అనుబంధము 17.

ఆంజనే:—ఆహా! సీత, జగన్మాత! ఎందువెదకినను గానరాదు. అయ్యో! లంకాధిదేవతా జయంబుచే సీతాన్వేషణ సహకారిణి కీర్తి నాపాలివునని తలంచితి నిష్ఫలమయ్యె. సీతాసందర్శన రహితుఁడనై నేనిపుడేమిసేయుదు? జానకినిఁ

గానక నేనుమరలితినేని వానరులెల్లరు మేనులు విడుతురు. నేనిచ్చటనే జత్తునంటినా జానకి వార్తఁదెలియక రామలక్ష్మణులు దుఃఖించిచత్తురు. నే నగ్నిఁబ్రవేశించి మేనుబాయుదునంటినాయది పాపకార్యంబు. బ్రదికియున్న శుభములుబడయవచ్చునని పెద్దలాడిరిగదా! కావున ప్రాణంబులు ధరించెద. ముచ్చిలి మత్సరబుద్ధిని నీరాక్షసాధముఁడు వైదేహినిఁ దెచ్చెనుగదా? వానిఁ బట్టి వధించిపుచ్చెద. లేదా, వానింబట్టి రామునివద్దకుఁ గొనిపోయి పశుపతికి పశువు బలియిచ్చినరీతి, రామునకుఁ విశుతోపహారంబునిచ్చెద. ఆహా! ఈ తలంపులేల? మరల నీ లంకను నిశ్శంకముగ వెదకెద. ఈ వనము వివిధఫలవృక్ష సంగతిచే సొంపుగులుకుచున్నది. దూరంబున మహోద్యానంబు నయనాభిరామంబై యున్నది. రాక్షసులుఁ గాననటుల అందుఁ బ్రవేశించి సీతను వెదకెద. రాక్షసులెవరేని నడ్డుపడిన వారిని సంహరించెద. దిశాధిపతులకందఱికిఁ ద్రికరణశుద్ధిగ వందనంబొనర్చెద. రాముని, సుగుణాభిరాముని డెందంబునఁనిలిపి యహోరాత్రములు స్మరించుచుండెద. చంద్ర సూర్యులారా! దిశాధిపతులారా! మునీంద్రులారా! సిద్ధ సాధ్య కిన్నర గరుడోరగాది భూతపతులారా! మీరందఱు మదీయాభిమతంబు సిద్ధింపఁజేయుదురని ప్రార్థించెద. (అనుచు ముందరికింబోయి) ఆహా! ఈ వసంత సమయాంకురిత పల్లవిత కుసుమిత ఫలిత లలిత విభ్రాజిత తరువ్రాతంబు కన్నులకు విందుగనున్నది. మయూర శుకశారికామధుకర, మధురగానంబు మనోహ్లాదంబుగనున్నది. క్రూరరాక్షస రక్షితంబైన యీ యుపవనంబు నేఁజొచ్చి జానకి నన్వేషించెద. (అనుచు ముందరికి రెండడుగులునడచి) ఆ దూరంబున నగపడెడు శింశుపావృక్ష సంజాతంబు గగనము చుంబించురీతి నెత్తుగ బెఱిగెనది. దానినెక్కి నలుదిక్కులం గలయం జూచెద. ఈ యుద్యానవనంబునందెల్ల నిది మిక్కిలి మనోహరమైన ప్రదేశంబుగనున్నది. ఉద్యానవనవిహారంబున సీతసదాకాలంబుఁ బ్రొద్దు బుచ్చుచుండునని రాములు బలికియుండిరి. కావున నిందెందైనను—నా మహామాత యున్నదియేమో చూచెద. (అనుచుఁగొంచెము ముందరికి జరిగి) ఆహా దూరంబున తప్తకాంచన వితర్దికా శోభితంబును ప్రవాళ వినిర్మిత సోపానంబును, కాంచన స్తంభ సహస్రనిర్మితంబును, వివిధప్రాకార సౌధా

వృక్షంబునుగల యొక ప్రాసాదంబు కన్పట్టుచుఁ గనబడుచున్నది. ఆ ప్రాసాద మణిమయ వేదికాతలంబున నెవతెయో యొక స్త్రీ చూపట్టుచున్నది. శుక్లపక్షాది చంద్రరేఖయుంబోలె, ధూమజాలావృత పావక శిఖయై వడెఁ, బద్ధనిగళ నొప్పారు నా మానిని యెవరుండును? (ఇంచుక సమీపించి) కట్టా! ఈ సుందరాంగి మలినవస్త్రముగట్టినది. పాంశు పరిమార్జిత శరీరమున బ్రజ్వలించుచున్నది. వదనకంజము నూర్పులచే వాడఁజేయుచున్నది. నయనంబుల నశ్రులు గార్చుచున్నది. శ్వాన మధ్యమున జిక్కిన లేడిబలె దైత్యకాంతల మధ్య గృశించుచున్నది. కుజగ్రహపీడితయైన రోహిణీసతిక్రియఁ జెలువుదక్కినది. ఏకవస్త్రగనున్నది. అంగాంగ సౌందర్యంబు రాములచే నిరూపింపఁబడినరీతిగనున్నది. తీవ్రదుఃఖాభిభూతయై వాడువారిన మల్లికావల్లికగిది వాడుచున్నది. అనిలహతలతబలె నడలుచున్నది. భుజగసతిభంగి నూర్పులు విడుచుచున్నది. మిథ్యాపవాదంబున నశించిన కీర్తిరీతి, సకలుషయైన బుద్ధిమాడ్కిఁ గాలిమేఘ పరివృతయైన చంద్రప్రభభంగి, చంద్రుఁడులేని రాత్రిరీతి, జంటబాసినజక్కవచెలిభంగి, సూర్యుఁడులేని దినముబలెఁ గుందుచున్నది. (మరల కొంచెము సమీపించి)

సీత:- హారామా. హారామా.

అనుబంధము 18.

ఉ॥ రా రఘురామ రాక్షసవిరామ విశాలయశోభిరామ రా
రా, రవివంశధామ మధురాక్షర పావననామ రావదే
రా, రణరంగభీమ సువిరాజితసుందరకామ ప్రోవఁగా
రార, త్రిలోకధామ సతిరక్షణ నీకదినిండు భారమా.

ఆంజనే:— అయ్యో! ఈ భువనసుందరి నాథుని విరహసంతాప ప్రణష్టయై "హారామా హారామా" యనియఱచుచున్నది. ఎంతటిఘనునికైనను విధిదురత్యయంబుగదా?

సీ॥ ఏరమామణి ధరనారీ మణిగఁ బుట్టె
జనకుతపః ఫలజాతయగుచు

ఏ దేవి నిక్కగోరి యాదేవదేవుఁడు
గౌరీధవునివింటి కడిమిఁద్రుంచె
ఏ రామ నరయుచు నారాముఁడడవుల,
నిడుములఁబడుచుండు జడునిభంగి
ఏ వాలుగంటికై వాలిని నొక్కకోల,
నేలఁగూలిచె నవలీలగాను

గీ॥ ఏసతికిఁగాను రఘురాముఁడేఁపుమాపె
ఖరవిరాధవిరోధరాక్షసులనెల్ల
నామహాదేవి పతిహితయవనిజాత
సీతఁగంటినిఁ ద్రిభువనమాతఁ నిందు.

అహా! అనీచచరితుఁడు రావణుఁడీచకోరాక్షినిఁదెచ్చి యింతగ నేఁచుచున్నవాఁడే?

ఉ॥ ఆజిని శత్రురాజఁదెగటార్చిన యాజికి ముద్దుకోడలై
యాజనకాధినేతకు సుఖాస్పదయైన, యసుంగుఁగూఁతురై
యా, జముఁడడ్డగించినను నంజని శ్రీరఘురాముదారనై
యాజరతాసురాహులకునీఁగెడు బాల్యదెఁబ్రాణవాయువుల్

(అనుచు దూరంబునుండి సీతకు మానసాభివందనంబొనర్చి సమీపింప నుత్సహించుచుండ, రావణుఁడు దాసీజన పరివేష్టుఁడై ప్రవేశించును. ఆంజనేయులు రావణుని దవ్వునఁజూచి) (స్వగ) ఆహా! వీఁడు రాక్షసవతంసుఁడగు దశకంధరుఁడుగాఁబోలు. మనోజశాత శరవంచితుఁడై యిటువచ్చుచున్నవాఁడు. ఈ పరమపతివ్రత నా దురాత్ముఁడేమి దురుకులాడునోమఱుఁగుననుండి వినియెద. (రావణుఁడు సీతను సమీపించి)

రావ:— అనుబంధము 19.

రావణ:—సీతా! కల్యాణగుణసమేతా! సముద్రమున [illegible] భిన్నమైన నావపగిది యేలవ్యసనముచే జలించుచున్నావు? భూతలపతితమైన వనస్పతి శాఖలాగున నేలవాలుచున్నావు? ధూమకేతు గ్రహంబుచే, ధూష్యమానమైన రోహిణీకరణినిల నవియుచున్నావు? పతిశోకాతురత శుష్కించుచు సంస్కారహీనవై, సౌకుమార్యంబు విడుచుచు నుపవాసకృశాంగివై దూలుచు, నిరానందవై, చింతించుచున్నావేల?

ఉ॥ సారసగంధి, నన్నుఁగని, చారుపయోధరచక్రయుగ్మముం
జీరచెఱంగుచే నదిమి చిక్కులఁబెట్టెదవేల? యంగముల్
వారిజనేత్రభీతిలుచు, వావిరిదాఁచెద వేల? దేహశృం
గారము నేఁగనద్దగన? కాంతరొ, యాననమెత్తి చూడుమా.

మానినీమణీ! నన్నుఁజూచి భీతిల్లెదవేల? అంగములు దాఁచుకొనియెదవేల? భామా! నా యసమాన భుజాబలమునకు నీ త్రిజగంబున నెవ్వఁడుగాని యీడు లేఁడు. తన్వీ! పరభామల బల్మినిబట్టి పరిభవించుట, దనుజులకు స్వధర్మమైనను, నీ యనుమతి లేక, నినుబొందిన సుఖంబు లేదని వదలితి. చెలీ! ననుఁజేరి యానందంబున నుండుము. హరిణాయతాక్షీ! మలినాంబరములు నీకేల? మణిమయాంబరములిచ్చెద. మృష్టాన్నములుండ నుపవాసంబుల నేల గ్రహించెదవు? పుష్పమయ శయ్యలుండ ధరణీతల్పంబు నీకుఁదగునా?

ఉ॥ తోయజలోచనా, వినవె, దుఃఖము మానవె, మోదమూనవే
కాయజుబిక్కటారి, విను, కామినిఁగా ననుఁగూడితేని నీ
శ్రీయు, సుఖంబులుం జెలువు సిద్ధము వృద్ధినిఁబొందు నమ్మవే
చేయుదు నా సతీమణుల జ్యేష్ఠఁగ నిన్నుఁ ద్రిలోకపూజ్యగన్.

జవ్వనీ! సుఖాస్పదమగు యౌవనము కడతెగిన వెనుక మరలవచ్చునే? ప్రవాహము సాగి సముద్రము జేరిన వెనుక మరలవచ్చునే? సౌందర్యవయశ్శాలినియగు నినుఁజూచి, యే మానవుఁడు, మానసమున చలింపక యుండును? సరసిజాననా! నిన్నుఁగని సరసిజాంబకక్రియల నను నేలితివేని, నీ జననీజనకులు బంధువులు యవనీతలంబున సుఖంబున మనుదురు. కృశాంగీ! కృశవయ్యెదను, నసల,

కృశాంగివయ్యెను, మలినవస్త్రీతయయ్యెను, నామదికి వేదనకల్గించుచున్నావు. నినుఁగని స్వదారలందు నే ననురక్తి వదలితిని.

సీత:—(ఒక తృణంబు చేకొని దానిని ముఖంబున కడ్డంబుగ నిడుకొని) దనుజపాంసనా! దశకంధరా! నామీఁదిమనసు విడువుము. నీ చిత్తంబు నీదారలందిడుము. ఖలునకు మోక్షసంసిద్ధి గలుగునే? మహాతపస్వియైన జనకరాజ సత్కులమునఁ బుట్టితి. అరిందముఁడగు దశరథునకుఁ గోడలనైతిని. దేవశ్రేష్ఠుఁడగు రామునకుఁ బత్నినైతిని. ఇట్టి పతివ్రతనైన నేను నీ మోముదిక్కునైనఁ జూడనగునా? నీ సతి నీచేనెటు రక్షితయగునో నేనును నాపతిచే రక్షితను. పతివ్రతను.

మ॥ ఖల, నీచాధమ నోరుమూయుమిఁక, నోకష్టాత్మ చాలింపుమా
పలుభాషల్ పోగు రెక్కయాడకు సుమా, పాపంబు, శ్రీరాము దో
ర్బలమానంబును, నీదుమామను భవానీభర్తచాపంబునున్
దెలియం వేఁడుమ, బుద్ధిఁదెచ్చికొనుమా నిర్భాగ్య! మేలందుమా.

రావణా! కాముకుఁడు స్వకృతదోషహన్యమానుఁడు, వానిమరణమున భూతకోటి మోదమందును. సూర్యునిఁ జాయని ప్రభరీతి రాముని నాచిత్తము బాయదు. సువ్రతస్నాతుఁడగు విప్రుని విద్యవదలనిరీతి, దాశరథిని నామానసము త్యజింపదు. నీవు ధర్మజ్ఞుఁడుకఁ దలఁచితివేని, నన్నా రాముని పరమదయాళుని భక్తవత్సలుని సరసఁజేర్చి, శరణని యతనిచరణములపైఁబడుము. శరణాగతరక్షకుఁడా మహానుభావుఁడు. సువర్ణుఁడు పన్నగముబట్టి వధించి సుధనుగొనిపోయినరీతి నారాముఁడు నిన్ను వధించి నన్నుఁగొనిపోవును. సందియము వలదు. రామలక్ష్మణులులేని సమయమునఁ జౌర్యవృత్తిని ననుఁబట్టితెచ్చితివి. ఆ నృపశార్దూలముల మ్రోల రాక్షసస్యానములు నిలుచునా? ఓరీ రాక్షసాధమా! పిడుగు వృక్షమును గెడిపినరీతి నిన్నుఁ రాముఁడు గెడపును. విష్ణువు రాక్షసులనుజంపి లక్ష్మినిగొనిపోయినరీతి, నన్నుఁగొనిపోవును. దుడుకుమాటలాడకు. పొమ్మిఁకసుమా:

వణుఁడు! ఉ॥ కామినికానవే, విషయకాంక్షలుగల్గిన కాముకుండు, తా
గామితముం జలింపఁదగు కార్యము రిత్తఁగఁ బోవనిచ్చునే

కామినీయుల్లినకగలలేఁగాలునఁదన్ని నఁదిట్టుచుండినక
కాముకులక్షణంబులివి, కాదనఁబోవు నేనైజదోషముల్?

వారిజగంధీ! కామశరాహతులగు మగవారు భామలతిరస్కారవాక్యములకుఁగినియరు. నీవెన్ని దురుక్తులాడినను, నీపై నేఁ గోపింపను. మదనార్తులై యుండుచు మగువలను వేఁడినట్లెల్లను గినిసికొని మాటలాడుట కాంతలకు ధర్మము: నీవు కోపగించినట్లెల్లను నీవు ప్రియకాంక్షవని నీపైఁ గరుణ హెచ్చుచున్నది.

అ ను బ ం ధ ము 20.

సీత:— ఓరీ! విబుధవిరోధీ! నా భర్త బలరిపు సన్నిభుఁడు. నేను పతివ్రతను. మా విషయమునఁ బాపపుఁబలుకులుఁ బలికి రాక్షసకులనాశనంబరయుదువేల? రాముఁడు గంధసింధురము నీవో శశకము. ఈ తారతమ్యంబు చక్కఁగ గమనింపుము. నా విషయంబున దుర్వాక్యంబులాడితివేని నీ నాలుక చునిసిపడును. ధర్మమునకు హానియని నిన్ను శపింపనైతిని. ఓరీ! పఙ్క్తికంధరా! రామాబాణ పాథోరాశిని నీవు మునుఁగకు హెచ్చరిక.

రావణు:—సీ॥ రాముని శరవార్ధి రావణాగస్త్యునిఁ
జేరి నిల్చుట యెటు చెలువు చన్న?
గండభేరుండము కైవడి తాపసం
చాస్యంబు ద్రిమ్మింగ వనతి వశిన వె?
పర్వతములఁ గూల్చు పాకశాసనుఁడు నా
పాకశాసనుఁడయ్యె పడతి వినవె?
రాజీవబంధుఁడు రావణు గృహమున
రాజిలు దాసుఁడై రోజునతివ

గీ॥ తార్క్ష్యఁ డతివరో నాయింటి దాసుఁడయ్యె
గాననా భీతి నాకును గానరాదు

మానవాధముఁ జేరఁగానమాన్యమగునె
మానినీమణి యుడుగుమా మాటలిఁకను.

సీత:—సీ॥ రావణా వినుమిది రాముఁడు శరవార
నీరాకరములోన నిన్ను ముంచు
రావణా నినుఁబట్టి రామపంచాస్యంబు,
కరిరాజునుంబలెఁ గలఁచిచంపు
రావణా నీకాంతి రఘురామసూర్యుండు
రాజీవముం బలె వాఁచివైచు
రావణా పవి వేయు రామసుత్రాముండు
గిరులను బలె నీదు శిరములెల్ల

గీ॥ రావణా నిక్కి నీల్గకు; రామవీరుఁ
డహినిఁ బలె నిన్ను నెత్తుచు నడఁచు నేల
రావణా నీదు రోగము బోవఁజేయు
రాముఁడి వ్యౌషధము; నిక్కి రాకు మసుర.

రావణు:— మానినీ! అపగతసామ్రాజ్యుండై దారిద్ర్యంబున నవియుచున్న హీనమానవునిఁ బెద్దచేసి సర్వసంపదచే నొప్పారు నన్ను నవమానించితివి. ఇప్పుడే నిన్ను నాశంబునందించెద. [రాక్షసస్త్రీలంగని] స్త్రీపిశాచములారా! మీరెల్లరు సామభేదదానదండోపాయములన్నిఁ జూపి యీతరుణి నాకు వశగతయగునట్లొనర్పుఁడు. అటు మీరు రెండుమాసములలోఁ జేయరేని మిము సంహరించెద.

[రావణుని నిష్క్రమణము].

దుర్ముఖి:—[సీతం జూచి] తరుణి! ఈ దశకంధరుఁడు, పులస్త్యవంశముఁడు. దనుజము

ఖ్యుఁడు. విభవోజ్జ్వలుఁడు. ఇట్టిపురుషుని లలనామణి యగుటకు నీకేసం దియంబు? వానిభోగభాగినివయి సమస్తభోగంబులనుభవింపుము. భామా! ఎవ్వనిభయమున సూర్యుఁడెండఁగాయ వెఱచునో వాయువువీవనోడునో జలదంబులుతోయంబులఁ గురియుచుండునో, పావకుఁడు తన వేడిమి చూపఁజాలఁడో యట్టిబలాధికుఁడీ రావణుఁడు దేవాంగనలవదలి గంధర్వ సతులసాంగత్యంబు విగిపన్నగాంగనలసంబంధమొదలి, దైత్యభామల పొందుడిందుపఱచి మర్త్యభామినియగునిన్నుఁ బలిమాలివేఁడుకొనుచుండ నీకేలయింతటిగర్వము?

సీత:— రాక్షసమానినులారా!

ఉ॥ మానినులార, నేఁజతినిమాన సతీహితవృత్తిమాన; నా
మానసనేససంస్మరణ మానను నేఁతటిముప్పుమూడినన్
మానిని యెత్తుకేఁ బలికిమానితమైన నగంబుమేనుగా
దేని నరవాసనస్వనల దీప్తినశించునుగాదె వెంటనే.

మీరెన్ని విధములఁ దెలిపినను లోకనిందితంబగు కార్యంబు నాచిత్తంబుదూఁ రేరదు. నాభర్త రాజ్యవిహీనుఁడైననేమి, మానవుఁడైననేమి దీనుఁడైననేమి మునిస్యైననేమి నే వానికే ననురక్తనైతిని కావున వానిని మానను. శచికినింద్రునిబోలె, సువర్చలకుఁ సూర్యునిబోలె, అరుంధతికి వసిష్ఠునిబలె, సావిత్రికిఁ సత్యవంతునిభంగి రోహిణికిఁ చంద్రునిమాడ్కి, గౌరికిశంభురీతి, శ్రీపతికిఁ లక్ష్మికరణి, లోపాముద్రకుఁగలశసంభవునిమాడ్కి వాణికిబ్రహ్మరీతినాకు రాముఁడు నధుకర్తుఁడైనవాఁడు.

రాక్షసస్త్రీలు-దుర్ముఖి:—ఒసీ! వనమునజీవము విడిచిన మనుజునిపైనీకేలయింతమమత? రాక్షసవంశాధిపునకు సతివగుము. కాదేనినీక్షణంబుననిన్నుఁ బట్టిభక్షించెదము.

సీత:— అమ్మలారా! ననుభక్షించిన భక్షింపుఁడు. మీవచనములు నాకుసహ్యములు గావు (అనుచునశోకవృక్షమునుఁజూచి) అయ్యో! నేరాముని వీక్షింపనేని నొకనిమిషమైన జీవించియుండఁజాల. విరతదుఃఖంబుచే నుంటకన్నను మేను

విడుచుట మేలనినాకుండోఁచెను. (అనుచుకన్నీరు గార్చును.)

ఉ॥ తప్పితిఁబుట్టినింటికిని, దప్పితి నెట్టినయింటికిన్నహా
తప్పితిపండ కాటనికిఁ దప్పితిగౌతమితీరభూమికిన్
దప్పితిఁ బ్రాణనాథు చరణంబులఁ బావనపూర్ధరిత్రికిన్
దప్పఁగనైతిఁ బాతక విహారుణఘోరనుకోటవాటికిన్.

రాక్షసస్త్రీలు దుర్ముఖి:— ఓసీ హీనమానినీ! సామమున మేమెంతచెప్పినను నీవ్రవినవు. దానవేంద్రుని బొందనొల్లవు. కావున యిప్పుడే నిన్నుఁబట్టి మ్రింగెదము. (అనుచుమైఁబడఁబోవుచుండ).

త్రిజట:— [నిద్రలేచి] రాక్షసస్త్రీలారా! రామచంద్రుని సతినిద్రుమింపవలదు. దశరథ సుతునకు విజయము దశముఖునకుఁజేటుఁగలుగునని నాస్వప్నమందిప్పుడే యొకరో విశదంబుగఁ బలికినట్లాయెను. మానినులారా! శుక్లమాల్యములు ధరించిచారుదుకూలములు మేనఁదాల్చి నిర్మలదివికాధిరూఢుఁడై రామలక్ష్మణులిచటికివచ్చుటఁగాంచితిని. ఆ రాముఁడు సుగుణాఢ్యుఁడగు నీసతి నజాలంధించి యీదేవినింగొనియుత్తరదిశకుఁబోయినదిజూచితి. నాపెఱ్ఱిఁ రావణుఁడు తైలసముద్ధూళితుండై రక్తాంబరధారియైపానమత్తుఁడై, పుష్పకవిమానంబునుండి నేలంబడినట్లయ్యె. ఖండితశిరస్కుండునైయొక్కవనితచేతనాకర్షింపఁబడె. ఖరయుక్తంబయినరథంబారోహించి వికలంబుగనృత్యంబొనర్చుచు భ్రాంతిచిత్తుఁడుతఁ బరిభ్రమించినట్లయ్యె. రాసభంబునెక్కి దక్షిణాభిముఖుఁడైచనియె. ఉన్మత్తునింబోలె దిగంబరుండై మలపంకంబునంబడిమునింగె. రక్తాంబరధారిణియగుయొకరామ,రావణునికంఠంబున పాశంబుఁదవిలించి దక్షిణదిక్కుకీడ్చె అరీతిగనే కుంభకర్ణుండయ్యె. రామకింకరుఁడగు నొకవానరునిచే లంకభస్మీభూతంబైనట్లయ్యె. ఇట్టికలఁగంటిఁ గావున శ్రీమహంతాత్ముఁడగురాముఁడాసంగ్రామమున రావణుని జయించి యీ రామనుఁగొనిపోవును. ఇంకనునాపద గలుగును. ఈ మహాదేవికి మీరెల్లరు మ్రొక్కుఁడు. మనునెల్లఁగృపఁజూచి నిరంతరసుశీలలామగాదను.

రాక్షసస్త్రీలు:— (సీతనునమస్కరించి మారంబునకుఁజనుదురు.)

సీత:— (నిట్టూర్పువిడుచుచు) హా రామా! నేనిచ్చోట భవత్పాదాంబుజంబులు భక్తిం జింతింపుచు నీనామంబుఁ బఠించుచు, మదినిన్ను భావింపుచు నుంటిని. నీకును దయరాదయ్యె. నిక నేఁ బ్రాణత్యాగంబుఁ జేసెద. గరళమునకు కఱవులేదు. దానిం గ్రోలెద. నిశాతఖడ్గములు పెక్కులున్నవి. వానిచేఁ దలద్రుంచి కొనియెద. ఎవ్వియుఁ దొరకవేని నాకు భూషణముగ నెలయు వేణి చేనురిబెట్టుకొని జచ్చెద. ఏమిది. నావామనయనంబు జలించుచున్నది. నావామభుజంబదరుచున్నది. ఏతాదృశశుభ నిమిత్తంబులచేఁ నాకు మేలగునని తోఁచెడు.

ఆంజనేయుడు:—(క్రిందికిదిగి దూరంబునకువచ్చి)

అనుబంధము 21.

ఆ॥ ఏమృగాక్షి వెదుక, నెల్లబలీముఖు
లఖిలదిశలకరిగి రామృగాక్షిఁ బుణ్య
సాధ్వి నాదు పుణ్యవశంబునఁ
సురుచిరముగనిచటఁ జూడఁగంటి.
[ముందరికివచ్చి]

ఉ కంటినిఁ గంటిజానకినిఁ గంటినినే రఘురాముదేవినిన్
గంటినిలోకమాతనిటు, కంటిమనంబను, గంటిధన్యతన్
గంటినిఁబూర్వజన్మకృత కాంక్షితదివ్య ఫలంబు నేఁడు, నా
కంటికినిద్రబట్టు నిఁకఁగర్జము కాంతనునూఱడింపఁగన్.

మహనీయగుణుండగు నాదేవదేవుని రామవిభుని పత్నిని వీరమహా పతివ్రతను కనులారఁజూడగంటిని. ఈసుప్రతిశోకార్తయై విలపించుచున్నది. ఈ నాతల్లిని సమీపించి యాశ్వాసించెద. భయభ్రాంతాత్మయై దూలుచు పతిదర్శనమాత్మఁ గోరుచు నీ కల్యాణి నివసించినది. ఈ సతిని నభ్యంచిత సాంతస్వ వాక్యముల నాశ్వాసింపకయుంటినేని నేమగునో? ఆహా! ఈ దేవి, నే, మాయారూపమునుఁగొనిన రావణుఁడని సందియించి భీతిఁజెందునే మోగదా! [అనుచుచాటుననిలిచి] "దశరథునకు

కల్మషవర్తుఁడగు సుతుఁడు రాముఁడను పుణ్యశీలుండుండెను. అతఁడవార్య శౌర్యుఁడు. ఆశ్రితపోషణుఁడు. జనకవాక్యపరిపాలకుఁడై వనంబుఁజేరి తనసతియగుజానకిఁనిగోల్పోయెను. అనేకకోటిరాక్షసు లఁజంపెను. సుగ్రీవునకభయంబొసంగి వాలినివధించెను. ఆమహామహుని దారనన్వేషించుటకునై కపులసేనలు దశదిశలకు వెడలినారు. నేనుసంపాతిచెప్పిన సరణి నూఱుయోజనంబులంబునిధిదాఁటి లంకఁజొచ్చి పతివ్రతాతిలకంబైన యీ మహాదేవినిఁగనుఁగొంటిని.

(అశోకవృక్షంబెక్కి కూర్చుండును.)

సీత:— గీ॥ సరసమృదుపదయుత రామచరితసుధను?
జిలుకుచును రామనామంబుఁ బలుకుచుండు
రామనామము విషమను రాజ్యమందు
నెవఁడో? యెటువచ్చెనో? యేమి నెఱుఁగరాదు?

ఆహా! ఈమధురధ్వని యేపుణ్యాత్మునిదో తెలియదు? నాపతి వృత్తాంతము మృదుమధుర పదముల వర్ణించెను [అనుచునన్నిదిశలం గనుంగొని యశోకతరువునఁ గూర్చున్న యాంజనేయునింగని) అహా! ఉదయగిరిమీఁద, సూర్యునిరీతినొప్పుచున్న వీఁడెవఁడుండును కింశుకసుమకాంతి చేఁబోలుచున్నవాఁడు. (అనుచునాలోచించి) అకటా! వీఁడువానరుఁడుగానగపడెను. హా రఘూత్తమా! హా సౌమిత్రీ. నేనేమిసేయుదు? కలలోవానరుఁగంటిని. లేచివానరునిఁగంటిని. ఇందుండినాకేమిచెడుగుమూడునో? నాప్రాణనాథుండు క్షేమముగ నుండునుగదా? ఈకపివరుండు నావిభుని వర్ణించుచుండమేమో తెలియదు.

ఆంజనే:—(మెల్లఁగచెట్టుదిగివచ్చి సీతకునమస్కరించి) పతివ్రతాశిరోమణీ!
గీ॥ పన్నగస్త్రీవో కాదేని భవునిసతివో
కిన్నరాంగనవో, లేక, కీలిచెలివో
గరుడకామినివో, గాక, కమలభవయొ
ధాతయునుపతివో, దెల్పు పునీతచరిత.

పాతివ్రత్యమణీ! నీమంగళరూపంబును జూచి, మానవనాథ శేఖరుని రాముని మానిని యనినా మానసంబు తెలుపుచున్నయది. అతిమానుషమగు నీ రూపను నీ దీనతయుం జూడఁగ, నీవు రామమహిషివని దోచుచున్నది. ఇద్వార్త నిజమగు నేనిన్నేకన్యుండౌ.

సీత:— గీ॥ జనకజను నేను దశరథునకుఁ గోడ
లైనదానను, త్రిభువనజానినైన
పావనుని రాఘవుని ప్రేమపాత్రమైన
దారనై తనువిను మో యుదారచరిత.

హనుమంతుడు:—(నమస్కరించి)

శ్లో. వందే విదేహతనయా పదపుండరీకం,
కైశోరసౌరభ సమాహృతయోగిచిత్తం?
హంతుం త్రితాప ? మనిశం మునిహంససేవ్యం
సన్మానసాళి-పరి పూతపరాగ పుంజమ్.

(స్తోత్రపాఠములోనిది)

తల్లీ! పతివ్రతాశిరోమణీ! సాంగవేదము చాయని దుత్తముఁడగు నీ వల్లభుఁడు రాముఁడు కోసలాధీశ్వరుడు క్షేమముగనున్నవాఁడు నిజమిది. నీ కుశలమారసి రమ్మని దూతగ నన్ను బంపినాఁడు. అతని సోదరుఁడు లక్ష్మణుఁడు నీకు నభివందనములు దెలుపుమని పలికినాఁడు.

సీత:—(స్వగతము) ఆహా! నాఁడు మాయా సన్యాసియై రావణుఁడు నన్ను వంచించి నను దెచ్చె. నేఁడు కపివేషంబుఁ బూని నన్ను సమీపించినాఁడని సందియించెద. వీనితో మాటలాడుట తగదు. (అనుచు మరల చెట్టుక్రింద కుర్చుండును.) ఓరీ నిశాటా! ఘనతర శోకాగ్ని చేతఁ గాగి యనిశ, ముపవాసకృశనైయున్న నన్ను నీవేలయిటు మోసగించెదవు? నీవు రాక్షసుఁడవు. నీవు నిజముగ రామదూతవగుదువేని నీకు శుభంబగు గాదేని నీకు వినాశంబగుఁగాత.

ఆంజనే:—తల్లీ! నిజముగ నేను రామదూతను. పతివ్రతామణీ! ఆ దేవదేవుఁడధిక తేజస్వి. కుబేరునిమాడ్కి సంపన్నుఁడు. సమవర్తిచందాన సత్యరక్షకుఁడు.

కందర్పునిఁబోలు సుందరుఁడు. వాచస్పతిని నిరాకరించు వాగ్విలాసుఁడు. దివస్పతిని ధిక్కరించు వైభవోపేతుఁడు. శాస్త్రకోవిదుఁడు. దివ్యాస్త్రవిదుఁడు. అట్టి రాముని కపటమృగాకృతి వంచించి నిర్జరారాతి నిను ముచ్చిలి తెచ్చె. ఆ దుష్కర్మఫలంబు వాఁడు శీఘ్రముగ ననుభవించును. నేనసురుఁడఁ గాను. రామమూర్తి కింకరుఁడను.

సీత:—కపివరా! నీవెంత నిజమాడినను నేనది నమ్మఁజాల. ఆ రాముని సుగుణాభిరాముని దూతవు నీవనుటకు ప్రత్యక్ష సాక్ష్యమేమైన యున్నయెడల దానిం జూపుము.

ఆంజనే:— తల్లీ! నీవిటు సందియింతువని మున్నుమున్నుగ నా మహాదేవుండు తెలిసియుండెఁగాఁబోలు రామనామాంకితంబైన యంగుళీయకము ప్రత్యయార్థంబు నాకొసఁగినాఁడు. దీనింజూచితివేని నీమనంబున నంబడిన సందియంబును, దుస్సహ సంతాపంబును బాయును (అనుచు నంగుళీయకము నిచ్చును)

సీత:—(ఉంగరమును గంటికినొత్తికొని)

కం॥ అరిసూదను కరమున నీ
వరుదారఁగఁ గాంతిఁ గాంచినట్టిమహిమ, నుం
గరమా, పాయుచు నా చెస,
కరు వెంచి తెకరుణఁబూని యధికాదరతన్.

(నీవుమాటలాడ నష్టుఁడవైతివి.)

సీ॥ భూరిశతయోజనాయ తాంబుధిని దాఁటి
కోటవాకిండ్లు బ్రద్దలుగొట్టి - లంకఁ
జొచ్చి, నేనున్న వనికిని వచ్చి, నాథు
క్షేమమును దెల్పి, క్షేమమనఁ జేసితీవు.

ఆంజనేయా! నీ సాహసంబునకు నేనెదమెచ్చితి. అయినను రామగుణామృతకథనంబు నా వీనులకు విందుగా నుండును. గావున దానిని వినఁగోరెదను. ఆ

సుగుణాభిరాముఁడు, రాముఁడు నిన్నిచటికి బంపునపుడు నావిషయంబున నేమి బల్కెను. నాభర్త నన్నెపుడైన దలఁచుచున్నవాఁడా? నా వియోగముల కెప్పుడైన బరితపించుచున్నవాఁడా?

ఆంజనే:— తల్లీ! నీ వియోగమునుండి రాములకుఁ గలిగిన చిత్తచాంచల్యంబు విచిత్రంబుగనున్నది. సూక్ష్మముగఁ దెలిపెద వినుము.

సీ॥ అనిశమునవని జాతాయని విలపించుఁ
బలువృక్షములఁ జూచి పల్కరించు
లలిమించు నీదుసొంపులు చాలనుతియించుఁ
గంటిసీతయటంచుఁ గలవరించు
నవవల్లికలఁ గాంచు నాతినీవని యెంచు
వేఁగమె జనివానిఁ గౌఁగలించు
చిల్కపల్కులు వించుఁ జెలియపల్కులటంచుఁ
బలుమాఱునుతియించుఁ బలవరించుఁ

గీ॥ చలువగాలికి సోలుచు జలదరించు
హితులవచనములను విన నేవగించు
సరసిజాంబకు గాకలసంతపించు
సర్వదిశలనుమత్తుఁడై సంచరించు.

సీత:— అయ్యో! అట్టి దేవాధిదేవునకు నయిత మింతటి వియోగదుఃఖంబు ప్రాప్తిల్లెనా? అంజనేయా! నా రాముని, వియోగంబున పదిమాసములనుండి దుఃఖించుచు నెటులనో ప్రాణములు ధరించికొనియున్నాను.
ఇఁక రెండునెలలకు నాదుష్టాసురుని దౌష్ట్యమునకు నే వశనుగాకైతినేని, నాయసువులు నశింపజేసెదనని శపథమొనర్చెను. అయ్యో! ఆ పాపిచే నా ప్రాణంబులు బాయఁజాలను. అట్టి సమయము రాకమునుపు నాభర్త ననుఁగావఁ బోవఁడేని స్వహస్త మరణంబే కర్తవ్యంబని నా మనంబున నే నిర్ధారించినాను. అంజనేయా! నాభర్త నన్నింతటి దుర్గతికిఁ దింపఁదగునా.

ఆంజనే:— తల్లీ! వెరపకుము.

అనుబంధము 22.

ఉ॥ పాపునునీదుదుఃఖమును భానుకులాంబుధి సోముఁడింతలో
నీపురిఁజొచ్చి, రావణునినీయిలకుస్వేలిఁ జేసినీకునుక్ష
ప్రాపయియుండుఁ నమ్ముమయబద్ధముకాదిది, నమ్మవేని నా
వీఁపున నెక్కుమమ్మ నినువేగమె చేర్తును రాముసన్నిధిన్.

తల్లీ! అంతటిపనిసేయ నే సమర్థుఁడను! మాతా! పరపురుష సంటుట దోషమని సందియించెదవు కాఁబోలు. నిజము. ఈ దుష్టరాక్షసవధ యా రాముని చేజరుగుట ధర్మము. రావణుఁడు పరాక్రమ రహితుఁడై మ్రుచ్చిలి నినుఁదెచ్చినరీతి నేనుమరల నిన్నుఁదీసుకొనిపోయినచో, లోకులు నాయందును నా మహాప్రభుని రాముని యందును దుర్బలత్వం బారోపింతురు. తల్లీ! గడువుమీఱనటుల రాఘవునిఁ బిలిచికొనివచ్చి రాక్షసవధఁ గావించెద. పతివ్రతాశిరోమణీ! నిను నేను సందర్శనంబు చేసుకొనినది నిజమని తెలియులాగున నీ భర్తకుఁ జూప ప్రత్యయార్థం బెద్దియైన నొసంగుము.

సీత:— (తన శిరోరత్నంబుఁ జేతనిడుకొని.) వానరాగ్రణీ! ఇదిగో నా శిరోరత్నంబు నా ప్రాణనాథుని కెలందిడుము. నినునమ్మఁడేని గానంబున రహస్యంబుగ కాకాసురుని వధించినగాథ జానకి తెలిపెనని నాభర్తకు విన్నవింపుము. నావందనము లర్పింపుము. నా మఱఁది సుగుణజాలంబరయంజాలక నిందించిన దోషఫలంబిపు డనుభవించెదనని సౌమిత్రితో నివేదింపుము. కపివరా! సురక్షితముగ బోయిరమ్ము. రాక్షసులిట సదాకాలంబు సంచరింతురు. నినుఁజూచినచోఁ బట్టుదురు. కార్యభంగంబగునుగావున జాగరూకుఁడవై లంకవెడలుము. సమస్త దిక్పతులు నినుఁ రక్షింతురుగాక!

ఆంజనే:— (సీతకు వందనంబులర్పించి)

గీ॥ ముసలితనమెల్ల మత్స్యలవ్యసనమమ్మ
బీదతనమెల్ల జీవులపీడ తల్లి
సుతునిమరణమ్ముగాంచుట శోకమమ్మ
కష్టములనెల్ల నాకలికష్టమమ్మ.

తల్లీ! దూరప్రయాణాయాసంబున నాకలిగొన్నాను. ఈ వృక్షఫలములుగొన్ని మెసవెదను.! ఆజ్ఞయిడుము.

సీత—:కేశాగ్రణీ! ఈ వనము రాక్షసపాలితము. కావున. హెచ్చరికగలిగి చప్పుడు చేయక ఫలములుగొని సురక్షితముగఁబొమ్ము.

ఆంజనే:—[దూరంబునకుఁబోయి]

కం॥ అంచితముగఁ గీనాశుల
చాంచల్యముఁ జూపునట్టి సమయముదొరికెన్
గొంచకకొమ్మలఁ దీయుచుఁ
ద్రుంచెదయమపురికి నసురబలముల నెల్లన్.

ఇపుడు నాపని నేఁజేసెద. మర్కట సాహసంబుఁజూపెద. మాంసఖండములు తిండిపోతులబలెఁదిని, కండలుపెంచి కావలిగనుండక యీ రాక్షసాధములు నిద్రించినారు. దూరంబున నగపడు వృక్షశాఖలు ఫిరిపైఁద్రోసి వీరిని హెచ్చరించి పట్టిచంపెద. హతశేషులు గొందఱైనవారు యీ దుష్టరాక్షసాధిపునకుఁ దెలుపుదురు. వాఁడు నన్నేమిసేయునో జూచెద.

కం॥ రావణుఁడొక్కఁడైనను
రావణశతకోటి యైనరానీ పోరన్
బోరాములఁగెడపుచు నా
దీరతఁగఁబఱతు వాఁడుదిగ్భ్రమఁజెందన్.

ఈలంకాపురినాశనంబునకుఁ గారణాభూతుఁడయ్యెద (అనుచుఅశోకవనాంతరములో జొచ్చును.)

(నిష్క్రమము)

తృతీయరంగము.

అశోకవనము.

(ఆంజనేయులు - జంబుమాలి - అక్షుఁడు - ఇంద్రజిత్తు.)

జంబుమాలి:—ఓరీ మర్కటాధమా! లోకకంటకుఁడగు దశకంఠుని, పరాక్రమ మించుకేనియు నెంచక విజృంభించి యిచ్చట రాక్షసులను జంపితివియా? చైత్య ప్రాసాదంబు పడగొట్టితివియా? అశోకవనంబు భస్మంబుగావించితివియా? నీ సాహసమెంత నీ ధైర్యమెంప మర్కట చాంచల్యంబున హెచ్చినవాఁడవు నీవేను. ఇపుడే నిన్నుఁబట్టి వధించెద.

గీ. ఓరి! పిశితాశనాయేల నోరుమీఱి
కాఱుకూఁతలు కూసెదు? జేసరార
కాలుసదనమ్ముఁ జేర్చెదఁ గదనభూమిఁ
దల్లిదండ్రుల నిప్పుడేతలఁచికొనుము.

ఆంజనే:—ఓరీ పిశితాశనా! ఒకరాక్షసాధముఁడైన రావణుని బలము భట్రాజువలెఁ బొగడుచు నన్ను భీతిలఁజేయ యత్నించెదవా? ఒక రావణుఁడే గాదు. రావణ సహస్రములనైన రాముని కరుణా విశేషమున రణరంగంబునఁ జంపుదు. లంకను నగ్నిహోత్రమునకు బలియిచ్చెదను.

జంబుమాలి:—ఓరీ నొక హీనమానవుని దాసుఁడవై నీ ప్రాణములపై నిరాశగొనుట మేలుగాదు. ఇదిగో యీ బాణమున నిన్నుఁ ఖుడమింగెదెద. (అనుచు బాణము ప్రయోగించును.)

గీ. హీనమానవదాసుఁ డవైన - మర్క
టాధమానన్ను గెలువఁగ నౌనెనీకు
శలభమునకును వహ్నితో సరసమగునె?
కోఁతిచేష్టలు వదలుమూఁకూఁతలిడకు.

ఆంజనే:—ఓరీ ,రాక్షసాధమా! ఇదియేనా, నీ బాణప్రయోగ కౌశల్యము?

ఇదిగో నీ బాణమును నాహస్తముచే నఱికితిని. బుద్ధితెచ్చుకొని వేఱొక బాణంబుఁ బ్రయోగింపుము.

కం॥ కరమునఁబట్టితి నీదగు
శరవారము నెల్లఁ గనర, శక్యమె పోరన్.
గరవేలమునన్ వహ్నిని
హరియింపఁగఁ బూననగునె, యంగముకాలున్.

జంబుమాలి:—ఓరీ హీనకపీ! నీవొక హీనవానరుఁడవని తీవ్రబాణంబుఁ దొడఁగనైతిని ఈ నూతన తీక్ష్ణబాణంబున నీ శిరంబుఁ దఱిగెద. [అనుచు బాణముఁబ్రయోగించును.]

కం॥ కరవారముఁ బూనుచు నీ
శిరమున్ దఱిఁగెదను, గనరశీఘ్రంబున, నీ
ధరకున్ బలియిచ్చెద, వా
నరుఁడని వదలుదునె నిన్ను నగచరహీనా,

ఆంజనే:—ఓరీ అసురాధమా! నీ నిశితబాణంబు నాహస్తభూషిత వృక్షశాఖచేఁ బడగొట్టితిని. నీకు శస్త్రశిక్ష యలబడ్డదికాదు. శాస్త్రశిక్ష ప్రారంభమునే లేదు. గురుశిక్షఁ గఱ్ఱయుఁగవు. కావుననె, నాశిక్షకుఁగాను నన్ను సమీపించితివి. ఇదిగో నీకు బుద్ధిఁగఱపెద.

కం॥ రావణదాసా, యింకనా
లావునుబీరమ్ముఁ గాంచిలజ్జింపుమ, నీ
చావిదె వచ్చెనుగనుమా
భూవనితను జేరిసుఖముఁ బొందుమవేడ్కన్.

(అనుచుఁ జేతనుండు శాఖచే వానిఁదన్నును. జంబుమాలి విసరికొనిపోయి దూరంబునఁబడును.)

ఈ క్షుద్రరాక్షసుఁడు నాచే [illegible]. ఇవ్వార్త రావణుని కందును. ఆ దుర్మార్గుఁడు మఱియెవ్వరిని బంపునో చూచెద. అదివఱకును నీ యశోక

వనము మిగతభాగము మూలమట్టముగఁ జెఱచెద. (అనుచు సంచరించుచుండును]

(అక్షయ కుమారుని ప్రవేశము.)

అనుబంధము 23.

అక్షయ:—[ఆంజనేయునిఁజూచి] ఓరీ వనచరా! నీ వెవ్వఁడవు? నీయశోకవనంబేల జొచ్చితివి? యీ వననాశనంబేల గావించితివి?

ఆంజనే:— ఓరీ! రాక్షసబాలకా! రామునిదూతను. నేనీటురాక, యీ వననాశనంబు జేయకున్న నిన్నెటు జూచుచుంటిని.

అక్ష:—నన్నుఁజూడ నగత్యంబేమి.

ఆంజ:—కాలునిప్రోలికి నిన్నుఁబంపుటకు.

అక్ష:—కం. ఫలములమెసవినమత్తత
తలతోఁకలెఱుంగ కీవుతగునే పలుకన్
పలువా! నీపొగరున్ డించెద
గలనన్ ముందరికిరమ్ము కలఁతున్ జెఱతున్.

ఓరీ! పొగరుపోతా! మర్కటాధమా! మితిమించి మాటలాడకు. సకల దిశాధినాథులను జెఱబట్టి దాసులనుజేసిన దశకంధరుని సుతుఁడను నేను.

ఆంజ:—రాక్షసార్భకా! అటులయిన నీతండ్రిని జతచేసిఁ నిన్ను యమపట్టణంబునకుఁ బంపెద.

అక్ష:—ఓరీ! వానరహీనా! నీతో మాటలాడుట ననుబోలు మాననీయునకు ధర్మంబుగాదు. ఇదిగో యీ నాబాణంబున నీ రుధిరంబు ప్రవాహంబుగోతి పాఱంజేసి దేహంబు నేలంగెడపెద.

ఆంజ:—గీ॥ తప్పదీనాఁడుచావని తల్లికీవు
తెల్పిరావయ్యబాలకాయల్పమతిని'

పులిగుహను జొచ్చు మేకతాఁ బోలియకున్నె
హరిని నెదిరిన నిలుచునే హరిణమవని?

అసురబాలకా! నీవుసుదు నేటికి తుదియని నీతల్లికి జెప్పివచ్చితివియా? ఇప్పుడైనను బోయి తెలిపేమ్మా.

అక్ష:— క॥ కుశాయికోఁతి యేపిటు
పిల్లలతో నాడికొనక మెంపు వహింపక్
చెల్లునె యిదె నినుఁ జంపుచు
దల్లిం జేరంగఁ బోదెదను మోదమునన్.

ఓరీ! మర్కటా! నినుఁ జంపి యిలకు బలియిచ్చి మోదమున నాతల్లిం జేరెద.

ఆంజ:— ఓరీ! బాలకా! నీ తల్లిని మోదమునఁ జేరెదవో? ఖేదమునఁ జేరెదవో? కాదేని మోదఖేదములు రెండును లేనితానముఁ జేరెదవో! ఓరీ! నీకు బాణ విద్య యించుక తెలియునని నే గ్రహించితి. అయినను సంపూర్ణజ్ఞానంబు నీకుఁ బట్టుబడలేదు.

సీ॥ "అల్పవిద్యామహా గర్వి"యనెడురీతి
నిక్కినీల్గెదు బాలకా యుక్కువీడు
లక్కముక్కోటు గాల్చురా? నిక్కమెఱిఁగి
గృహముఁ జేరరనీకగు కీడువచ్చు.

"అల్పవిద్యా మహాగర్వి" యనురీతి నల్పవిద్యచే నిక్కుచున్నావు. ఇదిగో నాముష్టిఘాతంబున నినుబట్టి చీల్చెద జూడుము (అనుచు అక్షయకుమారునిం బట్టి మల్లయుద్ధంబొనర్చును. అక్షయకుమారుఁడు నేలంబడును.)

ఆహా! వీడు రావణుని, సుతుఁడేను. బాలుఁడైనను పరాక్రమవంతుఁడు. వీని బాణంబు నన్నునొప్పించెను. వీనిమరణంబువిని రావణుఁడు కోపమాకృతిఁగొని సరీతి విజృంభించి నన్నుఁ జంపవచ్చును. అప్పుడుగదా! నా పరాక్రమ మంత యుఁ బ్రకాశమయంబుఁగలుగు. (అనుచు లోపల సంచరించుచుండును)

(ఇంద్రజిత్తు ప్రవేశము.)

ఇంద్రజిత్తు:—(అచ్చట పడియున్న యక్షయుని జూచి) అయ్యో తమ్ముఁడా! అక్షయా! ఒక తుచ్ఛ మర్కటమునకు నీవు జిక్కితివియా! ప్రాణంబుల నీఁగితివియా? బాహుబలంబునను, మంత్ర నిశ్చయంబునను, నాహవై పుణ్యంబునను, శౌర్య సాహసోత్సాహంబులను బాలుఁడవైనను, భవత్సముఁడీ ధారుణి యందెవ్వఁడుండ లేదుగదా? ఇట్టివాఁడవు నీ వెటులీ మర్కటాధమునకుఁ జిక్కితివి? ఆహా! బ్రహ్మ వ్రాఁతఁ దప్పింప నాతరమా? నిను బాధించిన మర్కటమును నేఁడు బట్టి వైరశుద్ధి నందెద. (నటుచు దూరంబుననున్న యాంజనేయునిఁ జూచి) ఓరీ మర్కటాధమా! దూరంబున కేల యేగెదవు? నన్ను సమీపింపుము. నీకు నేఁడు యమమందిరంబు సమీపంబుగ నున్నదని తెలిపెదను. (ఆంజనేయుఁడు మెల్లఁగ వచ్చి)

ఆంజ:—ఓరీ! రాక్షస వంశపాంసనా! నీ వెవఁడవు? నీవు చిరంజీవివని ధాత నీకెవ్వఁడైనను దెలిపెనా? కాదేని నన్నెదిరింపవచ్చుటకు నీకు సాహసమెటుగలిగె? నేను రామదూతనని నీకుఁ దెలియదా?

ఇంద్రజిత్తు:—ఓరీ! మర్కటా! నీవు రామదూతవు. కావుననే యమదూతలు నిన్నంత లోనే వెన్నంటుదురు. నే నెవ్వఁడనైనది నీకు తెలియదు కాఁబోలు. నే రావణ సుతుఁడను. ఇంద్రజిత్తును. ఇంద్రుఁడొకఁడేగాక సమస్తదిక్పతులు వచ్చి నన్నెదిరించినపుడు వారిని జయించి యింద్రుని జెఱబట్టితిని గావు ననె యింద్రజిత్తని నాకు నామంబు గలిగెను. వేగమున బవనుని ధిక్కరింతును. వేడిమిఁ బావకుని నిరాకరింతును. తేజంబునఁ దపనుని యోజఁ జెఱచుదును. నిన్నుం బరిమార్చి నా సోదర మరణంబునకు బ్రతికారంబొనర్చెద.

ఆంజ:—ఓరీ! దుష్టాసురా! నీ సోదర మరణంబువిని నీ తండ్రి నన్నుఁ దాఁకునని యాసించియుంటిని. నా సామర్థ్యంబు వానిం దాఁకుట కుంచుకొనియుంటిని. నీ మరణానంతరము, నీ తండ్రి పుత్రరహితుఁడగు నేయని చింతించెద. అయినను వైరిపోరున కెగిరినపుడూరకయుంట వీరధర్మము గాదు. గావున నీతోఁ బోరొనర్చుటకు సిద్ధుఁడగుచున్నాఁడను.

ఇంద్రజి:— ఓరీ! సమస్త లోకములును జయించి కైలాసగిరిని బంతివలె నాడించిన నా తండ్రి, వానరాధముండవగు నిన్ను దాఁకునా? పిచ్చుకపై బ్రహ్మాస్త్రమా? ఇదిగో యొక్క బాణంబుననే నీ యుక్కడంచెద (అనుచు బాణంబు వేయును)

అనుబంధము 24.

ఆంజ:— (ఆ బాణంబును నడుమనే ఖండించి వృక్షశాఖచే నింద్రజిత్తునదన్ని) ఓరీ! ఇంద్రజిత్తా! నీ బాణంబు వ్యర్థమయ్యె. నా దెబ్బ నీ శరీరంబున ఋణముగ నిలిచె. దానికెంబదులుజంపెదవా?

ఇంద్ర:— ఓరీ! నగచరా! మఱియొక తీవ్రబాణంబున నీ శరీర మగల్చెద జూడుము.

కం॥ తర్కములు చాలు చాలును
మర్కటమా నుడుగులుడుగుమా, యిదె కనుమా;
కర్కశబాణంబును, నీ
పక్కనిలో కంబుఁజూడ నరుగుము వేఁగన్.

ఆంజ:— ఓరీ బలహీనా! పిశితాశనా! నీ బాణంబు నా దేహంబున తెక్కదయ్యె. గావున నీ బాణంబులు నన్నంటవు. మల్లయుద్ధంబున నీ పౌరుషంబుఁ జూపుము. అనుచు మల్లయుద్ధమునకు పైఁబడును (ఇంద్రజిత్తు క్రిందబడి మరలలేచి దూరమునకువచ్చి).

ఇంద్ర:— ఆహా! ఈ వానరుఁడసమాన భుజాబల విజృంభణముగలవాఁడు. వీనింగనిన నవధ్యుఁడని నాకుందోఁచెడు. కావున బ్రహ్మాస్త్రముచే వీనిని బద్ధునిఁజేసి నా తండ్రి సరసకుఁ బట్టికొనిపోయెద.

(అనుచు బ్రహ్మాస్త్రంబు బ్రయోగించును.),

ఆంజ:— (ఆంజనేయుఁడు బ్రహ్మాస్త్రబద్ధుండై.) (స్వగతము.) అహా! పరమేష్ఠివరబలంబునఁ దీయస్త్రంబు నను బాధింపదు. అయినను బాధింపఁబడినవానిబలెనటించి రావణుని యాస్థానంబుఁ జేరెద.

సీ॥ రామపరంధామ రవికులార్ణవసోమ
రామరామా రమారామ రార,
నిర్వికల్పా రార నిర్వికారా రార
నీలమేఘశ్యామ నీవు రార,
సగుణనిర్గుణ రార సద్గుణాకర రార
రాభవదుఃఖవిరామ రార,
సర్వలోకాధార సత్యనిత్యవిహార
రామ రక్షోగణభీమ రార,
గీ॥ రార రామా త్రిలోకాభిరామ విజిత
రామ శ్రీరామ రఘురామ రామచంద్ర
జానకీరామ నృపకుల సార్వభౌమ
విభవసుత్రామ త్రైలోక్య విమలనామ.

[రాక్షసులువచ్చి ఆంజనేయుని బంధించి లంకకు ఓలుచుకొని పోదురు.

(నిష్క్రమము.)

శ్రీ

లంకాదహనము.

చతుర్థాంకము - ప్రథమరంగము.

ఆస్థానము.

రావణుఁడు - ప్రహస్తుఁడు - విభీషణుఁడు - ఇంద్రజిత్తు -
ఆంజనేయుఁడు - రాక్షసులు.

రావణుఁడు:—(ప్రహస్తునిఁజూచి) ప్రహస్తా! వీఁడెవ్వఁడు? ఎవ్వఁడుబంప మత్పురికి వచ్చెను? ఏకతానెవ్విధిఁజొచ్చెను? వనమేటికి భగ్నమొనర్చెను? రణంబుజేసి దైత్యులనేల జంపెను?

[ఆంజనేయునిఁజూచి] ఓరీ! మహీరుహచరా? నీ వెవ్వఁడవు? ఇటకేల వచ్చితివి? సురకిన్నర గరుడ గంధర్వులకైన జొరరాని యీ పురంబెటు జొచ్చితివి? నిన్నెవ్వఁడు బంపెను? దిక్పతులు బంపిరో? విష్ణువుబంపెనో! కల తెఱంగెల్లఁ దెలియంబలుకుము. కపటవృత్తినిఁ బలుకవేని నీవిఁక బ్రతికి పోఁజాలవు.

ఆంజ:—[రావణునిఁజూచి]

గీ॥ సురవరులుగాని దిక్పాలవరులుగాని
నితరు లెవరేనిఁ బంపనేనిటకురాను
వారికెల్లరికిని నధికారియైన
రాముదూతను వినవయ్య రాక్షసేంద్ర.

రాక్షసాధిపా? అమరవిరోధివైన నిన్నుఁ గనుంగొను కాంక్షచే నీ వనము భగ్నమొనర్చితి. నీ సేవకులు భూరిసత్త్వులై ననుం దాఁక దేహరక్షణార్థము పోరొనర్చి ద్రుంచితి. మున్ను బ్రహ్మయిచ్చినవరబలంబున జటులాస్త్ర బంధనంబులు నన్నంటవు. నా తెఱంగెల్లఁ జెప్పుటకుఁగాను నీసుతు శరబద్ధుఁడనైతిని. ఇదిగో చూడుము. బ్రహ్మాస్త్ర బంధన విముక్తుఁడనై వెలయుచున్నవాఁడను.

ఉ॥ రాజకులాభిరాముఁ డరిరాజవిరాముఁడు రాక్షసాంతకుం
డాజినిశత్రురాజిఁ దెగటార్చు పరాక్రమధాముఁ డంపఁగా
నేజవసత్త్వము న్నెఱపి నీరధిదాఁటితిఁ బిల్లకాల్వఁగా
భూజనకాత్మజ౯ భువనమాతను నాశయు గార్యధుర్యుఁడై.

రావణా! వానరవంశ వారిధిచంద్రుఁడైన సుగ్రీవుఁడు నీ, సేమంబడిగెను. మఱి కొన్నిఁ హితవచనంబులు నీకుం దెలుపుమని పలికెను. వాసవునకు సఖుండై ప్రజలను బుత్రులవలెఁ బ్రోచుచుండిన దశరథునకు నగ్రసుతుండు రామచంద్రుఁడను మహనీయమూర్తి పితృవాక్య పరిపాలనంబునకై భార్యానుజయుక్తుఁడై జటాజినములుధరించి దండకారణ్యంబున సంచరించుచుండ నమ్మహాత్ముని భార్యయగు సీతను సత్కులజాతను కల్యాణగుణ సమేతను త్రిజగన్మాతను నీవు ప్రుచ్చిలి తెచ్చితివఁట. అద్దేవినిఁగానక యా రఘువల్లభుండు వెదకుచు ఋష్యమూకంబునకుం జనుదెంచి సుగ్రీవునితో సఖ్యమొనర్చి యాతని పగతుఁడగు వాలిని నతిబలశాలిని, నవలీల నొక్కకోల నేలంగూలఁజేసి వానర రాజ్యంబు సుగ్రీవున కొసంగెను. వాలిపరాక్రమంబు మున్ను నీవు తెలిసినవాఁడవెగదా? అట్టిరామునకుఁ బ్రతికారంబొనరింప సీతాన్వేషణమునకై దశదిశలకు వానరులను బంపినాఁడు. ఆ వానరులు వైనతేయ సమాన వేగులు. అట్టి వారిలో నేనొకఁడను. సమీరునకు నౌరస సుతుఁడను. హనుమంతుఁడని నా నామంబు. జానకిని వెదక సాగరముదాఁటి నీ యశోక వనమధ్యంబున నా లోకమాతనుగంటిని. రావణా! నీవు ధర్మాత్ముఁడవు. తపంబువెంపున తేజంబు బడసినావు. పుణ్యుఁడగు బ్రహ్మకులమునఁ బుట్టినావు. ఇట్టివాఁడ వన్యదారలఁ బట్టనగునే? అతినిందితము, కులనాశకరము, ధర్మవిరుద్ధము, దుష్కర్మము తెలివిగలవారు సేయఁదగిన కార్యమా? వీరవరేణ్యుఁడగు రఘువీరునకు నెగ్గొనరించి దేవదేవారులకైనఁ బ్రాణముననుండ సాధ్యమా? నా బలుకు నమ్ముము. సీతను లోకమాతను రామునకిచ్చి, పురదార సుతాదుల రక్షించికొనుము. నేనొక ప్రుక్కడి మృగమును సాగరంబు దాఁటితి. వనంబు భగ్నమొనర్చితి. పలువుర దైత్యుల, వధించితి. నావలనే నింతపని యయ్యునది. ఇఁక రఘురాముఁడువచ్చి పోరున, నీ శిరంబులుద్రుంచి మైథిలిఁ గొనిపో

హను. రావణా! ఆసీత, నీపాలి పంచముఖ పన్నగియని తెలియుము. ఆ పావనశీల కోపశిఖి నీపురిని భస్మము జేయును. అసురవరా! గరళసమ్మిశ్రితాన్నంబు భుజించిన నదియఱుగునా? సురాసుర యక్షకిన్నర గరుడోరగాదుల వలన జావు లేకుండ ధాతచే వరంబుఁగొంటినని గర్వింపకు. రాముఁడు నారి కులమునఁబుట్టిన మహాబలుఁడు. మఱియు పూర్వఘంచిత మహనీయ ధర్మవిశేషంబు నిన్నుఁగాచునని దలంచితి వేని, నది యిపుడధర్మ ఫలంబుతోఁ గూడెను కావున భోగ్యంబు కానేరదు. తేజస్తిమిరంబులకుఁబోలెఁ ధర్మాధర్మంబులకు విరోధంబు! ఇంతపర్యంతము నీవు ధర్మఫలంబనుభవించితివి. ఇకడో పరదారాపహారణమను నధర్మ ఫలంబనుభవింప యత్నింపకు. నిన్ను పోరున బంధించి [illegible]ంచిన కార్తవీర్యార్జునుని రూపుమాపిన వాఁడు పరశురాముఁడుగదా! అట్టి పరశురాముని రూపుమాపి వానిచాపంబుద్రుంచి దేశభ్రష్టునిఁ గావించిన వాఁడాపరాక్రమశాలి రాముఁడు.

రావణా! సముద్రతీరంబున నిన్నుఁబట్టి తోకంజుట్టుకొని సప్తసముద్రములలో ముంచి దాసునిబలె నింటనుంచుకొనినవాఁడు మహాసత్వశాలి వాలిగదా? అట్టి వాలిని నొకకోల నేలంగెడపిన పరాక్రమశాలి రాముఁడగునుగదా? నీ వెవ్వని గుఱించి తపంబొనరించి వరంబులుబడసితివో, యా దేవదేవుఁడీశ్వరుఁడుగదా! అట్టి యీశ్వరుని చాపంబు నవలీలగవిఱిచి సీతనుఁగైకొన్న సత్వసంపన్నుఁడు రాముఁడుగదా? రాక్షసేశ్వరా! ఇవియన్నియుఁ జక్కఁగ నాలోచింపుము. దశాస్యునిఁ బోరునవధింతునని యా రాముఁడు ప్రతిజ్ఞ యొనర్చెనుగావున నేనూరకుండవలసె. నా స్వామి యనుజ్ఞ నాకు నుండెనేని, నిన్నును నీవారిని నేనొక్కఁడేవధింపఁజాలుదు. రావణాసురా! సీత కేవలమర్త్యకాంతయని నీవు దలంపకు. నీకులముఁగూల్పఁగఁబుట్టిన కాళరాత్రియా నీరజనేత్రి. సీతావిగ్రహరూపంబగు గాలపాశంబున గట్టబడితివి. నీవిఁక నేరీతిజీవించెదవో తెలియదు. నా వచనంబు సత్యంబు. అట్టి రాజసింహునకు, నీప్రకారంబు జేసితివి. విపత్తు దెచ్చికొంటివి. అగ్గితో దలఁగోకికొంటివి. ఇపుడైనను జెలివి దెచ్చుకొనుము.

రావణు:— సీ॥ వనచరనీవొక ఘనమనుజునిఁబోలె
వచియింపనిప్పుడే వనధిముంతు

హను:— సప్తసాగరములు చపుటికాలువలుగఁ
జేయఁజాలిననన్ను జెనకేవఁడు
రావణు:— నిన్ను నీరాముని నీలుఁగావించుచుఁ
జెన్నొందువాఁడను సీతఁగూడి
హను:— సీతజగన్మాత సీతలలకుఁగోత
కోఁతకూతలనాడిఖ్యాతిచెడకు
రావణ:— నీచమానవునకు నిత్యమంగళమగు
సీతదారఁగ నుంటరోఁతకాదె?
హను:— నినుచతురబ్ధిలో నీర్ముంచినవాలిఁ
గోలఁజంపిన బలశాలియతఁడు
రావణు.— తాపసివేషంబుఁ దాల్చిఘోరాటవిఁ
దిరిగెడువాఁ డెటుధీరుఁడగును?
హను.— కార్తవీర్యార్జు నుఁగలను లోఁజంపిన
పరశురాముని బాణహరుఁడతఁడు
రావణ.— గీ॥ కోఁతికనినీకు గర్వముకూఁతలేల?
హను.— ధాతవంశము గూల్పగఁదలఁతువేల?
రావణ.— నీతిబోధింప - ధనగోఁతిజాతికగునె?
హను.— జాతివిఖ్యాతినెఱుగని కోఁతిపైవె
రావణ.— ధీరవరులార చంపుఁడీవీనిఁబట్టి.
హను.— దశరథునిపుత్రదాసునివశమెచంప?
రావణ.- (లేచివచ్చి) నేనుజంపెద గాంచుమానిన్నునిపుడె
హను.— పలువకూఁతలు గూసినఫలముగలదె.
రావణుఁడు:—(రాక్షసులంజూచి.) రాక్షసవరులారా! యీకోఁతినిఁబట్టి నాయెదుటనె చంపుడి.

విభీషణు:—అన్నా! తాలిమివహింపుము. రోషము విడువుము. దూతయవధ్యుఁడని శాస్త్రజ్ఞులు పలికినందున వీఁడు గర్వించి మాటలాడెను. ఈ వనాటునిఁ జంపుట హితముగాదు. రాజధర్మ విరుద్ధమది. నీవు ధర్మజ్ఞుడవు. కృతజ్ఞుడవు. పరాపరజ్ఞుడవు. రాజనీతిజ్ఞుడవు. నీయట్టి పండితుఁడు రోషంబు గైకొనఁ జెల్లునా? ధర్మవిరుద్ధంబు లాచరింపనగునా? సనాతనరాజనీతి రీతి యుక్తాయుక్తంబులు నిశ్చయించి దండనీతి నవలంబింపుము.

రావణ:—అరిసూదనా! విభీషణా! పాపాత్ముఁ జంప నే పాపంబును రాదు.

విభీషణ:—అన్నా! నేఁ జిన్నవాఁడను. నినుఁ గూర్చి ధర్మార్థతత్వ మెఱింగినాను. ఈ వానరుఁడు నీ కొగ్గానరించినది నిజము. వీఁడు నీకు వైరి. వైరుల జంపుట ధర్మము. దూతనుఁ జంపుట యధర్మము. దూత గర్వించి పలికినచో నంగవైరూప్య మొనరింపందగు. కాదేని కశాభిఘాతంబున నొప్పింపనగును. ఈ కపినిఁ దునిమినమాత్రాన నీకేమియు లాభము లేదు. వీనినిచ్చటికిఁ బంపిన శాత్రవునిపై గినుక వహింపుము. తమస్వామిపలుకులు దూతలు పలుకుదురు. దానికి దూతలు పూటకాపులు గారు. మఱియొకటి వీనినీవు జంపితివేని, నీ శత్రువు లిచ్చటికి రారు. నీకు శత్రుక్షయంబు సమకూరదు. సురాసురులకు దుర్జయుండవైన నీకు నొక్కవగవాఁడు ప్రపంచంబునం గలఁడనుట సరి కాదు.

రావణు:—తమ్ముఁడా! నీవు పలికిన విధంబు రాజనీతియుతంబు. వానరులకు వాలము భూషణము. వాలమునుఁ గాల్పనగును. దగ్ధవాలుఁడై వీఁడుండ వానరకులము వీఁక చెడును. (రాక్షసులం జూచి) రాక్షసవరులారా! వీనిం బట్టి వాలంబునకు బట్టఁ జుట్టి నిప్పు దవిలించి రాజవీథులం ద్రిప్పి విడువుఁడి.

(రాక్షసులు ఆంజనేయుని బట్టుకొందురు.)

ఆంజ:—ఓరీ రావణా! నేను రామదూతను కావున రాముని ప్రతాపవహ్ని నాలో జ్వలించుచున్నది. సీతాసతీనిశ్వాసవాయువహ్ని నను జ్వలింపఁజేయుచు నీపురిఁ గాల్చుమని నన్నుఁ బ్రేరేపించుచున్నది. నన్నుఁ జెనకకు హెచ్చరికసుమా.

(రాక్షసులు బట్టుకొని పోవుదురు.)

ఉ॥ రాముని దూత నేను వినుమ రావణ నన్నెనకంగ నేలరా!
రాము ప్రతాపవహ్ని హృదిరాఁజుచునున్నది యెల్లకాలము౯
రాముని దేవి శ్వాస పవనమ్మది దానిని రేఁచి లంక ని
ర్ధూమగృహంబుఁ జేయుమని తొందర వెట్టుచునున్న దిప్పుడే.

ద్వితీయరంగము.

అ శో క వ న ము.

సీత:—(ముందరిభాగమునకువచ్చి) ఆహా! నా భర్తదూతయగు కపికుంజరుని కాకు మతినిబూని, దుష్టాత్ముఁడు రావణుఁడు వాలాంతమున హుతాశనునిఁ దరికొల్పి వీథివీథులఁ ద్రిప్పుచున్నవారఁట. కటకటా! ఆత్మహారణోపమంబైన క్రూరవాక్యంబులు విని శోకసంతప్తచిత్తయైననాకు నెద్దియుఁ దోపకయున్నది. (ఆలోచించి) దీనినిమాన్ప నదుపాయంబు హవ్యవాహన ప్రార్థనయే గదా? (అనుచు చేతులు మోడ్చి నిలుచుకొని)

కం॥ పతిసేవయుఁ దపమును సం
తతమును నేఁ జేసితేని ధర్మనిరతయౌ
సతి నగుదు నేని, దహనుం
డతిశైత్యము దాల్చి బ్రోచు హనుమంతు నయ౯.

కం॥ ఆ రాముఁడు తన సతిపైఁ
బేరామి యునించు నైన బొందుగ గనెనే౯
యీ రామభక్తు, దహనుఁడు
కూరిమి శైత్యము వహించుకొని దాఁ బ్రోచు౯.

కం॥ ధర్మాత్ముండా రాముఁడు
నిర్మలు, తనదారయనెడు నిజము దెలిసెనే౯

అర్మిలిసతి సేనవ్రుదేన్
గూర్మినిదహనుండు గీశకుంజరుఁబ్రోచుక్.

(వందనంబిడి నిష్క్రమించును.)

తృతీయ రంగము.

(హనుమంతుడు రాములకు వందనంబొనర్చి)

కం॥ కంటినిసీతను లంకక్
కంటకమతియయిన పఙ్క్తికంధరుపురిఁని
ష్కంటకవృత్తినిఁ గాల్చితి
వెంటనెనీపథిని దాఁటివెడలితినిటకుక్.

రాములు:—కపివరేణ్యా! పవనతనూజా! నీ సాహస పరాక్రమంబులు పరికించి బహూకరింప బ్రహ్మకైన నలవిగాదు. పవమానతనయా! ఆ యవనిజ లంకలో నెచ్చటఁనున్నది? ఎటులున్నది? వివరముగఁదెల్పి నా మానసంబునకు నాహ్లాదంబుఁగలిగింపుము.

ఆంజనే:—రామా! రామభద్రా! ఆ లంకను సువర్ణ పత్రపుష్పమయ తరుపూాల పందా కోమలగాత్రయున్నది. ఇఁకెటులున్నదని యడిగెదవా? శోకకరంబయినను దానిని బలికెదను వినుము.

సీ॥ నిరశనవ్రతమూనినిరతంబువ్యసనాగ్ని
వేఁగుచుండును సీత, వివిధగతుల
స్వేదవారిధిలోనఁ జేలంబుఁదడుపుచుఁ
గన్నీరుఁదుడుచునుగాదెసీత
నిట్టూర్పుసెగలచేనీరే జవదనంబు
వన్నెవాసియుఁజెడివాడువాతె
నిరతవియోగాగ్ని నిగిడినఁదపియించు
విలపించుగతమునువేతలనెంచు

గీ॥ "రామరామా" యనెడునామమేమత్తిఁ
క్లొన్నికాలంబుధ్యానించు నెంచుమదిని.
గఠినభూమిఁబవళించుఁ గలవరించు,
నీదుచరితలు,రఘురామ, యాదరించు.

రామా! దైత్యవనితలు నీ దేవిని పరుషోక్తుల దూషించి దూలనాడుచునుండ సీత యాప్తబాంధవుని నొక్కని సచ్చుటఁగానక, "ఆహా దైవమా ఆపదలకు సన్నిగ్గముజేసితివే" యని పలుమాఱునాడుచు చెక్కిటఁ జేయిఁజేర్చి చింతలగుందుచున్నది. రామభద్రా! దశకంధరుఁడు దుర్వాక్యముల నొప్పింప "అటా మనజాలనని" పొలయుచు తెంపున మేనుఁ బాయుదుననుచు, సాహసించు సమయమున నేనాదేవి కర్ణ రసాయనముగ మాటలాడి రాముసదూతనని విన్నవించి ముద్రిక నొసంగితి. మరల నీ క్షేమవార్తలు దెలిపి పోయివచ్చెదనని సెలవడగ యా పతివ్రతా శిరోమణి తనశిరోరత్నంబు ప్రత్యభిజ్ఞానంబు నీకందిమ్మనిరో (అనుచు శిరోరత్నంబు శ్రీరామునికిచ్చును)

రామ—(రాముఁడు దానింజూచి) కపివరేణ్యా! దూడకు ధేనువు ప్రేమతోఁ బాలుచేపినరీతి యీ చిత్ర మణిభూషణము నా హృదయమున కానందము కలుగిజేసెను.

తే. గీ॥ నీరజాక్షినిగానక నిమిషమైన
విరహతాపంబు నైఁచిప్రవృత్తినూది
యుండఁజాలమహీ సుతయున్నదేశ
మునకువెసనన్నుఁగొనిచను మనిలతనయా.

ఆంజనేయా! ఇఁకమనమిచట నాలసించిన నా వియోగదుఃఖంబున ప్రాణాపాయంబునకు నా దేవి సాహసించునేమో? కావున మనమాలసింపక లంకఁజొచ్చి రావణునిద్రుంచి జానకిఁదేవలెను. సుగ్రీవా! ఈ దినంబుననే నీ బలంబెల్ల గూర్పుము. దండయాత్రకు శుభదినంబు వెళ్లుదమురమ్ము.

అనుబంధము 25.

నిష్క్రమము.

సంపూర్ణము.

(Appedix.)—అనుబంధము

అనుబంధము 1.

మాండురాగము : ఆదితాళము.

పాత్ర:—శ్రీదేవా మహాదేవా భావమ్మున నినుసదా సంస్మరింతూ ॥ ప ॥

ఘనుని నిన్ను మనమునందు దినదినము సేమదిర్

నయభయములం వినుతులంజేతుర్ ననునను కరుణర్ ॥ శ్రీ ॥ ౧ ॥

కాలకాలముల నిన్నుర్ — కలుషహరా కృపంబ్రోవర్

వేడెదను నిరతము కనుకరుణర్

దురితహరా ధరణివరా భావమ్మున నినుసదా సంస్మరింతూ ॥ శ్రీ ॥ ౨ ॥

అనుబంధము 2.

ఇంగ్లీషు నోటురాగము - ఏకతాళము.

భావన:—ధన్యాద మాన్యాడ నైతిని ధరణిని నెగడెద నైకముగర్

సురవరులర్ హరిహరులర్ వరివరివిధముల బరిమార్తుర్ ॥ ధన్యు ॥ ప ॥

భూరిశూరతను నేను గారించెద త్రిజగములెల్లర్ ॥ ధన్యు ॥ ౧ ॥

ఘనసమానుల్ వననిధులర్ వనరంగ ముంచెద బరమార్తిర్ ॥ ధన్యు ॥ ౨ ॥

మేనుబాయ యతులెల్ల నానావిధముల గసలింతుర్ ॥ ధన్యు ॥ 3 ॥

అనుబంధము 3.

నాలకంస్ రాగము - త్రిశ్రగతి తాళము.

భావన:—ఏవ్వాడనూ ఏవ్వాడనూ

అవ్వారిగాను మాటలాడి కూయుందాన వానిర్ ॥ ప ॥

వానినిర్ వారధిర్ కూల్చెదర్ జీల్చెదర్ ॥ ఏవ్వా ॥ ౧ ॥

మానులర్ గోనులర్ మానకర్ చంపెదర్ ॥ ఏవ్వా ॥ ౨ ॥

కర్మలర్ గిర్మలర్ కలంచెదర్ దోలంచెదర్ ॥ ఏవ్వా ॥ 3 ॥

అనుబంధము 4.

రేగుప్తిరాగము - ఆదితాళము.

భావన:—ఆ ఆధముని అవనిపు జంప తీరియాయె - నేమమాయె ॥

నను పీడింపగాను

నరపతి ఖిరాను-నశించు-నకాలమూరా ॥ ౧ ॥

సదయుండగుచు-ముదముమీర

నామ్మహరిని కదనమున

సంతసమాయె-సంతసమాయె

సంతసమాయె-సంతసమాయె ॥ శ్రీ ॥ ౨ ॥

అనుబంధము 5.

కమాజురాగము - రూపకతాళము.

సీత:—కమలనయన కొననముర్ సుమములగురియుర్ సూనశరునకు సుఖదము ॥ ప ॥

రామ:—వారిజనయనా వారిజముల్ కనుమా కనులర్ మానధనులకు ముదమగు ॥ ప ॥

సీత:—ఈవనసుందర మునుగనుగొనంగనులర్ మనమునందున

ననయమందున మోదమును గూర్చునెంతటి వింతగను

సంతతమా వంతయునర్ వంతుగనర్ ముదంబుగనుము ॥ ౧ ॥

రామ:—కానను వైభవ మచటను గనూచెలియా - కలితమానును

కలుగుమోదము కాంత సంతతంబు స్వాంతము చింతిలను

చీల్చుగనూ సంతసము చెర్వుగనర్ హితముచెలగు ॥ ౧ ॥

అనుబంధము 6.

శంకరాభరణం నోటు - ఏకతాళము.

రామ:—ఆహా ఆహా ఆహా ఆసురాళీ మాయలు

గగన తలమునిండారె తమముగన మీరెను

నిశాటచర్యలు రా వె ఆసుగమా రా వేగమే

కోణపుమాయా బలమ్ముబాయం జేయావె శరజాలమా ॥

హానుల మానసము దామ రఘురాముని కరమున నిలుమా ॥ ప ॥

అనుబంధము 7.

చక్రవాకము - రూపకతాళము.

లక్ష్మణ:—నా జననివి గదవమ్మా, పూజనీయవగుమా ॥ పల్లవి ॥

రాజజానివగునీదు, రక్షణమ్ము బూనినాను

వలదమ్మా యీగతియన ఫలమేమీ ఫలమేమీ

నలుపూదూ నతులాను శ్రీరామ్ము సతిరో నీకు ॥ ౧ ॥

అనుబంధము 8.

సావేరిరాగము - ఆదితాళము.

[illegible] వన్నుగానరా వినుతీసేతూ నను ॥ పల్లవి ॥

అనయామూనానీఘనతనులింతు, నన్న ॥ అనుపల్లవి ॥

అనుదీనమునా శ్రీనివాసనూత. మనమందు

నా నేసేంచెదాను, ననుగావరారా ఆ

నందమూగా, ఘనుడంచునిన్ను శేవేడెదాను|| నను || చరణం ||

అనుబంధము. 9.

హిందూస్థానిఫరజ్ రాగము - చాపుతాళము.

లక్ష్మణ:- పాపీ, విధీ- ననూ నిటుచేసితే, పాపాత్ముం

డైతినికన్ శిలనములాడెనుంకాంతిమి

గలన్, నే నేమినేయుదు, సోదరాయాజ్ఞను మీఱితినీ.

అనుబంధము. 10

అసావేరి రాగము-ఆదితాళము.

లక్ష్మణ:- పావన - రఘుకుల - తిలకా - శ్రీ - రామచంద్రా - దీనదయాళో

గాంచుదయుచూ రఘూత్తమా - రామ ||పావనా||పల్లవి||

కాంతారనులా - గంటిం జెడుగులన్

కారణమేమో - తెలియుడాయెగా ||పావన|| || ౧ ||

దీనశరణ్యా - నిన్ను బలంచెదన్

కాపుమయ్య — నాకిలతెలడంచీ || పావన || ౨ ||

అనుబంధము. 11.

పూర్వీకళ్యాణి రాగము - ఆదితాళము.

అంజ:- "పరలోకసాధనమే" అను త్యాగరాజకృతి.

అనుబంధము 12.

మాండు రాగము - ఆదితాళము.

వాలి:—రారా-క్రూరా- పాపవిచారా-

పోరంజేక- దరామేరా-

వారకనినువని - వసుధగెడు ప్రభుతు

తెలియర పదరా - వలాదురా

సుగ్రీ:— నిదానమూనరా - యుదారవీరునిన్

విధాము చేయగన్- మదంబుగా దురా||

వాలి:— అనిగూల్తున్-వినరోరీ కారా

అనుబంధము 13.

మాలకంస్ రాగము - ఏకతాళము.

వాలి:—అరివీరున్ బరిమార్చుశూరుండగుదున్.

ఆహవమ్మునల్పివాని - యుసురాపహరించు మిడి

ధరలోన - నాదుసరి - వారు లేరు - జోడగన్ - ||పల్ల||

వాసిని నాలమునకున్ జేరి

బలముస - వానిన్ - దురమున బడనడచీ

పేరుధరంగాంచెదా- నేలదా - నెసదా!

నాపదా - ద్రోసైదా - పీడన్ వ్యథా||

అనుబంధము 14.

ఇంగ్లీషునోటు రాగము - ఆదితాళము.

సుగ్రీ:—వరవీరవారమెల్ల భూరికౌర్య సారులై

ధారుణీ తలమెల్ల నారసిరండీ

కపులు|| పరాకు మూనుచును నిరంతరమ్మునా పరంతపాం

నీరధులునూ భూరిధరనూ వారిదములా జేరుమా

అంజనేయ:—వానరేశ వాసిమిగుల వనతలములంగాంచి

వసుధనెల్లజెదకిచా వెసన్ దిశాంతమెల్లన్

అనుబంధము. 15

ఇంగ్లీషునోటు రాగము-ఏకతాళము.

అంజనే:- ఇదేవేగన్, ఇదేవేగన్, జలధినిన్ ఎగురుదున్

కనెద నేన్, యశమూనున్ దశదిశల్, నెరపగన్, ||పల్లవి||

భూరివారి రాసినిమిజి, లంకన్ జేరి, అరయున్.

అనురేఖన్, అనుపలం, వెసనార్తున్ ఆనిగూల్తున్. ||౧||

అనుబంధము. 16

బ్యాండు రాగము-ఏకతాళము.

హను:- పాపినిన్ను రూపుమాప జేసెదా వినూ ననూ గనూ

లంకి:- జంకుమీర లంకజేరసాధ్యమే మీరా తరూచరా

హను:- శంకలేక యింకనీవు బింకమాడకూనిశాచరీవినూ

లంకి:- మాటలాడ చేటుమూడు మానుమాటలూ నిలు నిలు. నిలు

భాను:- బూటకాల మాటలేల చేటువచ్చునా ననూ, గనూ గనూ
లంఖి:- కత్తిదూసి పొడుత్తెదాను చత్తువూ గనూ వినూ, చనూ
భాను:- బాలబుంది వాలమూనగూలుతూ నినూ ననూ గనూ

అనుబంధము. 17.

మాల్ కౌస్ రాగము-చాపుతాళము.

అంజ:- సీతనూ, నేనిచట, గననునే, గానసూ
భూతనయగననూ, అహో గానసూ
ఎటుపోయి, వినుపింతు, నీవార్తభూ నేత
కాహాహోయిటులాయె, జనసీ గానసూ ||౧||

అనుబంధము 18

ముఖారి రాగము - చాపుతాళము.

సీత:— ఎరులేరు నాకదిక్కు యేమిసేయుదూనే || ప ||
దీననైతినో శోకమూనా పాహిదైవమా|| అ || ప ||
కాననంబులోన దారికానైతి
ఇటొ యేమిసేతుదీననైతి పాహిదైవమా||

అనుబంధము 19.

బిలహరి రాగము-ఆదితాళము.

శాపణ:— మోహనాంగినే నీపదదాసుడనే
నీవాడనే మనమోహనా మనమోహనా
మారుమితా రీ నామదనాకతారి కావా నేరమికాచాల్
తాళజాలసుందరీ నీదారినేగోరీ విహారితినే.

అనుబంధము. 20

కామాజురాగము-ఆదితాళము.

సీత:- నీచుడవగునీవు పలుకురా నీచుడవగునీవు
రామునిదారనురా రాములరట్టడిసేయకురా
పలుకకురా నీచుడవగునీవు
ఇంతటిక్రూరత ఆగునటరా నీకు
పాపముకాపటరా, పలుకకురా నీచుడవగునీవు.

అనుబంధము. 21.

హిందూస్తాని కాపిరాగము-ఆదితాళము.

కనుగొంటిని, జనకజసింధునన్నే, మాన
సంబున, ముదమరసె, మిగులా||ప||
దశరథపుత్రుని, జారముగంటి, కుశలము
లడిగి యిపుడెచనిగొనుడా వశమగునే యీ
సతిబాధలుగనా వసుధీశునకును, విశదముం తెల్పెద. ||౧||

అనుబంధము. 22.

అసావేరి రాగము-ఆదితాళము.

ఇ:- శ్రీరఘురాముని చెత్తుఘన వెసనమ్ము మానుమిక విసరుహాసయనా
వాసిగవాసవు బోలినవానిని ||పల్లవి||
నాదుమాటలను నమ్మమ జననిరో, నిను నిపుడేను నీప్రనగొనుమూ,
చనెదానీరధి, నెగరినిభు చేర్చెదనక.

అనుబంధము. 23.

హిందూస్తాని తోడిరాగము - తిశ్రగతి తాళము.

యి:- పలువా నానాశరములచే నీ పొగరడంచెదను కనుగొనరా||
సమరంబున నిగ్గూలగజేసి యముని విడదికిని నంపింతు ||
ఇ:- చాలూ చాలూ
ము:- పోరా కూరా
పోరాన నిర్వార పొందుగ నీకను పోడిమినార్చెద నీవుగనక
యి:- పలువా నానా శరములచే నీ పొగరడంచెదను కనుగొనరా
వలదూ పొగురూ పలుకుల్ తగదూ||
కానర యీకాండము నీకాయమునుక
కాల్చునురా నినుజేల్చునురా||

అనుబంధము. 24.

లక్ష్మణనోటు:- శంకరాభరణ రాగము - తిశ్రగతి తాళము.

ఘోరనీదు పిరికిపలుకులకునై వెరవనూ

దురాత్మూనా నీ శిరము త్రుంతు మదిని నమ్ముమా ||హో||

ఇంద్ర:- బాలక ప్రాణము బాయకుమా

పీ చేరుము నీవు పురివేగ

ఆంజ:- చాలు చాలు నీ పౌరుషముల్

చేర్చెద నూతను యమపురి నిక

ఇంద్ర:- ప్రల్లదంపు పలుకులు సహింప నోప నేనునూ

ఆంజ:- పోరనీవు పిరికిపలుకులకు నెవెరవనూ

దురాత్మూనా నీ శిరము త్రుంగు మదిని నమ్ముచూ.

76-వ పుటలో ఆంజనేయుడు "ఇస్త్రుడైనను దెలిపి చెప్పుకొనుము" అను మాటఅయినపిదే యీ పాటపాడనగు.

మోహన రాగము-ఆదితాళము.

ఆంజ:- రామమాత సీత కానరా ఓ రావణా||పల్లవి||

మానసీయుండైనరాము - నీసలోననేను నొకడుండ రణోర

కాపరమును, బూనివా నిభూని బలము ||చ||

లోకమాత సీత కానరావరే రావణా

లోకమాత ఖ్యాతసీత సాకనీవు సాధ్య

మేర నీకుబుద్ధిమాన లేని నీకులంబు నీరగంబు.

అనుబంధము 25.

కేదార రాగము - రూపక తాళము.

శ్రీకమలకాంత - గోకులఖ్యాత - సుఖ్యాత సురమునిగణనుత -

త్రిభువనవికాంత - నితాంతప్రణుత - సుజన - సురవర - తరు ||శ్రీ|| ౧||

సుందరమోహినివేషా - నంద్యానందితభూ - పాపునసంతోషా -

సకలత మోహరణ నిఖిల జగత్రాణశరణు -

ముఖమను కమలవదన - శుభములిమ్మ గొలుతునిన్ను || శ్రీ|| ౨||

END OF TITLE